
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ


సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
కపిల్ చిట్స్
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 323 పేజీలు: 10+4 వెల: 6.50

# 'క్వాంటం'లో ఎపి కీలకం



## అమెరికాకు సిలికాన్ తరహాలో భారత్‌కు క్వాంటం వ్యాలీ
## రెండేళ్లలో అమరావతి నుంచే క్వాంటం పరికరాల ఉత్పత్తి
## పరిశోధనలో నోబెల్ సాధిస్తే 100కోట్లు ఇస్తా
### 'టాక్ బై సిబిఎన్'లో సిఎం చంద్రబాబు

**విజయవాడ డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్ దేశంలో క్వాంటం టెక్నాలజీ విప్లవానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్వాంటం సహా దాని అనుబంధ రంగాల్లో నిపుణులను తయారు చేసేలా తాము కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. ఏపీ ప్రభుత్వం, వైసర్, క్యూబిట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న క్వాంటం ప్రోగ్రామ్‌లో భాగంగా వేల మంది టెక్ విద్యార్థులతో ముఖ్యమంత్రి క్వాంటం టాక్ బై సీబీఎన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్వాంటం టెక్నాలజీకి సంబంధించి నిర్వహిస్తున్న అతిపెద్ద శిక్షణా కార్యక్రమంలో డిజిటల్ మాధ్యమం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు టెక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. క్వాంటం టెక్నాలజీకి సంబంధించి ఏపీ ప్రభుత్వం ఇచ్చిన విజన్‌ను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ క్వాంటం టాక్ బై సీబీఎన్ కార్యక్రమానికి క్వాంటం ప్రోగ్రామ్‌కు రిజిస్ట్రేషన్ చేసుకున్న వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే అమెరికా నుంచి వైసర్ సంస్థ ప్రతినిధులు, క్యూబిట్, ఐబీఎం సంస్థల ప్రతినిధులతో పాటు ఆంధ్రాయూనివర్సిటీ సహా వేర్వేరు ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలల విద్యార్థులు, ప్రొఫెసర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు. క్వాంటం మెకానిక్స్, అల్గారిథమ్స్ లాంటి అంశాల్లో 10 లక్షల మంది నిపుణుల్ని, క్వాంటం సాఫ్ట్వేర్, హార్డ్ వేర్ రంగాల్లో 3లక్షల మందిని, అడ్వాన్స్‌డ్ రీసెర్చిలో 1 లక్ష మంది నిపుణుల్ని తయారు చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెల్లడించారు. క్వాంటం టాక్ బై సీబీఎన్ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ'ఐటీ విప్లవం అందిపుచ్చుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఐటీ నిపుణుల్ని తయారు చేసి ప్రపంచానికి అందించాం. సైబరాబాద్ నిర్మాణం ద్వారా హైదరాబాద్ ఐటీ గ్లోబల్ హబ్ గా ఎదిగింది. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, అరవింద్ కృష్ణ లాంటి భారతీయులే గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి దిగ్గజ కంపెనీలకు నాయకత్వం వహిస్తున్నారు. విశాఖలోనూ ఇప్పుడు గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. గతంలో ఐటీఈఎస్ లాంటి సేవల్ని వివిధ దేశాలకు ఇక్కడి నుంచే అందించాం. విశాఖ ఇప్పుడు డేటా సెంటర్లకు గ్లోబల్ హబ్ గా మారుతోంది. ఇక్కడి నుంచే సబ్ సీ కేబుల్ లాంటి వ్యవస్థ కూడా ఏర్పాటు అవుతోంది. అమరావతి నాలెడ్జి ఎకానమీ, క్వాంటం వ్యాలీగా ఉంటుంది. తిరుపతి స్పేస్ సిటీగా నిర్మితం అవుతుంది. అనంతపురం, కడప లాంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ ఏరో స్పేస్ కేంద్రాలుగా ఉంటాయి. విశాఖ చెన్నై, చెన్నైబెంగుళూరు, బెంగుళూరు హైదరాబాద్ >>2

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో
# భారీగా ఎసిబి సోదాలు

### 4 చోట్ల క్రిమినల్ కేసులు
### పలు కీలకపత్రాలు, దస్తావేజులు స్వాధీనం
### ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఎసిబి అధికారులు విచారణ

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. ఆకస్మిక తనిఖీల్లో 4 చోట్ల క్రిమినల్ కేసులు ఏసీబీ అధికారులు నమోదు చేశారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందికి చెందిన 14 ఇళ్లలో సోదాలు చేపట్టారు. నవంబరు 5,6 తేదీల్లోనూ పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. గత నెలలో సిబ్బంది నుంచి అధికారులు పెద్దమొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నారు. విశాఖ జగదాంబ సెంటర్‌లోని రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ మోహనరావు, ఇద్దరు సిబ్బంది ఇళ్లలో సోదాలు చేశారు. విజయనగరం జిల్లా భోగాపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. సబ్‌రిజిస్ట్రార్ పందిళ్లపల్లి రామకృష్ణ, ఐదుగురు సిబ్బంది ఇళ్లలో సోదాలు నిర్వహించగా అనంతపురం జిల్లా చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ఇన్‌ఛార్జ్ ప్రసాద్‌బాబు, ఇతరులపై ఇళ్లలో సోదాలు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ పంజా విసిరింది. తెల్లవారుజాము నుంచే ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. కార్యాలయంతో పాటు విజయవాడ భవానీపురంలో నివాసం ఉంటున్న ఇంఛార్జ్ సబ్ రిజిస్టర్ మహమ్మద్ ఇంట్లో తనిఖీలు చేశారు. కొండపల్లిలో జూనియర్ అసిస్టెంట్ దివ్య నివాసంలోనూ ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. విజయనగరం జిల్లాలోని భోగాపురం, ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం, ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, సత్యసాయి జిల్లాలోని చిలమత్తూరు, నెల్లూరు జిల్లాలోని స్టోన్‌హౌస్‌పేట, విశాఖపట్నం జిల్లాలోని మధురవాడ, పల్నాడు జిల్లా నరసరావుపేట తదితర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అనిశా అధికారులు తనిఖీలు >>2

# వ్యర్థాల నుంచి ఇంధనం

### వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లకు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు
### కాకినాడ, నెల్లూరు, కడప, కర్నూలులో ప్లాంట్ల ఏర్పాటు
### మంత్రి నారాయణ సమక్షంలో కుదిరిన ఒప్పందాలు



**విజయవాడ, డిసెంబరు 23, ప్రభాతవార్త** ప్రతినిధి రాష్ట్రంలోని ప్రముఖ మున్సిఫాలిటీ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను ఇందనంగా మారుస్తూ శుభ్రమైన ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసింది. కాకినాడ, నెల్లూరు, కడప, కర్నూలు మున్సిపల్ ప్రాంతాల్లో స్థాపించబడనున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లకు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సమక్షంలో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఘన వ్యర్థాల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించి, వాటిని ఇంధనంగా మార్చే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణాల శుభ్రత, పునరుత్పత్తి శక్తి వనరుల అభివృద్ధి సాధనకు వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషించనున్నాయి అని అన్నారు. ఈ ఒప్పందాల ప్రకారం నెల్లూరు, కడప, కర్నూలు ప్లాంట్లకు ఏపీఎస్పీడీసీఎల్, కాకినాడ ప్లాంట్‌కు ఏపీ ఈఎస్పీడీసీఎల్ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు కుదిరాయన్నారు. డిస్కంల తరఫున ఆంధ్రప్రదేశ్ పవర్ పర్చేజ్ కోఆర్డినేషన్ కమిటీ ప్రభుత్వం తరఫున స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈ సమన్వయం చేపట్టాయన్నారు. ఈ ప్లాంట్లు జిందాల్ మరియు ఆంటోని లారా కంపెనీల ఆధ్వర్యంలో నిర్మాణం మరియు నిర్వహణ జరుగనున్నాయన్నారు. కాకినాడ (రామేశ్వరం)లోని 21 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విధంగా 957 టన్నుల వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థంతో 15 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అయ్యేప్రాజెక్టును మరియు నెల్లూరు (దొంతాలి)లో 9 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విధంగా 604 టన్నులు వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థంతో 12 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టును జిందాల్ కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కడప (కొలుములపల్లి)లో 18 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విదంగా 781 టన్నుల వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థంతో 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టును మరియు కర్నూలు (గార్వేయపురం) లో 13 మున్సిపాల్టీలు కవర్ అయ్యే విధంగా 751 టన్నుల వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థంతో 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టను ఆంటోని లారా కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నాలుగు ప్లాంట్లు ప్రతి రోజూ సుమారు 3,093 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలనుప్రాసెస్ చేయనున్నాయన్నారు. టెండర్ల దశలో విజయవాడ, తిరుపతి ప్లాంట్లు 1600 టన్నుల చెత్తను ప్రాసెస్ చేయనున్నాయన్నారు. ఇప్పటికే గుంటూరు, విశాఖపట్నం లలో ఆపరేషన్‌లో ఉన్న ప్లాంట్ల ద్వారా 2800 టన్నుల చెత్తను ప్రాసెస్ చేయడం జరుగుచున్నదని, తద్వారా 35 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం ఈ ఎనిమిది ప్లాంట్లు కలిపి 7,493 టన్నుల చెత్తను శక్తిగా మారుస్తూ 119 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. >>2



# వైకుంఠ దర్శనాలకు భారీ ఏర్పాట్లు

### టోకెన్, టిక్కెట్‌లేని భక్తులకు సర్వదర్శనం, ప్రత్యేక దర్శనాలు రద్దు: టిటిడి ఇఒ సింఘాల్

**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా తిరుమల ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు పకడ్బందీ ఏర్పాట్లుచేసినట్లు టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. డిసెంబర్ 30నుండి 2026 జనవరి 8వతేదీ వరకు తెరచి వుంచే వైకుంఠద్వార దర్శనాలకు సామాన్యభక్తులకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. రెండునెలలుగా అధికార యంత్రాంగం తనిఖీలు నిర్వహించి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రత ఏర్పాట్లు, అన్నప్రసాదాలు, వసతి, క్యూలైన్ల నిర్వహణ,పార్కింగ్ సౌకర్యాలపై ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. మంగళవారం తిరుమల ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం అనంతరం ఆలయం వెలుపల ఇఒ సింఘాల్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దిశానిర్ధేశం మేరకు వైకుంఠ ఏకాదశిపై ప్రత్యేక బోర్డు సమావేశం నిర్వహించి ,సామాన్య భక్తులకు పెద్దపీటవేస్తూ కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 30వతేదీ వైకుంఠఏకాదశి, 31 వైకుంఠద్వాదశి పర్వదినాలతోబాటు జనవరి 1వతేదీ సామాన్యభక్తులకు ఇడిప్ విధానం ద్వారా దర్శన టోకెన్లు జారీచేయడం జరిగిందన్నారు. భక్తులందరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఐదురోజులపాటు ఇడిప్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించామన్నారు. మొదటి మూడురోజులకు 1.89లక్షలమంది భక్తులను ఇడిప్‌ద్వారా ఎంపికచేసి స్లాట్‌ల వారీగా టోకెన్లుకేటాయించామన్నారు.

**నిర్దేశిత సమయానికే దర్శనానికి రావాలి:** వైకుంఠద్వార దర్శనాల్లో తొలిమూడురోజులకు టోకన్లు పొందిన భక్తులు నిర్ధేశించిన తేదీ, సమయానికి తిరుమలలో క్యూలైన్లకు చేరుకోవాలన్నారు. సమయం ప్రకారమూ భక్తులు దర్శనానికి వస్తే రెండు గంటల్లోనే దర్శనభాగ్యం కలుగుతుందని చెప్పారు.

**టోకెన్,టిక్కెట్ లేనిభక్తులకు సర్వదర్శనంలో:** జనవరి 2వతేదీ నుండి 8వరకు ఎలాంటి దర్శన టిక్కెట్, టోకెన్ లేని భక్తులకు వైకుంఠమ్ 2 నుండి సాధారణసర్వదర్శనంలో అనుమతించి స్వామి వారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశామని ఇఒ సింఘాల్ తెలిపారు. చివరి వారంరోజులు భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సర్వదర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠద్వార దర్శనాలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అలాగే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాలకు, శ్రీవాణి టిక్కెట్‌లు ఆన్‌లైన్‌లో జారీచేయడం జరిగిందన్నారు.

స్థానికులకు జనవరి 6,7,8తేదీల్లో వైకుంఠద్వార దర్శనాలు కల్పించామని, ఇందుకు ఆన్‌లైన్‌లో రోజుకు ఐదువేల టోకెన్లు 30వతేదీ జారీచేయనున్నట్లు చెప్పారు. అన్నప్రసాదాలు విరివిగా అందించేలా ఏర్పాట్లుచేశామన్నారు. భద్రతపరంగా తిరుమలలో 3,500మంది పోలీసులు, 1,150మంది టిటిడి విజిలెన్స్ అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేశామన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ద్వారా ఎప్పటికప్పుడు క్యూలైన్లను, తిరుమలలో పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుని భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ప్రణాళికలు రూపొందించామని ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు.



## మార్చి 16 నుంచి
# టెన్త్ పరీక్షలు
### హాజరు కానున్న 6.23లక్షల విద్యార్థులు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో మార్చి 16 నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగునున్నాయి, 2025-26విద్యాసంవత్సరంలో 6.23 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్నారు. నామినల్ రోల్, పరీక్ష ఫీజు చెల్లింపు దాదాపుగా పూర్తి కావడంతో ప్రభుత్వ పరీక్షల విభాగం తుది జాబితాను రూపొందించింది. ఈ సంవత్సరం అత్యధికంగా కర్నూలు జిల్లా నుంచి 33,930 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఆ తర్వాత 31,979 మంది అనంతపురం జిల్లా నుంచి పరీక్షలు రాయనున్నారు. 2026 మార్చి 16 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల టైమ్‌టేబుల్‌ను ఎస్ఎస్‌సీ బోర్డు విడుదల చేసింది. >>2

## 'పల్లె వెలుగు'కు
# ఎసి బస్సులు!

### వచ్చే యేడాది కొత్తగా 1450ఎలక్ట్రిక్ బస్సులు
### పుష్కరాల కోసం గోదావరి జిల్లాల్లో ముందుగా ఛార్జింగ్ స్టేషన్లు

**సచివాలయం,డిసెంబరు 23,ప్రభాతవార్త:** ఏపి ఎస్ ఆర్టీసీలో ఇకపై కొత్తగా ప్రవేశపెట్టే ఎలక్ట్రిక్ బస్సులు 'పల్లెవెలుగు'కు చెందనివైనా తప్పనిసరిగా ఏసివే ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టదలచిన 1450బస్సులు కూడా ఈవినే కొనుగోలుచేయాలని స్పష్టం చేశారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని గోదావరి జిల్లాల్లో ఈవి చార్జింగ్ స్టేషన్లు ముందుగా ఏర్పాటు చేయాలని వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని సూచించారు. ఏపిఎస్ ఆర్టీసీలో ప్రవేశపెట్టే ఈ బస్సుల రోడ్డు మ్యాప్‌పై సచి వాలయంలో మంగళవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. వచ్చే ఐదేళ్ళలో 8819డీజిల్ బస్సులస్థానంలో ఈవి బస్సులను ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. ఇంకా 8ఏళ్ళ కన్నా ఎక్కువ కాల పరిమితి ఉన్న బస్సులను ఈవీలుగా మార్పిడి చేయాలని నిర్దేశించారు. ప్రయాణీలకు అవసరాలు తీర్చేలా, సౌకర్యాలు మెరుగయ్యేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. స్త్రీశక్తి -మహిళలకు ఉచిత బస్సుప్రయాణ పథకంతో తలెత్తిన రద్దీకి తగినట్లుగా నూతన బస్సులు ప్రవేశపెట్టాల్సి ఉందన్నారు.

**పర్యావరణ రహితంగా ప్రజా రవాణా:** రాష్ట్రంలో పర్యావరణహితమైన ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈవి బస్సులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. 2030నాటికి దశలవారీగా డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్, సీఎన్జీ బస్సులను మాత్రమే నిర్వహించాలన్నారు. దీంతో కాలుష్యం >>2




## నింగిలోకి నేడే
# 'బ్లూ బర్డ్'
### ఉదయం గం.8.54కు రాకెట్ ప్రయోగం

**సూళ్లూరుపేట, డిసెంబరు23 ప్రభాతవార్త:** ఇస్రో మరో మైలురాయిని అధిగమించేందుకు సిద్ధమవుతోంది. ఇస్రో బాహుబలిగా పేరొందిన ఎల్‌వి ఎం3-ఎం6 రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన వాణిజ్య ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్-2 ఈ నెల 24న శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఉదయం 8గంటల 54 నిమిషాలకు నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించి తుదిపరీక్షలు నిర్వహించి ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రయోగానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మంగళవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ సజావుగా కొనసాగుతోంది. 24గంటల అనంతరం బుధవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు ప్రయోగం జరగనుంది.


## నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం
# 'కరెంటోళ్ల జనబాట'
### వినియోగదార్ల సమస్యలకు సత్వర పరిష్కారం



**తిరుపతి, డిసెంబరు 23 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి సర్కిల్ కార్యాలయం పరిధిలోని తొమ్మిదిజిల్లాల్లోని వినియోగదారులకు 24/7 నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం, లోవోల్టేజ్ సమస్యను అధిగమించడం, విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడడం ప్రధానంగా కరెంటోళ్ళ జనబాటకు ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి శ్రీకారం చుట్టారు. వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసమే ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోంది. వినియోగదారులతో విద్యుత్‌శాఖ మమేకమై తొలి రోజు 28,672 సమస్యల గుర్తించారు. ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వినూత్నంగా ప్రవేశపెట్టిన కరెంటోళ్ళ జనబాట కార్యక్రమం సంస్థ పరిధిలోని తొమ్మిది జిల్లాల్లోని 464 గ్రామాల్లో మంగళవారం ప్రారంభమైంది. సంస్థ రూపొందించిన వినూత్న కార్యక్రమం కరెంటోళ్ళ జనబాటను రాష్ట్ర ఇంధన శాఖామంత్రి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇటీవల లాంఛనంగా ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, అన్నమయ్య, కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సర్కిల్, డివిజన్, సబ్ డివిజన్, సెక్షన్ స్థాయిలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తమ సిబ్బందితో నిర్దేశిత గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై, ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతోంది. అదేవిధంగా సంబంధిత సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఆయా గ్రామాల్లో కరెంటోళ్ళ జనబాటను పర్యవేక్షించడం జరుగుతుంది. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నిర్దేశిత గ్రామాల్లో 11 కెవి, ఎల్‌టి, వ్యవసాయ విద్యుత్ లైన్లను పరిశీలించడం, విద్యుత్తు లైనుకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం, వాలిపోయిన స్తంభాలను సరిచేయడం, కిందకి వేలాడే విద్యుత్తు లైనులను సరి చేయడం, ట్రాన్స్ఫార్మర్ దిమ్మెల ఎత్తును పెంచడం లేదా కంచెను ఏర్పాటు చేయడం తదితర సమస్యలు అధికారుల దృష్టికి వచ్చాయి. ఆయా సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పీఎం సూర్యఘర్ పథకం పై అవగాహన కల్పిస్తున్నట్లు శివశంకర్ లోతేటి తెలిపారు.



డార్జిలింగ్ ప్రమాదంలో లాన్స్ నాయక్ రాజశేఖర్ మృతి
శోకసముద్రంలో ఆలమూరు 2లో



'సుప్రీం' ఎసిజిగా కనకమేడల రవీంద్రకుమార్

భారత్, పాక్ యుద్ధం ఆపింది నేనే 5లో మళ్లీ చెప్పిన ట్రంప్



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారాలు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# 'క్వాంటం'లో ఎపి కీలకం

>> కారిడార్లు అతిపెద్ద పారిశ్రామిక కారిడార్లుగా మారుతున్నాయి. ఏపీని క్వాంటంతో పాటు గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మారుస్తున్నాం. వచ్చే 20 ఏళ్లలో చేపట్టాల్సిన రాష్ట్రాభివృద్ధికి ఇప్పుడే కార్యరూపం ఇస్తున్నాం. అమరావతిలో క్వాంటం వ్యాలీ ద్వారా ఓ ఎకో సిస్టమ్ ను తయారు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. భారత్ లో నైపుణ్యాలు ఉన్నప్పటికీ, క్వాంటం రంగంలో మరింత పెట్టుబడులు రావాల్సి ఉంది. నేషనల్ క్వాంటం మిషన్ ద్వారా పెద్ద ఎత్తున ఈ రంగంలో పెట్టుబడులు, నైపుణ్య కల్పన కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఐటీ విప్లవం లాగా ప్రపంచవ్యాప్తంగా క్వాంటం విప్లవాన్ని కూడా భారతీయులు అందిపుచ్చుకోవాల్సి ఉంది. వైద్యం, విద్యుత్, సుస్థిర వ్యవసాయం, ఫైనాన్షియల్ మోడలింగ్, మెటీరియల్స్ డిస్కవరీ, వెదర్ ఫోర్ కాస్టింగ్ లాంటి అంశాల్లో క్వాంటం కంప్యూటింగ్ పరిశోధనలు మానవాళికి ఉపకరిస్తాయి. ఏఐ, క్వాంటం, శాటిలైట్, డ్రోన్ లాంటి టెక్నాలజీలతో వివిధ రంగాల్లో సుస్థిరత సాధించే అవకాశం ఉంటుంది. అతి తక్కువ వ్యయంతోనే ప్రజలకు సేవలు అందించవచ్చు. క్వాంటం టెక్నాలజీ ద్వారా పరిశోధనలకు ఆకాశమే హద్దు." అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**మన పరిశోధనలు నోబెల్ స్థాయికి చేరేలా క్వాంటం టెక్నాలజీ** ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు ఇస్తామని గతంలో ప్రకటించాం. క్వాంటం టెక్నాలజీ ద్వారా దీనిని ఎవరైనా అందిపుచ్చుకుంటే వారికి వంద కోట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. మన పరిశోధనలు ఆ స్థాయిలో ఉండేలా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఉపకరిస్తుంది. అందుకే అమరావతిలో క్వాంటం ఎకోసిస్టం వచ్చేలా ప్రణాళిక చేశాం.

**మూడు దశాబ్దాల క్రితమే ఐటీ విజన్ తో విప్లవాత్మక మార్పు:** 25 ఏళ్ల క్రితం ఐటీ విజన్ రూపొందించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. అమెరికాకు సిలికాన్ వ్యాలీ లాగే భారత్ క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. విజ్ఞానం భారతీయుల డీఎన్ఏలోనే ఉంది. క్రీస్తు పూర్వం 2500లోనే భారతీయులు అర్బన్ ప్లానింగ్ చేశారు. ఆయుర్వేద, తక్షశిల, నలంద యూనివర్సిటీలు, సిల్క్ రూట్ లాంటి అంశాలే దీనికి నిదర్శనం. గణితంలో జీరోను, అడ్వాన్స్డ్ అస్ట్రానామీ లాంటి రంగాల్లో ఎప్పుడో నైపుణ్యాన్ని భారతీయులు సాధించారు. 2 వేల ఏళ్ల క్రితమే ప్రపంచ జీడీపీలో 40 శాతం భారత్ నుంచే వచ్చేది. ఇప్పుడు 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. ఈ కార్యక్రమానికి ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్లు ప్రొఫెసర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ కామకోటి, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి అభయ్ కరాండికర్ సహా వివిధ సంస్థల నిపుణులు హాజరయ్యారు. క్వాంటం టెక్నాలజీ ప్రోగ్రామ్ను సమర్థంగా నిర్వహిస్తున్న ఐటీశాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, సీఎంఓ కార్యదర్శి ప్రద్యుమ్నలను ముఖ్యమంత్రి అభినందించారు.



# లక్నో వారణాసి హైవేపై యాక్సిడెంట్

## దట్టమైన పొగమంచుతో ఢీకొంటున్న వాహనాలు

**లక్నో, డిసెంబరు23:** ఉత్తరాది రాష్ట్రాల్లో చలితీవ్రత పెరిగింది. దేశ రాజధాని ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఉత్తరాఖండ్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దట్టంగా పొగమంచు కురుస్తోంది. ఈ పొగ మంచు కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. తాజాగా పొగమంచు తీవ్రతకు విజిబిలిటీ పడిపోవడంతో లక్నోవారణాసి హైవేపై ప్రమాదం చోటు చేసుకుంది. పలు వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారు. ఉత్తర ప్రదేశ్ లోని అమేథీ జిల్లాలో గల జాతీయ రహదారిపై దట్టమైన పొగమంచు కురుస్తోంది. ఈ పొగమంచుకు రోడ్డుపై వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో అమేథీసుల్తాన్పూర్ మలుపు సమీపంలో ఓ ట్రక్కు రోడ్డు పక్కన ఉన్న రెయిలింగ్ను ఢీ కొట్టింది. ఆ తర్వాత మరో మూడు ట్రక్కులు, ఒక కారు, బస్సు ఒకదానికొకటి ఢీ కొన్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ వివేక్ సింగ్ తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా16 మంది గాయపడ్డట్లు చెప్పారు.సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఢీకొన్నవాహనాలను యంత్రాల సాయంతో పక్కకు తొలగించి ట్రాఫిక్ను పునరుద్ధరించారు. ఈ నేపథ్యంలో వాహనదారులకు పోలీసులు కీలక విజ్ఞప్తి చేశారు. పొగమంచు పరిస్థితుల కారణంగా విజిబిలిటీ సరిగా లేదని, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# టెక్సాస్లో కుప్పకూలిన మెక్సికో నేవీ చిన్నవిమానం



**టెక్సాస్, డిసెంబరు 25:** అమెరికాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. టెక్సాస్లోని గాల్వెస్టన్ సమీపంలో మెక్సికన్ నేవీకి చెందిన చిన్న విమానం కూలింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతిచెందినట్లు తెలుస్తోంది. మృతుల్లో రెండేళ్ల చిన్నారి కూడా ఉండటం గమనార్హం. యాక్సిడెంట్లో గాయపడిన వారిని వైద్యం కోసం తరలిస్తున్న సమయంలో విమానం కూలిపోయిందని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 8 మంది ఉన్నట్లు సమాచారం. వారిలో నలుగురు మెక్సికన్ నేవీకి చెందిన సిబ్బంది కాగా, మిగిలిన నలుగురు సాధారణ పౌరులు. ప్రమాదంలో గాయపడిన చిన్నారిని చికిత్స కోసం తరలిస్తుండగా విమానం కూలిపోయిందని అధికారులు వెల్లడించారు. విమానం కూలిపోయిన వెంటనే అమెరికా కోస్ట్ గార్డ్, స్థానిక పోలీసు విభాగాలు, అత్యవసర సేవా బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. గాల్వెస్టన్ బే ప్రాంతంలో విజిబులిటీ తక్కువగా ఉండటం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అయితే అసలు కారణంపై ఇంకా స్పష్టత రాలేదని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్, నేషనల్ ట్రాన్స్పోర్టేషన్ సేఫ్టీ బోర్డు సంయుక్తంగా దర్యాప్తు ప్రారంభించాయి. కాగా, మృతుల కుటుంబాలకు మెక్సికన్ ప్రభుత్వం సంతాపం ప్రకటించింది.

# బంగ్లాదేశ్లో మైనార్టీలపై పెచ్చుమీరుతున్న దాడులు

## ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గ్యుటెరెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** బంగ్లాదేశ్లో చోటుచేసుకుంటున్న హింస పట్ల యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియా గుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ వ్యక్తిని కొట్టి చంపిన ఘటన పట్ల ఆయన రియాక్ట్ అయ్యారు. బంగ్లాదేశ్లో జరుగుతున్న హింసాత్మక ఘటనలు ఆందోళన కలిగిస్తున్న విషయం వాస్తవమే అని యూఎన్ సెక్రటరీ జనరల్ ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ తెలిపారు. బంగ్లాదేశ్లో మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయన్న అంశంపై స్పందన కోరగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ అయినా మరే ఇతర దేశమైనా, మెజార్టీకి చెందని ప్రజలు సురక్షితంగా ఉండాలని, బంగ్లాదేశీయులందరూ సేఫ్గా ఉండాలని, దేశంలోని ప్రతి పౌరుడు సురక్షితంగా ఉండేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని విశ్వాసంతో ఉన్నట్లు దుజారిక్ తెలిపారు. బంగ్లాదేశ్లోని అనేక మీడియా సంస్థలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మీడియా సంస్థలను టార్గెట్ చేయడంలో తమ జీవన హక్కు ప్రమాదంలో పడినట్లు బంగ్లా జర్నలిస్టులు ఆరోపించారు. బంగ్లా మీడియా ప్రస్తుతం దీన అవస్థలో ఉన్నదని, భావస్వేచ్ఛను హరించారని జర్నలిస్టులు పేర్కొన్నారు. ఢాకాలో ఉన్న ప్రోథమ్ ఆలో, ద డెయిలీ స్టార్ వార్తాపత్రికల ఆఫీసులకు నిప్పు పెట్టిన ఘటన నేపథ్యంలో పలువురు ఎడిటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఆఫీసులకు నిప్పుపెట్టిన సమయంలో చాలా మంది జర్నలిస్టులు లోపలే చిక్కుకుపోయారని, పోలీసులు ఫైర్ సర్వీసులను రాకుండా అడ్డుకున్నారని ఎడిటర్లు ఆరోపించారు.

# మార్చి 16 నుంచి టెన్త్ పరీక్షలు

>> 2026 మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల సమయం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు. మార్చి 16న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న గణితం, 25న భౌతికశాస్త్రం, 28న జీవశాస్త్రం, 30న సాంఘికశాస్త్రం, 31న ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్2), ఏప్రిల్ 1న ఓఎస్ఎస్సీ సెకెండ్ లాంగ్వేజ్ పేపర్2 పరీక్షలు నిర్వహించనున్నా మొత్తం విద్యార్థుల్లో 94 మంది ఆంగ్ల మాధ్యమంలో పరీక్షలు రాయనున్నారు. అయితే పరీక్షలకు ఇన్విజిలేటర్ల కేటాయింపులో ప్రభుత్వ పరీక్షల విభాగం ఈ ఏడాది కొత్త మార్పులు చేపట్టింది. పరీక్షల నిర్వహణకు ఆన్లైన్ విధానం ద్వారా ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులకు పరీక్షల విధులను కేటాయించనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు డిజిటల్ రూపంలో లీప్ యాప్ ద్వారా సిబ్బందికి అందజేస్తారు. మూల్యాంకనంలో మార్కుల లెక్కింపులో తప్పులు లేకుండా ఉండేందుకు ఈ సారి ట్యాబ్ల ద్వారా మార్కులు నమోదు చేయడానికి సర్వం సిద్ధం చేశారు. సహాయ ఎగ్జామినర్ నమోదు చేసిన మార్కులను చీఫ్ ఎగ్జామినర్ మరోసారి పరిశీలిస్తారు. గత పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మార్కుల నమోదులో తప్పులు, కూడికలు వెలుగు చూడడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. పరీక్షలకు ఇన్విజిలేటర్ల కేటాయింపులో ప్రభుత్వ పరీక్షల విభాగం ఈ ఏడాది కొత్త మార్పులు చేపట్టింది. పరీక్షల నిర్వహణకు ఆన్లైన్ విధానం ద్వారా ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులకు పరీక్షల విధులను కేటాయించనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు డిజిటల్ రూపంలో లీప్ యాప్ ద్వారా సిబ్బందికి అందజేస్తారు. మూల్యాంకనంలో మార్కుల లెక్కింపులో తప్పులు లేకుండా ఉండేందుకు ఈ సారి ట్యాబ్ల ద్వారా మార్కులు నమోదు చేయడానికి సర్వం సిద్ధం చేశారు. సహాయ ఎగ్జామినర్ నమోదు చేసిన మార్కులను చీఫ్ ఎగ్జామినర్ మరోసారి పరిశీలిస్తారు. గత పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మార్కుల నమోదులో తప్పులు, కూడికలు వెలుగు చూడడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది పదో తరగతి ప్రశ్నాపత్రంలో కొన్ని మార్పులు చేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం సమీక్ష, జ్ఞానం అంచనా, విశ్లేషణ (పరాఖ్) విధానంలో ఈ ఏడాది పదో తరగతి ప్రశ్నపత్రాల్లో స్వల్ప మార్పులు చేశారు. ఈ నేపథ్యంలో బ్లూప్రింట్లను వెబ్సైట్లో అందుబాటులో ఉంచడంతో పాటు ఇప్పటికే పాఠశాలలకు పంపించారు.

# 'పల్లె వెలుగు'కు ఎసి బస్సులు!

>> తగ్గడమే కాకుండా సంస్థపై ఆర్థిక భారం తగ్గుతుందని చెప్పారు.ఈ బస్సుల మెయింటేనెన్స్ ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించాలన్నారు.స్వయం సమృద్ధి సాధించేలా రైల్వే శాఖ తరహాలో ఏపీఎస్ఆర్టీసీ కార్గో రవాణాపై మరింత దృష్టి పెట్టాలన్నారు.పీఎం-ఈ బస్ సేవా పథకం కింద 750ఈ-బస్సులు రాష్ట్రానికి అందిస్తుందని అలాగే తిరుమల-తిరుపతికి మరో 300ఈ-బస్సులు ఇచ్చేందుకు కూడా కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. థింక్ గ్యాస్ సంస్థ భాగస్వామ్యంతో చిత్తూరు-వెల్లూరు మార్గంలో నడిపే డీజిల్ బస్సులను సిఎన్జీగా మార్చే పైలట్ ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతమైందని అధికారులు చెప్పారు.

# పన్నుల కోసం జనాభాను పెంచొద్దు: హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారిక జనాభా లెక్కలకు ప్రభుత్వాలు వేర్వేరు నిర్వచనాలు చెప్పడానికి వీల్లేదని హైకోర్టు పేర్కొంది. చట్టంలో నిర్దేశించిన జనాభా నిర్వచనాన్ని మార్పులు చేర్పులు చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. అధికారిక జనాభా లెక్కల ఆధారంగానే బార్లకు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ను వసూలు చేయాలంది. శాస్త్రీయ ప్రామాణికతను పాటించి తీరాలని తేల్చి చెప్పింది. 2011 తర్వాత జనాభా గణన జరగలేదని చెప్పి ఆ సంఖ్యను ఎట్టిపరిస్థితుల్లోనూ పెంచడానికి వీల్లేదంది. చట్ట ప్రకారం అందుబాటులో ఉన్న 2011 జనగణననే ప్రామాణికంగా తీసుకునే రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ఖరారు చేయాలంది. 50 వేల కన్నా తక్కువ జనాభా ఉన్న మున్సిపాలిటీలో రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూ.35 లక్షలను వసూలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు తీర్పు వెలువరించారు. మైదుకూరు మున్సిపాల్టీ జనాభా 50 వేలు కంటే తక్కువగా ఉన్నందున సదరు ట్యాక్స్ను రూ.55 లక్షల నుంచి రూ.35 లక్షలకు సవరించాలంటూ లక్ష్మీ వెంకటేశ్వర రెస్టారెంట్ అండ్ బార్ యజమాని సిజి వెంకట సుబ్బయ్య చేసిన అభ్యర్థనకు కడప జిల్లా ఎక్సైజ్ అధికారి జారీ చేసిన ప్రొసీడింగ్స్ చెల్లవని తేల్చింది. వాటిని రద్దు చేసింది. ఎక్సైజ్ ట్యాక్స్ను రూ.35 లక్షలకు సవరించాలని పిటిషనరు సుబ్బయ్య వినతిని మరోసారి పున్నపరిశీలన చేసి 6 వారాల్లో చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. మైదుకూరు మున్సిపాల్టీ జనాభా 2011 లెక్కల ప్రకారం 45,790 మంది. జనాభా 50 వేలకు పైబడి ఉందంటూ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూ.55 లక్షలుగా ఎక్సైజ్శాఖ అధికారులు ఖరారు చేయడాన్ని సుబ్బయ్య హైకోర్టులో సవాల్ చేసిన కేసులో తీర్పు వెలువడింది. మున్సిపల్ కమిషనరు జనాభా పెరుగుదలను 1.9 శాతంగా లెక్కించి మొత్తం జనాభాను 56,310గా నిర్ధారించడాన్ని తప్పుపట్టింది. ఈ లెక్కలకు ఏ విధమైన శాస్త్రీయ ప్రామాణికత లేదని తేల్చింది. అధికారిక జనాభా లెక్కలకు కొత్త నిర్వచనం ఎలా చెబుతారని ప్రశ్నించింది. తమ ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకుని పిటిషనరు వినతిని 6 వారాల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించింది.



మంగళవారం పులివెందుల నియోజకవర్గంలో పర్యటిస్తున్న మాజీ సిఎం జగన్

# ప్రతి ఒక్కరూ పోరాటపటిమతో ముందుకు వెళ్లాలి

## దారుణంగా వ్యవహరిస్తోన్న కూటమి ప్రభుత్వం: ప్రజా దర్బార్లో మాజీ సిఎం జగన్

**పులివెందుల, డిసెంబరు 23 ప్రభాత వార్త :** ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకొని ముందుకు సాగాలి అని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తోందని మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందుల మూడు రోజులు పర్యటనలో భాగంగా మంగళవారం 4 గంటలకు జగన్ బెంగుళూరు నుంచి పులివెందులకు చేరుకున్నారు. పులివెందులలోని భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ లో జగన్ ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డితో కలిసి కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమై వారి బాధలు, కష్టాలు, సమస్యలు వినీ నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని, ఎవరూ అధైర్యపడొద్దని సూచించారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని జగన్ సూచించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఎమ్మెల్యే సుధా, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, కోరముట్ల శ్రీనివాసులు, బద్వేల్ వైకాపా ఇంచార్జ్ గోవింద్ రెడ్డి ,మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప ,జిల్లా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగన్:** ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం పాల్గొనన్నారు. ఇడుపులపాయలోని ప్రార్థన మందిరంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ముఖ్య నేతలు పాల్గొని వచ్చే స్థానిక ఎన్నికల గురించి, జిల్లాలో జరుగుతున్న రాజకీయాలపై చర్చించనున్నారు.

# ఏకకాలంలో సబ్రిజిస్ట్రార్, మరో వ్యక్తి ఇళ్లల్లో ఎసిబి సోదాలు

## తెల్లవారుజామునే సబ్రిజిస్ట్రార్ ప్రసాద్, మరో వ్యక్తి అదుపులోకి

**చిలమత్తూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా గత నెల రోజుల క్రితం సబ్రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి ఎక్కువైందని ముఖ్యమంత్రి పేషీకి ఫిర్యాదులు వెళ్లడంతో ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏసిబి అధికారులు పలు సబ్రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ సోదాల్లో అప్పుడు కార్యాలయంలో పట్టుబడిన అధికారులతో పాటు సబ్రిజిస్ట్రార్లకు సంబంధీకులైన వ్యక్తులు జరిపిన ఫోన్పే లావాదేవీలపై అనధికార చెల్లింపులు అంటూ ఏసిబి అధికారులు గుర్తించి విచారిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే అప్పటి సత్యసాయి జిల్లా చిలమత్తూరు సబ్రిజిస్ట్రార్గా వున్న ప్రసాద్బాబును అనంతపురంలోని తన ఇంటిలో మంగళవారం తెల్లవారు జామున అదుపులోకి తీసుకోగా అతని మద్దతుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న చిలమత్తూరుకు చెందిన ఓ వ్యక్తిని తన ఇంటిలోనే అదుపులోకి తీసుకుని విచారించారు. దాదాపు ఏడు ఎనిమిది గంటల పాటు సుదీర్ఘంగా అటు సబ్రిజిస్ట్రార్ ప్రసాద్బాబు ఇంటిలో ఇటు ప్రైవేటు వ్యక్తి ఇంటిలో వేర్వేరుగా ఏసిబి అధికారులు క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. సబ్రిజిస్ట్రార్కు మద్దతుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంటిలో సోదాలు నిర్వహించిన ఏసిబి అధికారులు ఆ వ్యక్తి కుటుంబసభ్యులకు చెందిన బ్యాంకు పాసుపుస్తకాలను, బాధితుని ఫోన్ను మరింత విచారణకై ఏసిబి అధికారులు వెంట తీసుకెళ్లారు. ప్రైవేటు వ్యక్తి ఇంటిలో ఏసిబి అధికారులు నిర్వహించిన సోదాల్లో ఆదాయానికి మించిన ఆస్తులు ఏవైనా వుంటే బహిరంగంగా ఏసిబి అధికారులు తెలిపేవారు. కాగా అలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతోనే పాసుపుస్తకాలు, ఫోన్ను వెంట తీసుకెళ్లారని ఇక్కడ అర్థమవుతోంది. రాష్ట్ర చరిత్రలో అవినీతికి పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించే ఏసిబి అధికారులు తాజాగా మద్దతుగా వున్న వ్యక్తి ఇంటిపై సోదాలు నిర్వహించడం సంచలనంగా మారింది. ఈ సోదాల్లో ఏసిబి ఇన్స్పెక్టర్ జయమ్మ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంలో కేసు నమోదైందా లేదా అన్నది ఏసిబి అధికారుల నుండే తెలియాల్సి ఉంది.



చిలమత్తూరు సబ్రిజిస్ట్రార్గా వున్న ప్రసాద్బాబు ఇంటిలో సోదాలు నిర్వహిస్తున్న ఏసిబి అధికారులు

# భారీగా ఎసిబి సోదాలు

>> చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ ఆకస్మిక దాడులు చేసింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి ఆరోపణలు రావడంతో అధికారులు మెరుపు దాడులు చేశారు. బయట వ్యక్తులను అనుమతించకుండా కార్యాలయం గేట్లు కూడా మూసేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగానే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి విచ్చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. తమ పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కూడా తనిఖీ చేస్తున్నామని ఏసీబీ అధికారులు వివరించారు. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలతో విజయనగరం జిల్లా భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది ఇళ్లలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. సబ్ రిజిస్ట్రార్ పందిళ్లపల్లి రామకృష్ణ సహా ఆరుగురు సిబ్బంది ఇళ్లలో తనిఖీలు చేసి పలు కీలక ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అనధికార విధులు నిర్వహించే కనకరాజు ఇంటి నుంచి రూ.15 లక్షలు క్యాష్, 12 బ్యాంక్ పాసు పుస్తకాలతో పాటు ఆస్తుల పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. 20 రోజుల కిందట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చేసిన తనిఖీల్లో అనిశా అధికారులకు, సబ్రిజిస్ట్రార్కు చెందిన ఆదాయానికి మించిన ఆస్తులకు సంబంధించిన కీలక ఆధారాలు లభ్యమయ్యాయి. వాటి ఆధారంగా సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ సహా మిగిలిన సిబ్బంది ఇళ్లల్లో ఏకకాలంలో విస్తృత తనిఖీలు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ బాబు ఇంట్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్బాబు అనంతపురంలో నివాసం ఉంటున్నారు. చిలమత్తూరులో ఉంటున్న సోమశేఖర్ అనే వ్యక్తి ద్వారా సబ్ రిజిస్ట్రార్కు నగదు లావాదేవీలు ఉన్నాయనే విషయమై గతంలో కేసు నమోదైంది. కోర్టు ఆదేశాలతో ఇవాళ మళ్లీ ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. అనంతపురంలోని ప్రసాద్ బాబు ఇంట్లో, చిలమత్తూరు ఉంటున్న సోమశేఖర్ నివాసంలో ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. నగదు బ్యాంకు లావాదేవీలు, ఇతర రికార్డులను పరిశీలించారు. డీఎస్పీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురంలోని రాజహంస గోల్డ్ హోమ్స్లో ఉన్న చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ బాబు ఇంట్లో కూడా ఏసీబీ తనిఖీలు చేపట్టారు. బ్యాంకు లావాదేవీలు,ఇతర రికార్డులను పరిశీలించారు. ప్రస్తుతం ఆయా రికార్డుల ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. వీటి ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# వ్యర్థాల నుంచి ఇంధనం

>> రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధ శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో పేరుకుపోయిన 85 లక్షల టన్నుల చెత్త ఈ ఏడాది అక్టోబరు 2కల్లా పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి రోజూ సేకరించబడే చెత్తను ఎప్పటి కప్పుడు ప్రాసెస్ చేసి ఇంధనంగా మార్చే ప్రక్రియకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, ఈ నేపథ్యంలో ఈ ఒప్పందాలు కురుర్చుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఈడిపి ఎండి కమలాకర్ బాబు, ఏపీపీసీసీ చీఫ్ జనరల్ మేనేజర్ డి. రాజేంద్ర ప్రసాద్, ఏపీఎస్పీడీసీఎల్ ఫ్ జనరల్ మేనేజర్ బి. ఉమాపతి, ఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎల్. మహేంద్రనాథ్, పిపిసిసి జనరల్ మేనేజర్ పి.ప్రభాకర్, జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్స్ అధ్యక్షుడు ఎం.వి.చారి,ఆంటోని లారా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎన్.నారాయణరావు పాల్గొన్నారు.

# డార్జిలింగ్ ప్రమాదంలో లాన్స్ నాయక్ రాజశేఖర్ మృతి

## శోకసముద్రంలో ఆలమూరు

**పెనుమంట్ర, ప్రభాతవార్త:** మండలంలోని పోలమూరు చెందిన లాన్స్ నాయక్ రాజశేఖర్ పశ్చిమబెంగాల్ డార్జిలింగ్ సమీపంలోని టీస్టా నదిలో ప్రమాదవశాత్తు మృతి చెందారు. గుండె నిండా దేశభక్తి త్యాగం నిండిన రక్తం ఈ జెండా అంటే అంకిత భావం కలబోసిన రూపమే నాయక్. సోమవారం శీతాకాలపు శిక్షణ నిర్వహిస్తుండగా ఇండియన్ ఆర్మీలో విధులు నిర్వహిస్తున్న జవాన్ రాజ శేఖర్ మృతదేహాన్ని సుదీర్ఘ రెస్క్యూ ఆపరేషన్ తరువాత కనుగొన్నట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు. దీంతో శేఖర్ సొంత గ్రామం ఆలమూరులో విషాద ఛాయలు అలుముకున్నాయి. బుధవారం ఆయన మృతదేహం స్వగ్రామానికి తరలించనున్నారు. ప్రమాదానికి సంబంధించి ఆర్మీ అధికారులు విచారణ చేపట్టనున్నారు. విజయవాడ నుండి మృతదేహాన్ని బుధవారం తీసుకువస్తారు. ఆయనకు సెల్యూట్ చేస్తూ ఆయన దేశ సేవలు చిరస్మరణీయమని చాటుతూ భారీ ర్యాలీని కూడా ఏర్పాటు చేశారు.

# 'సుప్రీం' ఎసిజిగా కనకమేడల రవీంద్రకుమార్

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్కు కేంద్ర ప్రభుత్వం కీలక బాధ్యతలుఅప్పగించింది. సుప్రీంకోర్టులో భారత ప్రభుత్వాన్ని ప్రాతినిధ్యం వహించే అదనపు సొలిసిటర్ జనరల్ గా ఆయనను మోదీ సర్కార్ నియమించింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ పదవికి దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన న్యాయపదవుల్లో ఒక్కటిగా గుర్తింపు ఉంది.కనకమేడల రవీంద్ర కుమార్ నియామకం న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవానికి, సామర్థ్యానికి గుర్తింపుగా రాజకీయ, న్యాయవర్గాలు భావిస్తున్నాయి.రాజకీయ జీవితంతో పాటు న్యాయరంగంలోనూ చురుకైన పాత్ర పోషించిన ఆయనకు ఇప్పుడు దేశస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం ప్రత్యేకంగా నిలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలకు సంబంధించిన న్యాయ అంశాలపై కనకమేడల రవీంద్ర కుమార్ కీలక పాత్ర పోషించనున్నారు. రాజ్యాంగపరమైన కీలక వివాదాల్లో ప్రభుత్వ వాదనను ఆయన బలంగా వినిపిస్తారని కేంద్రం భావిస్తోంది. తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ని కీలక పదవి వరించింది. సుప్రీం కోర్టులో అదనపు సొలిసిటర్ జనరల్గా తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆయన నియమితులవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## వారం - వర్జ్యం

24-12-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చవితి మ.1.08, మూల కార్తె
శ్రవణ ఉ.7.07, వర్జ్యం : ఉ.11.19-12.59
దు.ఉ.11.45 - 12.30
శుభసమయం : ఉ.9.30-10.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ఇంటియందు శుభకార్యాలు దిగ్విజయంగా పూర్తి చేస్తారు. పుస్తక పఠనం యందు ఆసక్తిగా వుంటారు. వస్త్రలాభం.

**వృషభం:** పాలసీ రెన్యువల్ పట్ల అప్రమత్తత వహించండి. చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా పూర్తి చేస్తారు.సభలలో పాల్గుంటారు.

**మిథునం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం:** ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆప్తుల నుండి సహాయ సహకారాలు అందు కుంటారు.

**సింహం:** సంబంధ బాంధవ్యాలు మెరుగ్గా ఉంటాయి. మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. వాహనయోగం కలదు.

**కన్య :** అనుకోని అవకాశాలు దగ్గరకు వస్తాయి. దూరపు ప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. సోదరుల కలయిక.

**తుల :** కాలానుగుణంగా పరిస్థితులను మార్చుకోగలుగుతారు. వృత్తి, ఉద్యోగాలు, వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. వస్త్రలాభం.

**వృశ్చికం:** కుటుంబ పురోభివృద్ధి. సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి. స్పెక్యులేషన్ లాభించదు.

**ధనుస్సు:** కార్యాలయంలో సెలవు కోసం మీరు చేసే యత్నాలు ఫలవంతం కాకపోవచ్చు. ప్రయాణాలు.శుభకార్యాలలో పాల్గొంటారు.

**మకరం:** మధ్యవర్తిత్వాలు చేయడం, మానుకోవడం చెప్పదగిన సూచన. శుభ ఆహ్వానాలు అందుకుంటారు.వాహనయోగం.

**కుంభం:** ప్రయాణాలలో వస్తుభద్రత పట్ల జాగ్రత్తలు పాటించడండి. నూతన పదవీ ప్రాప్తి కలుగుతుంది.ఇంటా బయటా ప్రోత్సాహం.

**మీనం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆ పరిచయాలు మీకు అనుకూలంగా మారుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ప్రభుత్వ రంగంలోని నిర్మాణ పనులకు సిమెంటు ధరలు తగ్గింపు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతి నిధి:** ప్రభుత్వ రంగంలో కొనసాగుతోన్న నిర్మాణ పనులకు వినియోగించే సిమెంటు ధరలను తగ్గిస్తూ ఏపీ గవర్నమెంట్ ఉత్తర్వులు జారీ చేసింది. జీఎస్టి 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ద్వారా నిర్వహించే పనులకు ఈ తగ్గింపు వర్తిస్తుంది. పిపిసి, ఒపిసి, పిఎస్సి తరహా సిమెంటుపై తాజా ధరలను ప్రకటించారు. పిపిసి సిమెంట్ ధర గతంలో బస్తా రూ.260 ఉండగా, దానిని ఇప్పుడు రూ.240గా ఖరారు చేశారు. అలాగే ఒపిసి సిమెంటు ధర రూ.270 ఉండగా, దానిని రూ.249, పిఎస్ సి సిమెంటు ధర రూ.250 ఉండగా, దానిని రూ.231కు తగ్గించారు. అయితే ఉత్తరాంధ్ర జిల్లాలుగా ఉన్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో మాత్రం తగ్గింపు తక్కువగా ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ జిల్లాల్లో పిపిసి సిమెంటు రూ.250, ఒపిసి సిమెంటు రూ.259, పిఎస్సి సిమెంటు రూ.241గా ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది.

# తొలి మూడురోజులు టోకెన్లున్న భక్తులకే వైకుంఠ దర్శనం !



### తిరుమలకొండకు వచ్చినా మిగిలిన భక్తులకు దర్శనాలు ఇవ్వం
### అసౌకర్యం కలగకుండా పూర్తి ఏర్పాట్లు : చైర్మన్ నాయుడు

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు తొలిమూడురోజులు డిసెంబర్ 30,31,జనవరి 1న దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే అనుమతినిస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు స్పష్టమైన ప్రకటన చేశారు. ఆ మూడురోజులు ఎలాంటి టోకెన్లు లేని భక్తులు తిరుమలకొండకు వచ్చినా దర్శనాలు కల్పించ లేమని, ఆలయంలోపలకు అనుమతించడం కుదరని వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ,దర్శనాలు టోకెన్లున్న వారికి మాత్రమేనని ఛైర్మన్ నాయుడు తేల్చిచెప్పారు. తిరుమలకు సాధారణంగానే భక్తులు వచ్చినా పైన ఏర్పాట్లు, విద్యుత్ అలంకరణలు, అదనపు ముస్తాబు చూసుకోవచ్చన్నారు. భక్తులను ఎవరినీ తిరుమలకు రావద్దని చెప్పడం లేదని, అయితే టోకెన్లు ఉన్న వారికి మాత్రమే దర్శనాలు ఉంటాయని భక్తులకు స్పష్టమైన విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 30,31తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో భక్తులను అనుమతించే విషయం, ఏర్పాట్లు, వదంతులుపై మంగళ వారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఛైర్మన్ బిఆర్నాయుడు మీడియాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తీసుకున్న చర్యలు, పటిష్టమైన విధానం అమలు,ఏర్పాట్లుపై వివరించారు. కొంతమంది సామాజిక మాధ్యమాల్లో వైకుంఠ ఏకాదశి,ద్వాదశిన తిరుమలకు భక్తులు రావద్దని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అయితే టోకెన్లు లేని భక్తులకు దర్శనాలు చేయించలేమనే చెబుతున్నామన్నారు. గత ఏడాది చోటుచేసుకున్న సంఘటనలతో ఈ ఏడాది పూర్తిగా ఆన్‌లైన్‌లో దర్శన టోకెన్లు జారీచేయడం జరిగిందన్నారు. తొలి మూడు రోజులకు 1.89లక్షల మంది సామాన్యభక్తులకు ఇ డిప్ ద్వారా టోకెన్లు కేటాయించామన్నారు. టోకెన్లలో ఉన్న వివరాల మేరకు భక్తులు ఆయారోజుల్లో నిర్దేశిత సమయానికి రావాలని సూచించారు. గత మూడునెలల నుండి వైకుంఠ దర్శనాలకు సంబంధించి పూర్తిస్థాయి ప్రణాళికలతో ఉన్నామన్నారు. ఇప్పటినుండే భక్తులకు విస్తృతస్థాయిలో అవగాహన ,చైతన్యం కల్పించేలా ప్రచారం చేయడం జరుగుతుం దన్నారు. తిరుమలకు నేరుగా భక్తులు వచ్చినా టోకెన్లు లేకుంటే దర్శనాలు ఉండవనేది తెలుసుకోవాలన్నారు. తిరుమలకు వచ్చి చిన్నపాటి ఇబ్బందులుకు గురికావద్దని ఆయన విజ్ఞప్తిచేశారు. భక్తులకు సేవచేయడానికి పద్ధతి ప్రకారం విధానాలను అమలుచేస్తున్నామన్నారు. తిరుమలకు వచ్చి ప్రశాంతంగా, సాఫీగా ఉంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఎవరైనా అనవసరంగా రెచ్చగొట్టేలా ప్రయత్నిస్తే పోలీసులు, టిటిడి విజిలెన్స్ విభాగాలు ముందుచూపుతో వ్యవహరిస్తాయని ఛైర్మన్ తెలిపారు. ఉన్నంతవరకు అవకాశాన్ని బట్టి టోకెన్లు ఉన్న వారికే దర్శనాలు కల్పిస్తామని దీనిపై తెలుగురాష్ట్రాలు, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో మరింతగా విస్తృతంగా ప్రచారం చేస్తామని, ఫ్లెక్సీలు, కరపత్రాలు, గోడపత్రికలతో జనంలోకి తీసుకెళతామని ఛైర్మన్ బిఆర్నాయుడు తెలిపారు.

మీడియా ప్రతినిధులు కూడా వైకుంఠద్వార దర్శనాలపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవి, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## వైకుంఠ ఏకాదశికి శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాత వార్తప్రతి నిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలి యుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆల యంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం ముందు ముందు మంగళవారం ఉద యం కోయిల్ ఆళ్వార్ తిరు మంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేశారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో రాష్ట్రమంత్రులు అనగాని సత్యప్రసాద్, ఆనంరామనారాయణరెడ్డి, టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, నరేష్‌కుమార్, శాంతారాం,సదాశివరావు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహాద్వారం వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు. ఉదయం 10గంటలకు ప్రోటోకాల్ విఐపిలకు బ్రేక్ దర్శనం చేయించి నంతరం 11గంటలకు సర్వదర్శనం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈసందర్భంగా ఆలయంలో జరగాల్సిన అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది. ఏడాదిలో వైకుంఠ ఏకాదశి,ఉగాది ఆస్థానం, ,ఆణివార ఆస్థానం,వార్షిక బ్రహ్మోత్సవాలు ముందువచ్చే మంగళవారాల్లో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టడం ఆనవాయితీ.



శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంకు సుగంధద్రవ్యాలు తీసుకెలుతున్న అధికారులు

## శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు జడ్జిలు

**తిరుమల,డిసెంబర్ 23పభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టీస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్రా, జస్టీస్ అరవింద్‌కుమార్ దర్శించుకున్నారు. ఉదయం నైవేద్యవిరామ సమయంలో ఆలయంలోనికి చేరుకుని న్యాయమూర్తులు శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## భగవంతుని ఆశీస్సులతో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందాలి

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటే శ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని విధాలా మరింతగా అభివృద్ధిచెందాలని వేడుకున్నట్లు రాష్ట్ర మంత్రుల కమిటీ ఆకాంక్షించింది. సిఎం చంద్రబాబు నాయుడుకు మరింత శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని కోరామన్నారు. రాష్ట్రప్రజ లను భగవంతుడు చల్లగా చూడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.

# జీవవైవిధ్య కేలండర్ ఆవిష్కరించిన సిఎం



జీవవైవిధ్యం కీలకంశంగా శాసనసభా వ్యవస్థ ప్రచురించిన క్యాలెండరును ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసన సభా వ్యవస్థ ప్రచురించిన 2026 సంవత్సర కేలెండర్‌ను సీం చంద్రబాబు ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి మజిలీ కార్యాలయంలో మంగళవారం స్పీకర్ అయ్యన్న పాత్రుడుతో కలిసి ముఖ్యమంత్రి వాల్ కేలెండర్, టేబుల్ కేలెండర్, డైరీలను ఆవిష్కరించారు. జీవ వైవిధ్యం ఆంధ్రప్రదేశ్ సజీవ వారసత్వం థీమ్‌తో కేలండర్.. జీవవైవిధ్యం - ఆంధ్రప్రదేశ్ సజీవ వారసత్వం అనే థీమ్‌తో ఈ కేలెండర్ రూపొందించారు. తూర్పు కనుమలు, విశాలమైన గడ్డి మైదానాలు, కోరింగా మడ అడవులు, సుదీర్ఘ బంగాళాఖాత తీ ర ప్రాం త ం . . . ఇలా ఆంధ్రప్రదేశ్‌లోని విభిన్న ఆవరణ వ్యవస్థలకు చెందిన పన్నెండు వన్యప్రాణుల చిత్రాలతో కేలెండర్ తయారు చేశారు. ప్రకృతి వారసత్వం, కళా సంప్రదాయం, ఆధునికతలను మేళవింపు చేశారు. సాంప్రదాయ కలంకారీ శైలిలో అత్యంత సుందరంగా చిత్రాలను తీర్చిదిద్దారు. ఈ చిత్రాలు రూపొందించేందుకు ఏఐని వినియోగించామని అసెంబ్లీ స్పీకరు అయ్యన్న పాత్రుడు, సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర సీఎం చంద్రబాబుకు వివరించారు. ఇందుకు స్పందించిన ప్రకృతిని కాపాడుకోవాలనే మన సమిష్టి బాధ్యతను ఈ కేలెండర్ గుర్తుచేస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన వన్యప్రాణి, పర్యావరణ పరిరక్షణ కమిటీ ఉండటం సంతోషించాల్సిన విషయమని తెలిపారు. స్పీకర్ మాట్లాడుతూ...పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణ పట్ల శాసనసభకు ఉన్న నిబద్ధత, వన్యప్రాణులు, ప్రకృతిని కాపాడాల్సిన ఆవశ్యకతపై సమాజాన్ని చైతన్యపరిచేందుకు ప్రజాప్రతినిధుల సభ చేస్తున్న ప్రయత్నంగా 2026 కేలెండర్‌ను రూపొందించినట్లు స్పీకర్ తెలిపారవివరించారు. 2026 సంవత్సర క్యాలెండర్‌ను చక్కగా డిజైన్ చేశారని సీఎం అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాలనే మంచి సందేశంతో క్యాలెండర్ ఉందని ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ గురించి ఈ క్యాలెండర్ గొప్ప సందేశాన్ని ఇస్తోందని, అలాగే వాతావరణ మార్పుతో కలిగే పరిణామాలనూ వివరిస్తోందని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాలనే మన సమిష్టి బాధ్యతను ఈ కేలెండర్ గుర్తుచేస్తుందని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన వన్యప్రాణి, పర్యావరణ పరిరక్షణ కమిటీ ఉండటం సంతోషించాల్సిన విషయమని తెలిపారు. స్పీకర్ మాట్లాడుతూ...పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణ పట్ల శాసనసభకు ఉన్న నిబద్ధత, వన్యప్రాణులు,

ప్రకృతిని కాపాడాల్సిన ఆవశ్యకతపై సమాజాన్ని చైతన్యపరిచేందుకు ప్రజాప్రతినిధుల సభ చేస్తున్న ప్రయత్నంగా 2026 కేలెండర్‌ను రూపొందించినట్లు స్పీకర్ తెలిపారఈ ార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్, శాసన పరిషత్ పాల్గొన్నారు.



## సౌత్‌జోన్ యూత్ ఫెస్టివల్‌లో తిరుపతి ఎస్వీయూ ఫైన్‌ఆర్ట్స్‌విద్యార్థుల ప్రతిభ

**యూనివర్సిటీక్యాంపస్(తిరుపతి),ప్రభాతవార్త:** తమిళనాడు చెన్నైనగరంలో జరిగిన 39వ దక్షిణభారత యూత్‌ఫెస్టివల్-2025లో తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యా ర్థులు ఓవరాల్ ఛాంపియన్స్ అందుకున్నారు. హిందుస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ నిర్వహించిన యూత్‌ఫెస్టివల్‌లో ఎస్వీయూ ఫైన్‌ఆర్ట్స్ కేటగిరిలో విద్యార్థులు ప్రతిభను చూపారు. ర్యాలీలో నాల్గవస్థానం, క్లాసికల్ ఫెర్‌క్యూషన్‌లో తృతీయబహుమతి ప్రతీప్.కె, ఫోక్/ట్రైబల్‌డ్యాన్స్‌లో నాల్గవ స్థానం, వాద్‌వివాద్(హిందీ డిబేట్‌లో)నాల్గవ స్థానం, క్లేమోడలింగ్‌లో కె.తేజ మొదటిస్థానం, రంగోలిలో ఎం.వీరాంజనేయులు మొదటి స్థానంలో నిలిచారు.

## పాతకేసు తిరగేస్తున్నారు!

- గోవిందరాజస్వామి ఆలయంలో భారీగా బంగారం స్వాహాపై దర్యాప్తు

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం పరిధిలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో మూడేళ్ళక్రిందట ఆలయ విమానగోపురం బంగారుతాపడం పనుల్లో భారీగా 50కిలోల వరకు బంగారం మాయమైన ఉదంతంపై తాజాగా టిటిడి విజిలెన్స్ అధికారులు దర్యాప్తు మొదలుపెట్టారు. 2020లోనే తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో ఉత్సవమూర్తుల కిరీటం దొంగతనం జరగడం, ఆ ఉదంతంలో మహారాష్ట్ర భక్తుడు పట్టుబడటం తెలిసిందే. అప్పట్లోనే ఈ వరుస ఆరోపణలతో బంగారు మాయమైందనే ఘటన వెలుగుచూసింది. ఆ తరువాత రెండేళ్ళకు ఆలయంలో బంగారుతాపడం పనులు చేపట్టినా అప్పటికే బంగారుమాయంపై అప్పట్లో టిటిడి పాలకమండలి పెద్దలు, టిటిడి అధికారులు ఈ ఘటనపై నామమాత్రంగా విచారణ చేపట్టి మిన్నకుండిపోయారు. గతంలోనే ఈ ఆరోపణల్ని అప్పటి టిటిడి అధికారులు కొట్టివేశారు. దీంతో ఆలయంలో బంగారుమాయంపై ఉద్యోగసంఘాలు అనుమానం వ్యక్తం చేసినా ఎవరికివారే సైలెంట్‌అయ్యారు. ఇప్పుడు తాజాగా టిటిడిలో గత అవినీతి అక్రమాలపై టిటిడి పాలకమండలి దర్యాప్తు జరిపిస్తున్న సమయంలో గోవిందరాజస్వామి ఆలయంలో బంగారూమాయంపై వాస్తవాలు ఎంతవరకు ఉన్నాయనే నిగ్గుతేల్చేందుకు టిటిడి పాలకమండలి విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. 2022-2023 మధ్యకాలంలో గోవిందరాజస్వామి ఆలయ విమానగోపురానికి బంగారుతాపడం పనులు చేసేందుకు టిటిడి వందకిలోల బంగారం కేటాయించింది. తొలుత ఈ బంగారాన్ని ఆలయానికి వెనుకవైపు ఉన్న పాత హుజూర్‌ఆఫీస్ బంగారుఖజానా(ట్రెజరీ)లో భద్రపరిచారు. అక్కడ పొరలుగా(లేయర్లుగా )బంగారు తాపడం చేయాల్సి ఉంది. ఇందుకు తొమ్మిదిపొరాలుతో తాపడం పనులు చేపట్టాలి. అయితే అప్పట్లోనే ఈ కాంట్రాక్టర్, కార్మికులు రెండు పొరలతో బంగారుతాపడం చేసేసి చేతులు దులుపేసుకున్నారు. దీనిపై దాదాపు సగం బంగారం మాయమైందని అప్పట్లోనే బలమైన ఆరోపణలు ఉద్యోగులు వ్యక్తం చేశారు. కానీ విచారణ మాత్రం జరగలేదు. సబ్‌లీజుకు పనులు చేపట్టేలా అప్పటి ఆలయ అధికారులు చూశారనేది టిటిడి విజిలెన్స్ తిరుపతి విభాగం విచారణ చేపట్టేందుకు సిద్ధమైంది. ఇప్పుడు ఉద్యోగుల నుండి అందిన ఫిర్యాదులపై దృష్టి పెట్టింది.



ఏలేటి రాజు, ఏలేటి అంజిబాబు(ఫైల్‌ఫొటో)

## అదుపు తప్పిన వేగం

**పెనుమంట్ర ప్రభాతవార్త** మితిమీరిన వేగంతో వాహనాన్ని నడిపి ప్రమాదంలో ముగ్గురునిమృత్యువు కబాలించింది. విలాసాల కొరకు అత్యంత వేగంగా నడిపే వాహనాలు పిల్లలకు కొనివ్వడంతో ప్రమాదనికి కారణమని స్థానికులు భావిస్తున్నారు. చేతికి అందిన కొడుకు ప్రమాదంలో దుర్మరణం కావడంతో ఆ కుటుంబాల్లో విషాదం నెలకొంది. పెనుమంట్ర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెనుమంట్ర మండలం పొలమూరు లోని సోమవారం అర్ధరాత్రి మితిమీరిన వేగంతో వాహనం నడుపుతూ సిమెంట్ గోడను ఢీకొని ముగ్గురు యువకులు దుర్మరణం పాలయ్యారు. పొలమూరు లూథరన్ చర్చి వద్ద నిర్వహించిన యూత్ క్రిస్మస్ కు వచ్చిన స్నేహితుని ఇంటి వద్ద దించేందుకు జూక్ బైక్ పై వెళుతుండగా మార్గ మధ్యలో అదుపుతప్పి బస్టాండ్ సమీపంలో కూరగాయల దుకాణం నుండి దూసుకుని వెళ్లి గోడను ఢీకొని సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఏలేటి రాజు(19), ఏలేటి అంజిబాబు(22), కోళ్ల సత్యనారాయణ(21) మృతి చెందారు. ఈ సంఘటనపై పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాయుడు విజయ్ కుమార్ సంఘటన స్థలానికి పరిశీలించి ,కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వేగంగా బైక్ నడు పుతూ గోడను ఢీకొన్న ప్రమాదంలో పొలమూరు కి చెందిన ఏలేటి అంజి బాబు, ఏలేటి రాజు, కోళ్ల సత్యనారాయణ మృతి చెందడంతో పొలమూరులో విషాదఛాయి దాలనుకున్నాయి. ఏలేటి అంజి బాబుకు భార్య,కుమార్తె ఉన్నారు. భార్య గర్భవతి కావడంతో ఆ కుటుంబంలో మరణించాడనే వార్త తెలియడంతో కుటుంబ సభ్యులు తన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు. ఏలేటి రాజు పొలమూరు లోని పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్నాడు. ఏలేటి భాస్కర్ రావుకు ఒక్కడే కుమారుడు కావడంతో గంపెడు ఆశలు పెట్టుకున్న కొడుకు ప్రాణాలు గాల్లో కలిసి పోయాయని రోధించడంతో కన్నీరు పర్యంతమయ్యారు.




సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్2026 పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు.

## సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ 2026 పోస్టర్ ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

- సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాకెట్ తయారీ పోటీలు

**విజయవాడ, డిసెంబర్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులు, కాలేజీ యువతలో రాకెట్ల తయారీ నైపుణ్యాలను వెలికి తీసేలా సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ పోటీలను రాష్ట్రప్రభుత్వం నిర్వహించనుంది. దీనికి సంబంధించి సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్ 2రీ26 పోస్టర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో జనవరి 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మూడు రోజుల పాటు గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీలో ఫైనల్స్ జరగనున్నాయి. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సచివాలయంలో సీఎం ఆవిష్కరించారు. సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అమరావతి ఆధ్వర్యంలో మొట్టమొదటి సారి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రవాణా, పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు సీఎంకు వివరించారు. కాలేజీ స్థాయిలో కెమికల్ రాకెట్రీ, పాఠశాల స్థాయిలో హైడ్రో రాకెట్రీ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కెమికల్ రాకెట్రీ విభాగంలో 16 ఏళ్లకు పైబడిన వారు, హైడ్రో రాకెట్రీ విభాగంలో 6 నుంచి 12 ఏళ్ల మధ్య వయసున్న వారు పాల్గొననున్నారని తెలిపారు.



వార్త

మిక్కిలి ధనంకానీ, గొప్ప విద్య కానీ, గొప్పఅధికారం కానీ పొందినప్పటికీ గర్వంలేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

-అరిస్టాటిల్

# ఆదాయ వనరుగా ఇ-వ్యర్థాలు


ఇ వ్యర్థాలతో అనర్థాలు ఉన్నట్లు ఈ మధ్య కాలంలో కొంత సమాచారాన్నిచ్చి ప్రభుత్వమే హెచ్చరిస్తోంది. కాగా ఇవేవ్యర్థాలు వేలం వేస్తే ప్రభుత్వానికి బోలెడంత రాబడి వచ్చింది. దీంతో సృష్టిలో వ్యర్థమైనవేవీ ఉండవని తేలిపోయింది. పనికి రానివని బయట వదిలేసిన ఈవ్యర్థాలు వల్ల అనర్థాలతో పాటు, వాటిని అమ్మేస్తే కొనుక్కునే వాళ్ళుకూడాఉంటారని తేటతెల్లమవుతోంది. ఈ వేలంలో వ్యర్థాల విక్రయంతో కేంద్రనికి రూ.2200కోట్ల రాబడులు వచ్చాయి. ప్రభుత్వ విభాగాల్లో తొలగించిన ఈవేస్ట్, ఇతర వ్యర్థాలను తొలగించడం లేదా వేలం ద్వారా మొత్తం రూ.2200 కోట్ల రూపాయలు రాబట్టగలిగింది. గత ఏడాది కూడా మంచి ఆదాయమే వచ్చింది. 2021 డిసెంబరు నుంచి ఈ ఏడాది నవంబరు నెలాఖరు వరకూ నిర్వహించిన బిడ్డింగ్ ప్రక్రియలో ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, వివిధ ప్రభుత్వ శాఖల్లో వ్యర్థాలన్నింటినీ ఈవేలం వేయడంతో రూ.220 కోట్లు సమకూరింది. ప్రభుత్వ ఈ మార్కెట్స్ (జిఇఎం) ఈ ప్రక్రియ నిర్వహించగా, మొత్తం 13 వేలకు పైగా వేలాలు నిర్వహిస్తే సుమారు 23వేలమంది కన్నా ఎక్కువ సంఖ్యలో రిజిస్టరు బిడ్డర్లు పాల్గొన్నారు. అలాగే 17 వేల మంది వేలం పాటదారులు కూడా ఈ నాలుగేళ్ల వ్యవధిలో ప్రభుత్వ స్క్రాప్‌ను కొనుగోలు చేసారని అంచనా. లక్నోలో ఆలిగంజ్లో 100కు పైగా ఈడబ్ల్యుఎస్ ప్లాట్లను ఎస్బిఐ వేలం వేస్తే సుమారు రూ.3453 కోట్లు రాబడులు వచ్చాయి. అలాగే నేషనల్ జూలాజికల్ పార్క్‌లో కూడా అత్యధిక బిడ్ వచ్చింది. జిప్సమ్ వేలంలో 3.35 కోట్లు ఆరావళి జిప్సమ్ మినరల్స్ ఇండియా కంపెనీ 216 కాలం చెల్లిన వాహనాలు జమ్ము డివిజన్లోను, బోర్డర్ రోడ్స్ సంస్థలో సాల్వేజ్ ఉత్పత్తులు, గుల్మర్ డార్మిటరీని ఐదేళ్లకాలానికి లీజు వంటివి ఈ వేలంలోనే జరిగాయి. ఇలా ప్రభుత్వ శాఖల్లో వృధాఅయిన వ్యర్థాలు, గవర్నమెంట్ ఈ మార్కెట్స్ వేలం ద్వారా విక్రయిస్తోంది. మొత్తం ఈ వ్యవస్థను ఇకపై జిఇఎం పర్యవేక్షించడంవల్ల పారదర్శకతతో పాటు రికవరీ రాబడులు కూడా అత్యధికంగానే ఉంటున్నాయి. భారతదేశంలో విసర్జన వ్యర్థాల నుంచి కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయం స్పష్టంగా ఒకే సంఖ్యలో ఇవ్వడం కష్టం, ఎందుకంటే ఇది పలు వివిధ కారకాలు, విధానాలు, వ్యర్థాల నిర్వహణ విధానాలపై ఆధారపడి ఉంటుంది. అయితే, ఆ ఆదాయం భారతదేశంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి, ప్రభుత్వం ఎక్స్టెండెడ్ ప్రొడ్యూసర్ రస్పాన్సిబిలిటీవిధానం ప్రారంభించింది. ఈ విధానం ప్రకారం, ప్లాస్టిక్ ఉత్పత్తి చేసేవారు వాటి సేకరణ, పునర్వినియోగానికి బాధ్యులవుతారు. ఈ విధానం ద్వారా, ఉత్పత్తి చేసే వారికి చెల్లించాల్సిన ఫీజులు, క్రీడా పథకాలు, పునర్వినియోగ కేంద్రాల స్థాపన వల ప్రభుత్వానికి ఆదాయంఅందిస్తాయి. భారతదేశంలో వ్యర్థల నుంచి శక్తిని ఉత్పత్తి చేసే పథకాలు పెరిగిపోతున్నాయి. కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు ఈ ప్రాజెక్టుల ద్వారా ఆదాయం పొందుతాయి. వాటి ద్వారా పన్నులు కూడా ప్రభుత్వానికి వస్తాయి. శహరీ వ్యర్థాల నిర్వహణ నగరాల్లోని వ్యర్థాల నిర్వహణకు సంబంధించి, మునిసిపల్ సంస్థలు వసూలు చేసే ఫీజులు కేంద్ర ప్రభుత్వానికి వేర్వేరు పన్నులు, ఫైనాన్స్ అండ్ గ్రాంట్స్ రూపంలో ఆదాయం అందిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా భాగస్వామ్యం ఉంటుంది. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ కోసం ,ప్లాస్టిక్ ఉత్పత్తులపై ఉన్న పన్నులు, నూతన పథకాల ద్వారా వచ్చిన ఆదాయం ఇలాంటి మార్గాలలో కేంద్ర ప్రభుత్వం ఆదాయం పొందుతుంది. దేశంలో విసర్జన వ్యర్థాల నుంచి ప్రత్యక్షంగా ఎలాంటి ఒక అంచనా ఇవ్వడం కష్టం. అయితే, ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ప్రధానంగా పన్నులు, ఫీజులు, పెట్టుబడులు, శక్తిఉత్పత్తి ప్రాజెక్టుల ద్వారావస్తుంది. విసర్జన వ్యర్థాల నిర్వహణ ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా ఆదాయం పొందుతుంది. అవి స్థానికప్రభుత్వాలు, ప్రైవేట్ రంగసంస్థలు, పునర్వినియోగ ప్రక్రియలు, వ్యర్థాల నిర్వహణ విధానాలపై ఆధారపడి ఉంటాయి. ప్లాస్టిక్ ఉత్పత్తి చేసే కంపెనీలు వాటి సేకరణ, రీసైక్లింగ్ బాధ్యతను తీసుకోవాలి. ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వం పలు ఫీజులు, పన్నులు వసూలు చేస్తుంది. ప్రస్తుతం, దేశంలో 2.5మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరిస్తే, ఈ వ్యర్థాల నిర్వహణకు అవసరమైన వనరుల కోసం 10వేల కోట్ల రూపాయల వరకు ఆదాయం వచ్చిందని అంచనా. దేశంలో ప్రతి యేటా 50మిలియన్ టన్నుల మునిసిపల్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతాయి. వ్యర్థాల నిర్వహణ పథకాలు ద్వారా 8వేల కోట్లు పైగా ఆదాయం దేశవ్యాప్తంగా ప్రణాళిక, నిర్వహణ ద్వారా సమీకరించబడుతుంది. నగరాల నుండి సేకరించే వ్యర్థాల నిర్వహణసేవలు, రీసైక్లింగ్, పునర్వినియోగం ద్వారా మునిసిపాలిటీలు స్థానిక ప్రభుత్వాలు ఆదాయం సేకరిస్తాయి. నగరాల నుండి శహరీ వ్యర్థాల నిర్వహణ కోసం సేకరిం చబడే ఫీజులు కూడా కేంద్రానికి వస్తాయి. ప్రతి నగరంలో పర్యావరణ పరిరక్షణ కోసం నగర సంస్థలు, మునిసిపాలిటీలు వ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్ కోసం ఫీజులు వసూలు చేస్తాయి. ప్రభుత్వం ప్లాస్టిక్ ఉత్పత్తులపై పన్నులను విధించింది. ప్లాస్టిక్ వాడకం తగ్గించ దానికి తీసుకున్న చర్యలు ద్వారా పన్నులు, ఫీజులు, గ్లోబల్ గ్రీన్ బాండ్లు, తదితర మార్గాలలో ఆదాయం సేకరించబడుతుంది. ఈ పన్నులు, ఫీజులు వెయ్యి కోట్ల రూపాయల వరకు వసూలు అవుతాయి. 20వేల కోట్ల రూపాయల వరకు సేకరించబడుతున్న ఆదాయం దేశాభివృద్ధికే.

మాట్లాడానికి ముందు శ్రద్ధగా వినాలి. రాయడానికి ముందు బాగా ఆలోచించాలి.



ప్లిని

అందరికీ ఆశలు ఉంటాయి.కాని కొందరు మాత్రమే ఆలోచిస్తారు.చాలా కొందరు మాత్రమే ఆచరిస్తారు.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### కల్పిత సమాచారం

యుట్యూబ్, గూగుల్ ఓపెన్‌చేయగానే అనేకకల్పిత సమాచారం వస్తోంది. సినిమాలు హిట్టా ఫట్టా, ఏనటిప నటుడు లేక మరెవరితో ఇక్కడ రాయలేని విధంగా చనువుగా ఉంటున్నది. ముఖ్యంగా రిటైరైన ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత ఫించను పెంచింది. మరీ ముఖ్యంగా ఇ .పి.ఎస్ 95 రిటైరీలకు దశాబ్దంపైగా ఎదుగు బొదుకు లేని వెయ్యి రూపాయలఫించన్ను 7500,9000కుపెంచిందని ప్రధాని, ఆర్థిక మంత్రి ఫోటోలతో ఈ సోషల్ మీడియాలు ప్రతిరోజు ప్రసారం చేయడంవలన 7080 ఏళ్ళ పైబడిన ప్రభుత్వ దృష్టిలో ఈ పనికిరాని ఓట్లవిషయంలో మెజారీటి లేని కొన్ని లక్షల మంది ఐ.పి.ఎస్95 రిటైరీలు మీడియా రిపోర్టులు చూసి మురిసిపోయి ఆ తరువాత మోసపోయా మని చింతిస్తున్నారు. ప్రభుత్వానికి ఈ మోసపూరిత సమాచారం తెలుసున్నా ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తున్నది

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ప్రభుత్వం చొరవ చూపాలి

ఆంధ్రప్రదేశ్‌లోని ఎపిపియస్సి పోటీ పరీక్షల అభ్యర్థుల జీవితం అగమ్యగోచరంగా ఉంది. నోటిఫికేషన్లు వచ్చి రెండేళ్ల గడుస్తున్నా గ్రూప్1,గ్రూప్ 2పరిపాలన, న్యాయపరమైన కారణాల వల్ల నోటిఫికేషన్లు ఆటకెక్కాయి. ప్రభుత్వం చిత్తశుద్ధితో చిక్కుముడులు విప్పి ప్రక్రియ పూర్తి అయ్యేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

- జి.వి.సాయికుమార్ గుంత, పెనుగొలను

### వికలాంగులను నియమించాలి

ఇటీవలకాలంలో తెలంగాణ రాష్ట్రంలో12,700 గ్రామాలకు గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిఅయినాయి. త్వరలో ఎంపీటీసీ.జెడ్పిటిసి ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిగ్రామపంచాయతీలో ఒక వికలాంగుడిని నామినేటెడ్ చేయాలి. వికలాంగుల సమస్యలు. హక్కులు చట్టాలు. 2016 వికలాంగుల హక్కుల చట్టం వారిపై వివక్షత గురించి గ్రామ పంచాయతీల ద్వారా ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి తెలియజేయడంకోసంవికలాంగులకు సామాజిక న్యాయంలో భాగంగాప్రతిపంచాయతీలో ఒక వికలాంగుడిని నామినే టెడ్ చేసి ఎక్స్ అఫీషియల్ సభ్యుడిగా నియమించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### గ్రామీణ ఉపాధికి కొత్త దిశ

దేశ గ్రామీణ ఆర్థికవ్యవస్థకు కీలకమైన ఉపాధి హామీ కార్యక్రమంలో ఒక ముఖ్యమైన మలుపు చోటు చేసుకుంది. (వికసిత్ భారత్ – గ్రామీణ ఉపాధి, ఆజీవికా మిషన్) బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించడంతో ఇది చట్టబద్ధ రూపం దాల్చింది. ఈ కొత్తచట్టం ద్వారా గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి 125 రోజుల ఉపాధిహామీ కల్పించనున్నట్లుప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు అమలులో ఉన్న పథకాలతో పోలిస్తే ఇది ఒక కీలక మార్పుగా భావించవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కొరత, వలసలు, ఆదాయ అసమానతలు వంటి సమస్యలు ఎన్నాళ్లుగానో కొనసాగుతున్నాయి. ఈనేపథ్యంలో ఉపాధి హామీ రోజులను పెంచడం ద్వారా గ్రామీణ ప్రజలకు కొంత ఆర్థిక భరోసా కల్పించాలన్నదే ఈచట్టం ప్రధాన ఉద్దేశ్యం. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, నిరుద్యోగ యువతకు ఇది ఉపశమనంగా మారే అవకాశం ఉంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### డిజిటల్ ఆరోగ్య రికార్డులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన పౌరులందరికీ డిజిటల్ ఆరోగ్య రికార్డులను రూపొందించాలని తీసుకున్న నిర్ణయందేశం మొత్తానికి ఒక ఆదర్శప్రాయమైన నమూనాగా నిలుస్తుంది. ప్రస్తుత ఆరోగ్య రంగంలో చికిత్స అందించడంపైనే ఎక్కువ దృష్టి సారిస్తున్నాము, అయితే ఇలాంటి వ్యవస్థలద్వారా వ్యాధులు రాకుండా ముందుగానే అరికట్టే నివారణా ఆరోగ్య చట్రం వైపు మనం అడుగులు వేయవచ్చు. ఒకవేళ దేశంలోని అన్నిరాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న ఇటువంటి డిజిటల్ విధానాలను అవలంబిస్తే, భారతదేశ ఆరోగ్యరంగం ఒకసమగ్రమైన మార్పును చవిచూస్తుంది. ఈ జాతీయ స్థాయి ఆరోగ్య రికార్డుల వల్ల వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం సాధ్యమవుతుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బస్సు చార్జీలు తగ్గించాలి

జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్‌లో బస్సు చార్జీలు రెండు మూడు స్టాపులకు ఐదునుండి పదిరూపాయల చొప్పున పెంచింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీంతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం అవుతుంది. నెలకు అదనంగా ఐదు వందల రూపాయల పై చిలుకుపడే అవకాశం ఉంది. ఇప్పుడు ఉన్న చార్జీలలో యాభై శాతం పెంచారు. కావునా వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని పెంచిన చార్జీలు తగ్గించాలి.

- ఎం. సురేష్, నాగర్‌కర్నూల్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భారత్ దౌత్యవిధానానికి మెరుగులద్దిన '25'

***భారత్ విషయానికి వస్తే 2025 సంవత్సరం ఒక విధంగా జయప్రదంగానే నడిచిందని చెప్పవచ్చు. పహల్గాం లాంటి సంఘటనల నేపథ్యంలో మరొక్కసారి భారత్ విదేశాంగ విధానాన్ని జాగ్రత్తగా మల్చుకొని చైనా, రష్యా స్నేహాలను బలోపేతం చేసుకోగలిగింది. బంగ్లాదేశ్ వైఖరిలో మార్పు లేకపోయినా, నేపాల్ శ్రీలంక లాంటి దేశాలు క్రమక్రమంగా భారతదేశమే నమ్మదగ్గ దేశంగా భావించే స్థితికి చేరుకుంటున్నాయి. ఆర్థిక పురోభివృద్ధి ఇండియాను ప్రపంచ దేశాల్లో పైమెట్టు మీద 2025 సంవత్సరం ఉంచగలిగింది. జనాభాలో ప్రథమ స్థానంలో ఉండటంతో మానవ వనరులు కలిగిన బలమైనదేశంగా గుర్తించ బడటం ఒక విధంగా లాభదాయకంగా మారింది. ప్రధాని మోడీ అంతర్జాతీయస్థాయిలో ప్రధాన నాయకులలో ఒకరిగా గుర్తించబడే ఎత్తుకు ఎదగటం విశేషం. విదేశీ పర్యటనలు ఎన్నో చేసి భారత్ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయడానికి ప్రధాని చేస్తున్న కృషి అభినందించాలి. ఇలాంటి పరిస్థితులలో ఎప్పుడు ఉండే అంతర్గత వ్యవహారాల ప్రస్తావన పార్టీల విద్వేషాలు ఈవిశ్లేషణలో వేలెత్తిచూపటం తగదేమో!***



రావులపాటి సీతారాం రావు

రెండువేల ఇరవైఐదు డిసెంబరు నెల చివరకు వచ్చే సరికి ఈ యేడాది జరిగిన సంఘటనలు జ్ఞాపకం రాక తప్పదు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జనవరి నెలలో రెండవసారి అధ్యక్షుడిగా పదవి స్వీకరించిన తర్వాత గ్లోబల్ వ్యవస్థను దాదాపు చిన్నాభిన్నం చేసినంత పని చేశారు. మొదటి టర్మ్‌లో 45వ అధ్యక్షుడిగా (2017-2021) ఉన్నప్పుడు తెగింపు నిర్ణయాలూ, చర్యలూ పరిమితంగానే ఉండేవి. 47వ అధ్యక్షుడిగా రెండవసారి రిపబ్లిక్ పార్టీ నుంచి ఎన్నికయిన తర్వాతనే డోనాల్డ్ ట్రంప్ చరిత్ర గతినే మార్చేస్తానని అనేక దేశాల పరిస్థితులలో, రకరకాల ప్రయోగాలు చేసి వణుకు పుట్టించిన మాటవాస్తవం. టారిఫ్ విధానాలతో భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీశాడు. ప్రధానితో స్నేహాన్ని బలహీనపర్చుకున్నారు. మొదటిసారి ట్రంప్ ఎన్నికయినప్పుడు బిజినెస్ మాన్‌గా వ్యవహరించలేదు. రెండవసారి పక్కా బిజినెస్ మాన్‌గానే కాకుండా పక్కా లోకల్‌గా వ్యవహరించారు. బిజినెస్ మాన్‌గా చమురు గనుల మీద దృష్టిసారించారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల గొడవలలో పెద్ద మనిషిగా వ్యవహరిస్తానని నమ్మబలికి రెండు దేశాల నాయకుల మధ్యఉన్న అసలు గొడవ చమురు గనులే అని, అందులో లాభసాటి వ్యాపారం చేయాలని భావించడం వల్లనే సమస్యను తెగకుండా, పుతిన్, జెలెన్‌స్కీలతో ఆటఆడుకొని, సమస్యను యధాతథంగా ఉంచగలిగాడు. రష్యా, ఇదివరకటిలా బలమైన దేశం కాకపోవడంవల్ల ట్రంప్ ఆటలు హెచ్చుగా సాగాయి. పుతిన్ దేశాధ్యక్షుడిగా 2036 సంవత్సరం వరకూ ఉండేవిధంగా 2020 సంవత్సరంలో రాజ్యాంగం సవరించి ఆ వెసులుబాటును కల్పించుకున్నా పదవిని కాపాడుకోవటం కోసం ఎప్పుడు ఏది అవసరమో అది చేయడంలోనే నిమగ్నుడై ఉండటం పుతిన్ ప్రత్యేకత. భారత్ ప్రధానిమోడీతో మాత్రం స్నేహాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ కొనసాగిస్తూనే ఉండటం విశేషం. ఇజ్రాయిల్, పాలస్తీనల మధ్యగొడవులు కొనసాగుతూనే ఉన్నాయి. హమాస్, గాజా పేర్లు ఆ గొడవలు తెలిసిన వారికి చిరపరిచితమే. 2025లో సంఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. డోనాల్డ్ ట్రంప్ ఈదేశాల వ్యవహారాల్లో యధావిధిగా శల్య సారధ్యం చేయటం మానుకోలేదు. బంగ్లాదేశ్ పరిస్థితి షేక్‌హసీనా దేశం నుంచి నిష్క్రమించటంతో మరింత దిగజారింది. ఆర్మీ చేతుల్లోకి వెళ్లిన తర్వాత అక్కడ దేశాన్ని పాలిస్తున్న నాయకులు ఆటబొమ్మలుగా వ్యవహరిస్తున్నారు. భారత్‌కు కొత్త తలనొప్పి బంగ్లాదేశ్ అనిశ్చిత పరిస్థితివల్ల ఏర్పడింది. (2025లో) ఈ సమస్యకు అనుబంధంగా అఫ్ఘానిస్థాన్ వ్యవహారం కూడా చెప్పుకోవచ్చు. గుడ్డిలో మెల్లలా తాలిబన్లు పాలనలోకి వచ్చిన తర్వాత భారత్‌తోనే స్నేహ సంబంధాలు నెలకొల్పుకొనే పనిలో ఈ సంవత్సరం చివరిలో చేయసా



గారు. పాకిస్థాన్‌తో అనూహ్యంగా గొడవల్లోపడ్డారు. పాకిస్థాన్ చేతుల్లోంచి ఒకప్పటి తాలిబన్ ఉగ్రవాదులు జారిపోవటం 2025లో భారత్‌కు కలిసి వచ్చిన అంతర్జాతీయ వ్యవహారంగా చెప్పుకోవచ్చు. నేపాల్, శ్రీలంకలతో భారత్ విదేశాంగ విధానంలో మార్పులు అంతగా ప్రస్ఫుటంగా లేవు. కానీ ఇప్పటికీ సరిహద్దుల్లో ఉన్న ఈ దేశాలు భారత్‌తో పూర్తిగా ఇదివరకటి మాదిరి స్నేహాన్ని అవలంబించకపోవటం ఇబ్బందిగా విదేశాంగ విధానంలో కొనసాగుతూనే ఉన్నది. స్థూలంగా విశ్లేషిస్తే భారత్ పొరుగు దేశాలు నిరంతరం శాంతిని కోరుకొనే భారత్‌తో ఇబ్బందికరంగా స్నేహాన్ని కొనసాగించడానికి కారణం ఒక విధంగా పాకిస్థాన్, చైనా దేశాలే. రావణ కాష్టంలా కాశ్మీర్ సమస్య భారత్ పాకిస్థాన్‌ల మధ్య రగులుతూనే ఉన్నది. 2025సంవత్సరంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులను కాల్చివేయడంతో మరొకసారి సమస్య పరా కాష్టకు చేరుకుంది. భారత్ ప్రధాని మోడీ నేతృత్వంలో ఆ విషాన్ని, విషాదాన్ని దిగమింగుతూనే నిశ్శబ్దంగా ఆపరేషన్ సిందూర్ రూపంలో ఇండియా ఆర్మీ పాకిస్థాన్ ఉగ్రవాదంపై కోలుకోలేని విధంగా గట్టి దెబ్బతీసింది. దానితో అంతర్జాతీయస్థాయిలో భారత్ యుద్ధ చతురతతోపాటు, బలమైన నైపుణ్యంగల ఆర్మీగా పేరు తెచ్చుకుంది. పాకిస్థాన్‌కు సహాయపడాలని ప్రయత్నించిన చైనాకు తీవ్ర ఆశాభంగం కలిగింది. చైనా ఆయుధాలు, యుద్ధ విమానాలు కేవలం వాటి పనితనాన్ని 'రిహార్సల్స్'గా ఒక ప్రయోగం లాగానే ఉపయో గపడ్డాయి కానీ పాకిస్థాన్ గౌరవ ప్రతిష్టలు యుద్ధభూమిలో ఏమాత్రం కాపాడలేకపోయాయి. చైనా వాస్తవ పరిస్థితులను గమనించి, భారత్‌తో స్నేహసంబంధాలను మెరుగుపర్చుకొనే ప్రయత్నాలను2025 చివరి నెలలో మొదలుపెట్టి కొంతవరకు సానుకూలవైఖరితోనే భారత్‌తో వ్యవహరించటం ఒక శుభపరిణామంగా భావించక తప్పదు. రష్యా ఎప్పటిమాదిరే భారత్‌కు అనుకూలంగా తను వ్యక్తపరచ టంతో భారత్, చైనా, రష్యా, చైనాలో సమ్మిట్లు ఏర్పాటు చేసుకొని కలయికను దాదాపు ప్రకటించాయి. ఇది అంతర్జాతీయంగా ప్రస్తుతానికి ఒక నూతన పరిణామంగానే భావిం చవచ్చు. ఎంతవరకు ఈ స్నేహబంధం కొనసాగుతుందో తెలియదు. కానీ ప్రస్తుతానికి పాకిస్థాన్ తెంపరితనానికి ముకుతాడు వేసినట్లుగానే భావించాలి. ముఖ్యంగా 2025చివర్లో ఈ పరిణామంతో భారత్ ఆసియాలో ఒక బలమైన దేశంగా పరిగణనలోకి వచ్చింది. భారత్ విషయానికి వస్తే 2025సంవత్సరం ఒక విధంగా జయప్రదంగానే నడిచిందని చెప్పవచ్చు. పహల్గాం లాంటి సంఘటనల నేపథ్యంలో మరొక్కసారి భారత్ విదేశాంగ విధానాన్ని జాగ్రత్తగా మల్చుకొని చైనా, రష్యా స్నేహాలను బలోపేతం చేసుకోగలిగింది. బంగ్లాదేశ్ వైఖరిలో మార్పు లేకపోయినా, నేపాల్ శ్రీలంక లాంటి దేశాలు క్రమక్రమంగా భారతదేశమే నమ్మదగ్గ దేశంగా భావించే స్థితికి చేరుకుంటున్నాయి. ఆర్థిక పురోభివృద్ధి ఇండియాను ప్రపంచ దేశాల్లో పైమెట్టు మీద 2025 సంవత్సరం ఉంచగలిగింది. జనాభాలో ప్రథమ స్థానంలో ఉండటంతో మానవ వనరులు కలిగిన బలమైన దేశంగా గుర్తించ బడటం ఒక విధంగా లాభదాయకంగా మారింది. ప్రధాని మోడీ అంతర్జాతీయస్థాయిలో ప్రధాన నాయకులలో ఒకరిగా గుర్తించబడే ఎత్తుకుఎదగటం విశేషం. విదేశీ పర్యటనలెన్నో చేసి భారత్ కీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయడానికిప్రధాని చేస్తున్న కృషి అభినందించాలి. ఇలాంటి పరిస్థితులలో ఎప్పు డు ఉండే అంతర్గత వ్యవహారాల ప్రస్తావన పార్టీల విద్వేషాలు ఈ విశ్లేషణలో వేలెత్తిచూపటం తగదేమో! •

# వినియోగదారుల చట్టాల పట్ల అవగాహన అనివార్యం!

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచంలో నేడే జన్మించిన శిశువు నుంచి పండుముసలి వరకు ప్రతి ఒక్కరు వినియోగదారుడే. వినియోగదారుడే వ్యాపారానికి కేంద్ర బిందువు. నేటి డిజిటల్ యుగంలో ఈ వ్యాపారాలు పెరుగుతున్న వేళ వినియోగదారులు అప్రమత్తంగా ఉండవల్సిన అగత్యం ఏర్పడింది. ఒక వస్తువును కొన్నప్పుడు లేదా అమ్మినప్పుడు సరైన న్యాయం పొందడం కనీస అవసరం. 1960ల నుంచే వినియోగదారుల చైతన్య ఉద్యమాలు ప్రారంభం కావడం, దినదినం తీవ్ర రూపం దాల్చడం, వినియోగదారుల మండలి/ఫోరంలు ఏర్పడడం, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు రావడం గమనిస్తున్నాం. వినియోగదారులకు చట్టం కొన్ని నిర్దిష్టమైన హక్కులను కల్పించింది. సంరక్షణ హక్కు (రైట్ టు సేఫ్టీ), సమాచార హక్కు (రైట్ టు ఇన్ఫర్మేషన్), ఎంపిక హక్కు (రైట్ ఛూజ్), వివరణ పొందే హక్కు(రైట్ టు బి హర్డ్), ఫిర్యాదుల పరిష్కార హక్కు(రైట్ టు సీక్ రిడ్రెస్సల్), వినియోగదారుల విద్యాహక్కు(రైట్ టు కన్స్యూమర్ ఎడ్యుకేషన్) అనబడే ఆరు హక్కులను భారత వినియోగదారుల పరిరక్షణ చట్టం, 1986 కల్పించడం హర్షదాయకం. వినియోగదారులకు సంబంధించిన అతి ముఖ్యమైన ఈ చట్టం 24 డిసెంబర్ 1986న పార్లమెంట్ ద్వారా చేయబడిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా 24 డిసెంబర్‌న దేశవ్యాప్తంగా జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం (నేషనల్ కన్స్యూమర్ రైట్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం 2025 ఇతివృత్తంగా సుస్థిర జీవనశైలి వైపు అడుగులు (ఏ జెస్ట్ ట్రాన్సీషన్ టు సస్టేనబుల్ లైఫ్ స్టైల్స్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. వినియోగదారుల దోపిడీ, స్వార్థపరమైన వ్యాపారుల అనైతిక విక్రయ పద్ధతులు, వినియోగదారుల అభిరుచులను తమకు అనుకూలంగా మార్చుకోవడం, మోసపోయిన వినియోగదారులకు తిరిగి న్యాయం అందించడం, జరిగిన నష్టానికి/ అసౌకర్యానికి పరిహారం పొందడం, అనారోగ్యకర వ్యాపార పద్ధతులను అరికట్టడం, అవసరమైనప్పుడు వినియోగదారుల ఫోరం/మండలిని ఆశ్రయించడం లాంటి వెసులుబాట్లను వినియోగదారులకు చట్టం కల్పించడం ముదావహం. జాతీయ వినియోగదారుల హక్కులదినం వేదికగా పలు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు విద్యాలయాలు, పౌర సమాజంలో వినియోగదారుల హక్కుల పట్ల కార్యశాలలు /సెమినార్లు/ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. వినియోగదారుల హక్కులకు భంగం కలిగినప్పుడు మూడు అంచెల వ్యవస్థ కలిగిన పరిహార మార్గాలను చట్టం కల్పించింది. పరిహార విలువ ఒక కోటి రూపాయల లోపు ఉన్నప్పుడు జిల్లాస్థాయి వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్‌కు ఫిర్యాదు చేయడం, రూ: 1 నుంచి రూ: 10 కోట్ల వరకు రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్‌కు, రూ: 10 కోట్లు దాటితే జాతీయ వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్‌కు ఫిర్యాదులు చేసి ఉచితంగా న్యాయం పొందవచ్చు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, 1986 తర్వాత కొన్ని సవరణలతో మరో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, 2019ని తీసుకురావడంతో వినియోగదారుడికి న్యాయం జరగడానికి చట్టమే ఒక పదునైన ఆయుధంగా అందించడం జరిగింది. ఐరాస కూడా ప్రతి ఏటా మార్చి నెలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం పాటించుట కొనసాగుతున్న విషయం మనకు తెలుసు. ప్రతి పౌరుడు ఒక వినియోగదారుడిగా తమ హక్కులను తెలుసుకొని, మోసపోకుండా, న్యాయబద్ధమైన సేవలను పొందడానికి అవసరమైన కనీస వినియోగదారుల అవగాహనను కలిగి ఉండాలి. మనల్ని మనమే చట్టం ద్వారా రక్షణ పొందుతూ అనైతిక వ్యాపార పోకడలకు అడ్డుకట్ట వేయాలి. వినియోగదారుల చైతన్య ఉద్యమాల ద్వారా సామాన్య జనాలకు వినియోగదారుల హక్కుల గూర్చి అవగాహన కల్పించాలి. వినియోగదారుడిని మన చట్టాలు శక్తివంతం చేసాయని, వాటి నీడన సురక్షితంగా జీవనయానం సాగించాలని కోరుకుందాం. అడుగ డుగున అప్రమత్తతతో ఉందాం. నైతికత గీత దాటిన వ్యాపారవేత్తలకు లేదా కంపెనీలకు లేదా సేవలకు చట్ట తీవ్రతను పరిచయం చేద్దాం. •

# యువతలో నైపుణ్యం పెరిగితేనే 'వికసిత భారతం'

గోరంట్ల శివరామకృష్ణ

ఏ దేశానికైనా నైపుణ్యాలతో కూడిన యువత ప్రధాన బలం. ప్రపంచంలో అత్యధిక యువజనాభా గల దేశం మనదే. ప్రపంచ యువజనాభా 180కోట్లుగా ఉంటే..అందులో 28 శాతం వాటా మనదే. మరి మన యువతలో ఉండాల్సినంత ఉత్తేజం, ఉత్సాహం ఉన్నాయా?అంటే వెంటనే జవాబు వచ్చే పరిస్థితి లేదు. అటు ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలన్నింటిలోనూ ఇదే దుస్థితి. మరోవైపు, 21వ శతాబ్దపు ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రపంచ యువతను ఉమ్మడి లక్ష్యాల వైపు నడిపించగలిగితేనే ప్రపంచాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్థికవేత్తలు స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రతిదేశంలోనూ అక్కడి పరిస్థితులు, అవకాశాలు, పరిమితుల ప్రాతిపదికగా యువత కోసం ఒక నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను ఆయా ప్రభుత్వాలు రూపొందించుకోవాలని వారు సలహాఇస్తున్నారు. దేశీయ అవసరాలు తీర్చుకుంటూనే, ప్రపంచ అవసరాలకు తమ మానవవనరులను సిద్ధం చేసే రీతిలో ప్రభుత్వాలు ఈప్రణాళికను సిద్ధం చేయగలిగితే ఈ గ్లోబల్ యుగంలో ఉపాధి కొరతను అధిగమించటమేగాక ప్రపంచ అవసరాలు తీరుతాయనేది వారు సూత్రీకరిస్తున్నారు. ఇక మనదేశం విషయానికి వస్తే ఇనుప కండరాలు, ఉక్కునరాలు, వజ్ర సంకల్పమున్న యువతకు సరైన మార్గ నిర్దేశకత్వం లభిస్తే అద్భుతాలు సృష్టించొచ్చని నాటి వివేకానందుడి మొదలు నేటి వరకు పలువురు చెబుతునూ ఉన్నారు. ప్రశ్నను ఆయుధంగా మలచుకుని, తర్కంతో వినూత్న ఆవిష్కరణలు చేయగల సామర్థ్యం యువభారతానికి ఉందని నేటి భారత విజయాలు చెబుతున్నప్పటికీ.. కొన్ని అనివార్యతలు ఈ సానుకూల పరిణామానికి అడ్డుగోడలుగా నిలుస్తున్నాయి. ప్రపంచపు అతిపెద్ద జనశక్తిగా ఉన్న భారతదేశంలో పేదరికం కారణంగా నేటికీ అందరికీ విద్య అనేది నినాదంగా మిగిలిపోయింది. దేశంలో ప్రాథమిక విద్య మొదలు అన్ని స్థాయిలలో మూసధోరణిలోసాగుతున్న విద్యా వ్యవస్థలను సంస్కరించటంతోబాటు యువత భవిష్యత్‌కు దారులు పరిచే మన విశ్వవిద్యాలయాల్లోని బోధన, పరిశోధనా పరమైన వసతులను మెరుగుపరచాలని రెండు దశాబ్దాలుగా విద్యావేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గత పదేళ్లుగా ఈ దిశగా కొంత సానుకూల పరిణామాలు చోటు చేసుకుంటున్నా ఈ వ్యవస్థలు ఇంకా పూర్తిగా గాడిన పడలేదనేది కాదనలేని వాస్తవం. ప్రపంచ మార్కెట్లో బోలెడన్ని ఉపాధి అవకాశాలున్నప్పటికీ, వాటిని అందిపుచ్చుకోగల నైపుణ్యాలు మన యువతకు లేకపోవటంతో నేటికీ దేశంలో యువత ఉపాధి అనేది పెద్ద సమస్యగా మారింది. ఇంత పెద్ద దేశంలో కేవలం ఢిల్లీ, హర్యానాలలో మాత్రమే రాష్ట్ర స్థాయిలో స్కిల్ వర్సిటీలుండగా, ఇటీవలే తెలంగాణలోనూ అలాంటి ప్రయత్నం జరుగుతోంది. వాస్తవానికి ప్రతి రాష్ట్రానికి ఇలాంటి వర్సిటీ అవసరముందని విద్యావేత్తలు సూచిస్తున్నారు. భారత్‌లో 15-29ఏళ్ల మధ్య వయస్కులను యువతగా పరిగణిస్తుండగా, స్థూల దేశీయోత్పత్తిలో వీరి వాటా 34శాతంగా ఉంది. రాబోయే ఇరవయ్యేళ్ల కాలంలో యువ జనాభా విషయంలో మనదేశాన్ని మరే దేశమూ అందుకోలేదనే మాటలు ఒకవైపు సంతోషాన్ని, మరోవైపు



ఆందోళననూ కలిగిస్తున్నాయి. పనిచేయగల వయసులోఉన్న యువత పెద్ద సంఖ్యలో ఉండటం ఈసంతోషానికి కారణమైతే, వారికి ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన నైపుణ్య శిక్షణ అందటం లేదనే వాస్తవం ఆందోళనకు కారణమవుతోంది. దేశంలో డిగ్రీ చదివిన వారిలో 35.2శాతం, పీజీ పట్టా పుచ్చుకున్నవారిలో 36.2శాతం, సంప్రదాయ వృత్తి విద్యా కోర్సులను అభ్యసించినవారిలో 33 శాతం మంది నిరుద్యోగులుగా మిగిలిపోవటం లేదా తమ చదువుకు తగని చిన్నాచితకా కొలువులతో జీవితాలను నెట్టుకొస్తున్నారని జాతీయ గణాంకాలు చెబుతున్నాయి. ఇక పురుషులతో పోల్చితే యువతుల్లో నిరుద్యోగ సమస్య చాలా ఎక్కువగా ఉంది. దేశ జనాభాలో 48శాతం వాటా మహిళలదే అయినా కార్మిక శక్తిలో నేటికీ వారి భాగస్వామ్యం 20 శాతమే! మహిళలకు అనువైన ఉద్యోగాల కల్పనలోనూ మన ప్రభుత్వాల వైఫల్యం, పురుషాధిక్య భావజాలం, మెరుగైన పని వాతావరణం, ఇంటి నుంచి పని ప్రదేశాలకు తగిన రవాణా సదుపాయాలు లేకపోవటం, పిల్లలు, కుటుంబం బాధ్యతలు పూర్తిగా కుటుంబంలోని మహిళల మీదనే పడటం వంటి అనేక కారణాలు మనదేశంలో మహిళాశక్తికి సమానావకాశాలను దూరంచేస్తున్నాయి. ఏటా దాదాపు 1.1 కోట్ల దేశీయ యువత కొత్తగా ఉద్యోగాల వెతుకులాట మొదలు పెడుతుండగా, వారిలో సగం మంది తగిననైపుణ్యాలు లేవని జాతీయస్థాయి సర్వేలు చెబుతున్నాయి. మరోవైపు, తమ సంస్థలలో పనిచేయటానికి మెరుగైన మానవవనరులు దొరకటం లేదంటూ పలు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థలు వాపోతున్నాయి. తగిన నైపుణ్యాలను యువతకు అందిస్తూ ఈఅగాధాన్ని పూడ్చటమే ఇప్పుడు మనప్రభుత్వాల ముందున్న అతిపెద్ద సవాలు! మన దేశ కార్మికశక్తిలో 92 శాతానికిపైగా అసంఘటిత రంగంలో ఉండగా, 8శాతం మంది మాత్రమే సంఘటిత రంగంలో సేవలందిస్తున్నారు. ఈ రెండు వ్యవస్థల అవసరాలు పూర్తిగా భిన్నమైనవే అయినా, యువతకు నైపుణ్యాలను అందించి, వారిని నిలకడగలఉపాధి బాటపట్టించటం అవసరం. అలాగే దేశశ్రమశక్తిలో ప్రాంతాల వారీగానూ స్పష్టమైన అంతరాలు కనిపిస్తున్నాయి. మన దేశంలో బెంగాల్, కేరళ, కర్ణాటక, తమిళ నాడు, ఏపీలలో యువ జనాభా తగ్గుతుండగా, రాజస్థాన్, బీహార్, యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో యువ జనాభా ఎక్కువగా ఉంది. అయితే ఉత్తరాది యువత సాంకేతిక విద్యలేక సంప్రదాయ వృత్తులకే పరిమితం అవుతుండగా, దక్షిణాది యువత టెక్ నైపుణ్యాలను అందిపుచ్చుకుని విదేశీబాటపడుతున్నారు. ఈ లోపాన్ని సరిదిద్దితే కాస్త ఆలస్యంగానైనా ఈ అంతరాలను సరిచేయవచ్చు. దేశంలో 2022 నాటికి 40కోట్ల యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి, భిన్నరంగాల్లో వారిని తిరుగులేని మానవ వనరులుగా మలచే లక్ష్యంతో2015లో మోడీసర్కారు తెచ్చిన నైపుణ్య భారత్ కార్యక్రమం కొన్నిరంగాలకే పరిమితం కావటం, తర్వాత వచ్చిన కొవిడ్ విపత్తుమూలంగాకొంతమేర మాత్రమే విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని మరోసారి సంస్కరించి, మరింత సమగ్రంగా ఈకార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో విద్యాసంస్థలను విధిగా భాగస్వాములను చేస్తూ అమల్లోకి తీసుకురావాల్సిన అవసరముందని విద్యా వేత్తలు గట్టిగా సూచిస్తున్నారు. అలాగే, 2016లో ప్రారంభ మైన స్టార్టప్ ఇండియా మూలంగా, అత్యధిక సంఖ్యలో అంకుర సంస్థలున్న మూడో దేశంగా భారత్‌ను మార్చినా స్టార్టప్‌లకు కావలసిన సదుపాయాలు, అనువైన వాతావరణం దేశంలో నేటికీ ఏర్పడలేదు. మనదేశంలో 94శాతానికిపైగా స్టార్టప్‌లు నిధులు, తగిన మార్కెట్ సదుపాయాలు, లాజిస్టిక్ కొరత మూలంగా ఆరంభమైన ఏడాదిలోపే మూతబడుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు, విశేషప్రతిభ గల నిపుణులంతా మెరుగైన ఉపాధి, పరిశోధనపేరుతో దేశం విడిచి పోవటంవల్ల కూడా దేశం భారీగానష్టపోతోంది. ప్రభుత్వాలు మేలుకొని, యువత నైపుణ్యాల మీద దృష్టి సారించాలి. •

# వాయుకాలుష్యంతో ఢిల్లీ ఉక్కిరి బిక్కిరి

## ప్రమాదకర స్థాయికి చేరిన గాలి నాణ్యత, కాలుష్యానికి తోడు కమ్మేసిన పొగమంచు

న్యూఢిల్లీ, డిసెంబరు 23: ఓవైపు చలి తీవ్రత, మరోవైపు తీవ్ర కాలుష్యంతో ఢిల్లీ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నగరంలో గాలి నాణ్యత సూచిక మరోసారి ప్రమాదకరస్థాయిలో నమోదైంది. మంగళవారం ఉదయం 8:30 గంటల సమయంలో ఏక్యూఐ లెవెల్స్ 415గా నమోదయ్యాయి. కాలుష్యానికి తోడు నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో విజిబిలిటీ దారుణంగా పడిపోయింది. ఫలితంగా రోడ్డు, రైలు, విమాన సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ప్రకారం ఢిల్లీలోని దాదాపు 30 ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత తీవ్ర స్థాయిలో నమోదైంది. కొన్ని ఏరియాల్లో ఏక్యూఐ 450ని దాటింది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో ఏక్యూఐ లెవెల్స్ 466గా నమోదయ్యాయి. ఆ తర్వాత జహన్‌గిర్‌పురిలో 447, అశోక్ విహార్‌లో 444, ద్వారకా సెక్టార్ 8లో 440, ఐటీవోలో 436, ఛాందినీ చౌక్




ప్రాంతంలో 425, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వద్ద 417, అలీపూర్‌లో 408, బురారీ క్రాసింగ్ వద్ద 390, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు టెర్మినల్3 వద్ద 379, దిల్‌షద్ గార్డెన్‌లో 336, ఐఐటీ ఢిల్లీ ప్రాంతంలో 387, లోధి రోడ్డులో 368గా గాలి నాణ్యత సూచిక నమోదైంది. గురువారం వరకూ ఢిల్లీలో గాలి నాణ్యత విషపూరితంగా ఉంటుందని, రాబోయే ఆరు రోజుల్లో చాలా పేలవమైన, తీవ్ర స్థాయిల్లో నమోదవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాలుష్యానికి తోడు నగరాన్ని దట్టమైన పొగకమ్మేసింది. దీంతో దృశ్యమానం దారుణంగా పడిపోయింది. ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. పొగ మంచు విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఇవాళ ఉదయం ఢిల్లీకి రాకపోకలు సాగించే పది విమానాలు రద్దయ్యాయి. అందులో ఆరు అరైవల్స్ కాగా, నాలుగు డిపార్చర్స్ ఉన్నాయి. మరికొన్ని విమానాలు దారి మళ్లించగా, కొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం విమాన కార్యకలాపాలు సాధారణంగానే ఉన్నాయని తెలిపింది. అయితే, ప్రయాణికులు తమ ఫ్లైట్ స్టేటస్ కోసం విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించింది. పొగ మంచు రైలు సేవలకు కూడా తీవ్ర అంతరాయం కలిగిస్తోంది. విజిబిలిటీ తగ్గిపో వడంతో పలు రైళ్లుఆలస్యంగా నడుస్తున్నాయి. మరికొన్ని రద్దయ్యాయి.


దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



# భారత్-పాక్ అణు యుద్ధం ఆపిందినేనే..

## మరోసారి ట్రంప్ నోట ఆపరేషన్ సిందూర్

న్యూఢిల్లీ, డిసెంబరు, 23: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మళ్లీ మళ్లీ పాతపాటే పాడారు. ఇండియా, పాకిస్థాన్ మధ్య సంక్షోభాన్ని తానే పరిష్కరించినట్లు చెప్పారు. లక్షల సంఖ్యలో ప్రజల జీవితాలను కాపాడారని, పాక్ సర్కారు తనను మెచ్చుకున్నట్లు కూడా ఆయన తెలిపారు. భారత్, పాక్ మధ్య అణ్వాయుధ యుద్ధాన్ని నిలువరించామని, పాకిస్థాన్ అధినేత, ఫీల్డ్ మార్షల్‌తో పాటు ఆ దేశ ప్రధాని కూడా తన మధ్యవర్తిత్వాన్ని మెచ్చుకున్నట్లు చెప్పారు. ప్రెసిడెంట్ ట్రంప్ సుమారు కోటి మంది లేదా అంత కన్నా ఎక్కువ మంది ప్రాణాలు కాపాడినట్లు పాకిస్థాన్ ప్రశంసించినట్లు ఆయన పేర్కొన్నారు. ఫ్లోరిడాలోని మార్‌ఎలాగో ఎస్టేట్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. డిఫెన్స్ సెక్రటరీ ఈట్ హెగ్‌సేథ్, నేవీ మంత్రి జాన్ పెలాన్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మీకు తెలుసు కదా 8 విమానాలను కూల్చేశారని, ఆ యుద్ధం మళ్లీ ఉగ్రంగా మారే సమయంలో, ప్రెసిడెంట్ ట్రంప్ కోటి మంది ప్రాణాలను కాపాడారని అన్నారని, అన్ని యుద్ధాలను పరిష్కరించామని, కానీ ఒకే ఒక్క యుద్ధం పరిష్కరించలేదని, ఉక్రెయిన్‌రష్యా యుద్ధాన్ని తాను ఆపలేకపోయినట్లు ట్రంప్ తెలిపారు. పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7వ తేదీన ఆపరేషన్ సింధూర్ చేపట్టగా, ఇండియా పాక్ మధ్య సంధి కుదిరినట్లు మే 10వ తేదీన ట్రంప్ ప్రకటించారు. వాషింగ్టన్‌లో రాత్రంతా జరిగిన చర్చల తర్వాత పూర్తి స్థాయిలో కాల్పుల విరమణ కుదిరినట్లు ట్రంప్ తన సోషల్ మీడియాలో వెల్లడించారు. అయితే ఆ నాటి నుంచి ఇప్పటి వరకు కనీసం 60 కన్నా ఎక్కువ సార్లు ఇండియా, పాక్ యుద్ధాన్ని ఆపినట్లు ఆయన చెబుతూనే ఉన్నారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చెప్పారు. కానీ భారత ప్రభుత్వం మాత్రం మూడవ దేశ జోక్యాన్ని ఖండించింది. రెండు దేశాలు ఓ ఒప్పందం ప్రకారం సంయుక్తంగా మే 10వ తేదీన యుద్ధాన్ని ఆపేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.




# విడియోగేమ్స్ సృష్టికర్త విన్స్ జంపెల్లా మృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 23: కాల్ ఆఫ్ డ్యూటీ వీడియో గేమ్ సిరీస్ సృష్టికర్త విన్స్ జంపెల్లా మృతి చెందారు. వీడియో గేమ్ రంగంలో నిష్ణాతుడిగా ఆయనకు పేరుంది. ఆయన వయసు 55 ఏళ్లు. ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ అనే వీడియో గేమ్ కంపెనీ ఆయన స్థాపించారు. ఏ కారణం చేత ఆయన మరణించారో చెప్పలేదు. కాలిఫోర్నియాలో జరిగిన కారు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. 2010లో రెస్పాన్ ఎంటర్‌టైన్మెంట్ కంపెనీని జంపెల్లా స్థాపించారు. ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ కంపెనీకి ఇది అనుసంధానమైంది. వీడియో గేమ్ డెవలపర్ కంపెనీ ఇన్ఫినిటీ వార్డు కంపెనీలోనూ ఆయన చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా చేశారు. కాల్ ఆఫ్ డ్యూటీ సిరీస్‌ను ఆ కంపెనీయే డెవలప్ చేసింది. వీడియో గేమ్ పరిశ్రమలో జంపెల్లా ప్రభావం చాలా గాఢమైందని ఎలక్ట్రానిక్ ఆర్ట్స్ ప్రతినిధి ఓ ప్రకటనలో చెప్పారు.

# వేతనం ఆధారంగా హెచ్1బి: వీసా ఎంపికలో కీలక మార్పులు

వాషింగ్టన్, డిసెంబరు 23: విదేశీ ఉద్యోగులకు ఇచ్చే హెచ్ 1 బి వీసా ఎంపిక ప్రక్రియలో కీలక మార్పులకు అమెరికా సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఇప్పటికే ప్రతిపాదనలు రూపొందించగా వాటిపై తుది సమీక్ష మొదలైంది. నైపుణ్యం, వేతనాల ఆధారిత లాటరీ వ్యవస్థ కోసం రూపొందించిన నిబంధనలను ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ సమీక్షిస్తోంది. ఈ మేరకు ఇమిగ్రేషన్ సంస్థ ఫ్రాగోమెన్ నివేదికను ఉటంకిస్తూ కథనాలు వెల్లడయ్యాయి. ఫెడరల్ నిబంధనల మార్పుల ప్రక్రియలో ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ సమీక్షను చివరిదశగా




పరిగణిస్తారు. ఇక్కడ ఆమోదం పొందిన తర్వాత నిబంధనలు ఖరారు చేసి వాటి కాపీని త్వరలోనే విడుదల చేయనున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది నుంచే హెచ్1బి వీసాల జారీకి ఈ కొత్త నిబంధనలను అమలు చేయాలని అమెరికా సర్కార్ భావిస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన తేదీ వెలువడలేదు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించేలా అగ్రరాజ్యం ఈ కొత్త మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హెచ్‌బి వీసాల జారీకి కంప్యూటరైజ్డ్ లాటరీ విధానాన్ని అనుసరిస్తుండగా ఇకపై వెయిటెడ్ సెలక్షన్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీని ప్రకారం ఉద్యోగి వేతన స్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటివి చేయనున్నారు. అంటే ఇకపై అధిక వేతనం కలిగి ఉద్యోగులకు హెచ్1 బి వీసాలు ఎక్కువగా దక్కే అవకాశం ఉంది.



# ప్రియుడి మోజులో భర్తను ముక్కలు చేసిన భార్య

## బాగోతం బయటపడి కటకటాల వెనక్కి

చందౌసి,(యుపి) డిసెంబరు 23: సంచలనం సృష్టించిన బ్లైండ్ మర్డర్ కేసు మిస్టరీని ఉత్తర ప్రదేశ్ పోలీసులు ఛేదించారు. ప్రియుడితో కలిసి భర్తను కిరాతకంగా హత్య చేసిన భార్య ఆట కట్టించి కటకటాల వెనక్కి పంపారు. ఈ నెల 15న చందౌసి ప్రాంతంలోని ఒక ఈద్గా వెనుక నల్లటి బ్యాగులో కుళ్లిన స్థితిలో ఒక మనిషి మొండెం లభ్యమైంది. తల లేకపోవడంతో ఆ వ్యక్తి ఎవరో గుర్తు పట్టడం పోలీసులకు సవాలుగా మారింది. అయితే, ఆ మొండెం చేతిపై రాహుల్ అనే పేరు టాటూగా ఉండటాన్ని పోలీసులు గమనించారు. అదే ఈ కేసులో కీలకంగా మారింది. రాహుల్ అనే పేరుతో ఉన్న మిస్సింగ్ కేసులను ఆరా తీయగా రూబీ అనే మహిళ తన భర్త రాహుల్ కనిపించడం లేదని నవంబర్ 24న ఫిర్యాదు చేసినట్టు తేలింది. పోలీసులు ఆమెను పిలిపించి ఆ మొండెం పక్కన ఉన్న బట్టలను చూపించారు. కానీ ఆ కిలాడీ భార్య ఏమాత్రం తడబడకుండా ఇవి నా భర్తవి కావు అని చెప్పింది. అయితే ఆమె ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు ఆమె మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని తనిఖీ చేశారు. పోలీసులు రూబీ ఫోన్ గ్యాలరీని వెతుకుతుండగా ఒక ఫోటో కనిపించింది. అందులో తన భర్త రాహుల్ వేసుకున్న టీషర్ట్, ఆ బ్యాగులో దొరికిన టీషర్ట్ ఒకటేనని పోలీసులు నిర్ధారించుకున్నారు. ఆ ఫోటోను చూపించి గట్టిగా నిలదీయడంతో రూబీ అసలు విషయాన్ని ఒప్పుకుంది. రూబీకి గౌరవ్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉంది. నవంబర్ 17 అర్ధరాత్రి రూబీ తన ప్రియుడిని ఇంటికి పిలిపించుకుంది. అదే సమయంలో హఠాత్తుగా భర్త రాహుల్ రావడంతో వారిద్దరినీ అభ్యంతరకర స్థితిలో చూశాడు. గొడవ మొదలవడంతో రూబీ, గౌరవ్ కలిసి రాహుల్ తలపై బలంగా కొట్టి అక్కడికక్కడే చంపేశారు. నేరం బయటపడకుండా ఉండేందుకు మరుసటి రోజు కట్టర్ మెషీన్‌ను తెప్పించి రాహుల్ శరీరాన్ని ముక్కలుగా కోశారు. వాటిని ఒక బ్యాగులో పెట్టి 50 కిలోమీటర్ల దూరంలోని గంగా నదిలో పడేశారు. మొండాన్ని మరో బ్యాగులో పెట్టి ఊరి బయట పడేశారు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు వారం రోజుల తర్వాత స్వయంగా పోలీసుల వద్దకు వెళ్లి భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. పోలీసులు తాజాగా ఆ కట్టర్ మెషీన్‌ను స్వాధీనం చేసుకున్నారు. రూబీ, ఆమె ప్రియుడు గౌరవ్‌ను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. నదిలో పడేసిన మిగిలిన శరీర భాగాల కోసం గాలింపు కొనసాగుతోంది.




# ఉత్తర కొరియాలో అమెజాన్‌కు నో ఎంట్రీ

ప్యాంగ్యాంగ్ , డిసెంబరు 23: తన సంస్థలో ఉద్యోగాల కోసం ఉత్తరకొరియా పౌరుల నుంచి వచ్చిన దరఖాస్తులను ప్రముఖ ఇ కామర్స్ సంస్థ అమెజాన్ బ్లాక్ చేసింది. ఈ విషయాన్ని లింక్డిన్ పోస్ట్ ద్వారా అమెజాన్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ స్టీఫెన్ స్మిత్ వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా మరీ ముఖ్యంగా అమెరికాలో రిమోట్ ఐటి ఉద్యోగాలను పొందేందుకు నార్త్‌కొరియన్లు ప్రయత్నిస్తున్నారు. గత ఏడాది కాలంలో ఉత్తర కొరియా నుంచి తమ సంస్థకు వచ్చిన అప్లికేషన్లలో 30శాతం పెరుగుదల కనిపించిందని స్టీఫెన్ పేర్కొన్నారు. ఇలాంటివారు ల్యాప్‌టాప్ ఫార్మ్స్ పై ఆధారపడతారని స్మిత్ హెచ్చరించారు. దీనిలోఉద్యోగుల ఫోన్ నంబర్లు, విద్యార్హతలు వంటి వాస్తవ వివరాలు తెలుసుకోవడం కష్టమవుతుందన్నారు. ఈ సమస్య అమెజాన్ ఒక్కటే ఎదుర్కోవడం లేదు. ఇలాంటి మోసాలు కేవలం ఉద్యోగాలకే పరిమితం కావని, ఆర్థిక దోపిడీ, డేటా ఉల్లంఘనలకు దారి తీయొచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఆరిజోనాలో ల్యాప్‌టాప్ ఫార్మ్స్ నిర్వహిస్తూ ఉత్తరకొరియా ప్రభుత్వానికి 17 మిలియన్ డాలర్ల ఆదాయం సమకూరిందని అధికారులు దర్యాప్తులో గుర్తించారు. పేదరికంలో కొట్టుమిట్టాడుతోన్న కిమ్ జోంగ్ ఉన్ ప్రభుత్వం నిధుల కోసం తన పౌరులను ఇతర దేశాల్లో ఉద్యోగాల్లోకి చొప్పిస్తుంటుంది. వారి జీతం అణుకార్యక్రమాలకు మళ్లిస్తుం దన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రముఖ కంపెనీల్లో ఉత్తరకొరియా వాసులు, అమెరికా వారిలా నటిస్తూ ఉద్యోగాలు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి.

వీరు దొంగిలించిన తప్పుడు ఐడిలతో ఉద్యోగాలు సంపాదించినట్లు గుర్తించారు. ఐక్యరాజ్యసమితి ప్రకారం ఉత్తరకొరియా ఐటి వర్కర్స్ స్కామ్ రూపంలో 2018 నుంచి ఏటా ఆ దేశానికి 250 నుంచి 600 మిలియన్ డాలర్ల వరకు చేరుతున్నట్లు తేలింది. ముఖ్యంగా ఎఐ వినియోగంలోకి వచ్చాక ఉత్తరకొరియా వాసుల స్కామ్‌లు పెరిగిపోయినట్లు పేర్కొంది.

# 30 దేశాల దౌత్యవేత్తలకు ట్రంప్ రీకాల్

వాషింగ్టన్, డిసెంబరు 23: అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి బాధ్యతలుచేపట్టిన డొనాల్డ్‌ట్రంప్ తన అమెరికా ఫస్ట్, అమెరికన్‌ఫస్ట్ నినాదాన్ని నలుదిశలా వ్యాపింపచేస్తున్నారు. ఇందులో భాగంగానే తనకు విదేయులైనవారిని నియమించుకునేందుకు విదేశాంగశాఖను సైతం ఇపుడుప్రక్షాళనచేస్తున్నారు. సుమారు 30 దేశాల్లోని అమెరికా రాయబారులు, సీనియర్ దౌత్యాధికారులను వెనక్కి పిలిపించారు. వీరిలో ఎక్కువ శాతం ఆఫ్రికాలోని 13దేశాలు, ఆసియాలోని ఆరుదేశాలు, యూరోప్ నాలుగు, మధ్యప్రాచ్యంలో రెండుదేశాలు, దక్షిణ, మధ్య ఆసియాలో రెండుదేశాలు, పశ్చిమహేంప్‌షైర్‌లోని రెండుదేశాల్లోని దౌత్య అధికారులు ఉన్నారు. ఆఫ్రికాలో నైజీరియా, రువాండా, ఉగాండా, ఐవరీకోస్ట్, సెనెగల్ వంటివి ఉంటే ఆసియాలో ఫిలిప్పీన్స్, వియత్నాం, ఫిజి, లావోస్, మార్షల్ ఐలాండ్స్, పపువాన్యూగునియాలున్నాయి. యూరోప్‌లో ఆర్మేనియా, స్లోవేకియా, మాంటెనెగ్రో, ఉత్తర మెసిడోనియాలున్నాయి. ట్రంప్ అనుసరిస్తున్న ఈ విధానాన్ని అమెరికా విదేశీ సేవల సంఘం తీవ్రంగా విమర్శించింది. ఈ విధానం అత్యంత లోపభూయిష్టమని, అధికారుల నైతికతను దెబ్బ తీస్తుందనికూడా వాదించింది. కొందరు ప్రజా ప్రతినిధులు అయితే ఆందోళన కూడా వ్యక్తం చేసారు. కానీ ట్రంప్ మాత్రం విదేశాంగ విధానం, ఇతర ప్రపంచదేశాలసంబంధాలపరంగా తమ వారిని నియమించుకుంటేనే తనకు ప్రయోజనం అన్నట్లుగా తనదైన రీతిలో ముందుకు పోతున్నారు. కానీ విదేశాంగ నిపుణులు, మాజీ దౌత్యవేత్తలు మాత్రం అమెరికా దౌత్యవిధానాన్ని కూడా ట్రంప్ రాజకీయం చేస్తున్నారని, సంస్థాగత విద్రోహచర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికీ 80మందికిపైగా విదేశాంగశాఖలో ఖాళీలున్నాయని, ఇపుడు తొలగింపులు, మార్పులతో మరికొన్ని ఖాళీలు రావచ్చని చెపుతున్నారు.

# బంగ్లా హైకమిషన్ ఎదుట విహెచ్‌పి నిరసనలు






న్యూఢిల్లీ, డిసెంబరు 23: బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడు దీపు చంద్ర దాస్ హత్యకు నిరసనగా న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ ఎదుట నిరసనలు కొనసాగుతున్నాయి. గత వారం మైమెన్సింగ్ జిల్లాలో ఇస్లామిస్ట్ గుంపు దాడిలో దీపు దారుణంగా హత్యకు గురికావడం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేపింది. ఈ ఘటనను ఖండిస్తూ విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ), బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, దేవాలయాల ధ్వంసం తక్షణమే ఆపాలని వారు డిమాండ్ చేశారు. నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు హైకమిషన్ పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మూడు వరుసల బారికేడ్లు ఏర్పాటు చేసి, పోలీసు, పారా మిలిటరీ దళాలను మోహరించారు. అయినప్పటికీ కొంతమంది నిరసనకారులు బారికేడ్లను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీపు దాస్‌కు న్యాయం చేయాలంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈరోజు మనం గొంతెత్తకపోతే, రేపు ప్రతి ఒక్కరూ దీపాదాసే అవుతారు అంటూ ఒక నిరసనకారి చేసిన వ్యాఖ్య అక్కడి ఉద్రిక్తతను ప్రతిబింబించింది. ఈ నెల 19న బంగ్లాదేశ్ మైమెన్సింగ్‌లోని బలూకాలో 25 ఏళ్ల గార్మెంట్ ఫ్యాక్టరీ కార్మికుడు దీపు చంద్ర దాస్‌పై దైవదూషణ ఆరోపణలతో గుంపు దాడి చేసి, అతని మృతదేహాన్ని తగలబెట్టడం కలకలం రేపింది. ఈ ఘటనలో ఇప్పటివరకు కనీసం 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. భారత్‌లోని బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాలపై జరిగిన నిరసనలపై బంగ్లాదేశ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో భారత హైకమిషనర్‌ను పిలిపించి నిరసన తెలిపింది. దౌత్య కార్యాలయాలపై హింస, బెదిరింపులు అంతర్జాతీయ ప్రమాణాలకు విరుద్ధమని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ నెల 20న ఢిల్లీలో నిరసన, 22న సిలిగురిలోని బంగ్లాదేశ్ వీసా కేంద్రంపై జరిగిన విధ్వంసాన్ని ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతంకాకుండా చర్యలు తీసుకోవాలని భారత్‌ను కోరింది.

## భారత్ హైకమిషన్‌తో ఢాకా అధికారుల భేటీ

ఢాకా, డిసెంబరు 23: భారత్‌లో ఉన్న బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల భద్రతపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక దౌత్య చర్యకు దిగింది.

మంగళవారం బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను పిలిపించుకుంది. ఈ విషయాన్ని బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి ఆసద్ ఆలం సియాం ధృవీకరించారు. ఢిల్లీ, కోల్‌కతా సహా భారత్‌లోని పలు ప్రాంతాల్లో ఉన్న బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల చుట్టూ ఇటీవల ఏర్పడిన పరిస్థితులే ఈ సమావేశానికి కారణమని దౌత్య వర్గాలు వెల్లడించాయి. భారత్‌లో చోటుచేసుకున్న నిరసనలు, ఆందో ళనలు బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల భద్రతపై ప్రభావం చూపవచ్చన్న భయం వ్యక్తమవుతోంది. ఈ భేటీలో బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల భద్రతను కట్టుదిట్టంగా నిర్వహించాల్సిన అవసరాన్ని బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత్‌కు స్పష్టం చేసినట్లు సమాచారం. దౌత్య సిబ్బంది రక్షణతో పాటు కార్యాలయాల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది.

# సంక్షిప్తంగా..

## తమిళనాడు ప్రజలకు సంక్రాంతి ఆఫర్..



చెన్నై, డిసెంబరు 23: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తమిళనాడు సర్కారు ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి సంక్రాంతి కానుక ప్రకటించింది. ఎన్నికల ముంగిట వస్తున్న పండుగ కావడంతో ఈసారి పొంగల్ కానుక భిన్నంగా ఉండనుంది. పొంగల్ సందర్భంగా తమిళనాడులోని రేషన్ కార్డుదారులకు నగదు, నిత్యావసరాలతో పాటు ఓ ధోతి, చీర కూడా ఇవ్వనున్నట్లు పేర్కొంది. తమిళనాడు పొంగల్ గిఫ్ట్ పథకం 2026 లో భాగంగా అర్హులైన ప్రతీ కుటుంబానికి రూ.3 వేల నగదుతో పాటు గిఫ్ట్ హ్యాంపర్‌ను అందించనున్నట్లు తెలిపింది. జనవరి రెండవ వారంలో సీఎం ఎంకే స్టాలిన్ ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం. పంపిణీ ప్రక్రియను సులభతరం చేయడానికి జనవరి మొదటి వారంలో రేషన్ షాపు సిబ్బంది ఇంటింటికీ తిరిగి టోకెన్లు పంపిణీ చేస్తారు.

## నితీష్ సర్కారుపై శశిథరూర్ ప్రశంసలు




తిరువనంతపురం, డిసెంబరు 23: బీహార్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంపై శశి థరూర్ ప్రశంసలు కురిపించారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలపై నితీశ్ ప్రభుత్వం ఎక్కువగా దృష్టిపెట్టిందన్నారు. నేను ఇంతకు ముందు విన్న దానికంటే రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు చాలా మెరుగ్గా ఉన్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు. రోడ్లు మెరుగుపడ్డాయి. ప్రజలు అర్ధరాత్రి కూడా వీధుల్లోకి వస్తున్నారు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదు. శాంతి, భద్రతలు మెరుగుపడ్డాయి. విద్యుత్, నీటి సదుపాయాలు కూడా సరిగ్గా ఉన్నాయి అని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ థరూర్ వ్యాఖ్యానించారు. అదే సమయంలో నితీశ్ కుమార్ గురించి థరూర్‌ను ప్రశ్నించగా నన్ను ఇక్కడ రాజకీయాల్లోకి లాగొద్దు. ఇక్కడ జరిగిన అభివృద్ధి చూసి సంతోషంగా ఉంది అని సమాధానమిచ్చారు.

## దౌత్యం కాదు ఇపుడు శస్త్రచికిత్స అవసరం: అసోం సిఎం



గువాహతి, డిసెంబరు 23: బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న ఆందోళన, అశాంతిపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్రంగా స్పందించారు. ఆ దేశంతో దౌత్యానికి సమయం మించిపోయిందని, ఇక శస్త్రచికిత్స అవసరమని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆందోళన అంతా వ్యూహాత్మకంగా కీలకమైన 'చికెన్స్ నెక్' గురిం చేనని ఆయన అన్నారు. దౌత్యం, ఇతర మార్గాల ద్వారా 20 నుంచి 22 కిలోమీటర్ల భూభాగాన్ని భారత్ కాపాడుకోవాల్సి ఉందని వ్యాఖ్యానించారు. మందులు పని చేయనప్పుడు ఆపరేషన్ అవసర మవుతుందని అన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ గతంలో చైనా పర్యటన సందర్భంగా చికెన్స్ నెక్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారు.

# న్యాయం చేయాలంటూ మోడీని వేడుకొన్న ముంబయి అండర్‌వరల్డ్ డాన్ కుమార్తె



ముంబయి, డిసెంబరు 23:ముంబై అండర్ వరల్డ్ డాన్ హాజీ మస్తాన్ కుమార్తె హసీన్ మస్తాన్ మీర్జా తాను ఏళ్ల తరబడి లైంగిక హింసకు గురయ్యానని, తనకు న్యాయం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. తన మాజీ భర్త, ఆయన కుటుంబంపై తాను చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. డబ్బు, రాజకీయ అండ లేకపోవడం వల్ల తనకు న్యాయం జరగడంలేదని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకుంటేనే తనకు న్యాయం జరుగుతుందని అన్నారు. తన తండ్రి హాజీ మస్తాన్ ఎంతోమందికి సాయం చేశాడని, ఆయన చనిపోయాకే తనకు కష్టాలు మొదలయ్యాయని హసీన్ తెలిపారు. 12 ఏళ్ల వయసులోనే తనకు బలవంతంగా పెళ్లి చేశారని, 14 ఏళ్ల వయసులో తనకు అబార్షన్ అయిందని ఆమె చెప్పారు. తన తండ్రి చనిపోయాక ఆయన ఆస్తుల కోసం తనను వేధింపులకు గురిచేశారని మాజీ భర్త కుటుంబంపై ఆరోపణలు చేశారు. ఏళ్ల తరబడి లైంగిక హింసకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. హాజీ మస్తాన్ ఆస్తులన్నీ తమకే దక్కుతాయని తన మాజీ భర్త కుటుంబం ఆశించిందని చెప్పారు. అందుకోసమే తనపై అత్యాచారం చేశానని తన మాజీ భర్త చెప్పాడన్నారు. ఆస్తులు దక్కకపోవడంతో విడాకులు ఇచ్చి తనను నడిరోడ్డుపై వదిలేశారని, తన వద్ద డబ్బు ఏమీ లేదని హసీన్ వాపోయారు. మాజీ భర్త, ఆయన కుటుంబంపై 2013 నుంచి న్యాయపోరాటం చేస్తున్నానని హసీన్ చెప్పారు. డబ్బు లేకపోవడంతో తన కేసు ముందుకు సాగడం లేదన్నారు. పోలీసులుకూడా తనకు ఎలాంటి సాయం చేయలేదని విమర్శించారు. పోలీసులు ఈ కేసును పక్కన పడేయకుండా ఉండేందుకు, తనకు న్యాయం జరిగేందుకు ప్రధాని మోడీ సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్ననేతలు చాలామంది తనకు తెలుసని, అయితే రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం తనకు లేదని హసీన్ స్పష్టం చేశారు. ఉత్తరప్రదేశ్ లో యోగి ఆదిత్యనాథ్ బుల్డోజర్ జస్టిస్ పై హసీన్ పొగడ్తలు కురిపించారు. యోగి బుల్డోజర్లు ముంబైకి కూడా రావాలని ఆమె ఆకాంక్షించారు.

# భారత్ ఎన్నికల ప్రక్రియలో భారీ అవకతవకలు

## బెర్లిన్ సదస్సులో రాహుల్ గాంధీ



బెర్లిన్, డిసెంబరు 23: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ జర్మనీ పర్యటనలో మాట్లాడుతూ భారతీయ ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నట్లు చెప్పారు. ఓటరు జాబితా అంశంలో తీవ్ర సమస్యలు ఉన్నాయని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటిక్స్ ఈజ్ ద ఆర్ట్ ఆఫ్ లిజనింగ్ అన్న టాపిక్‌పై రాహుల్ గాంధీ ప్రసంగించారు. 2024లో హర్యానా, మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలను సమర్పించినా, ఎన్నికల సంఘం నుంచి తమకు సంతృప్తికరమైన సమాధానాలు రాలేదన్నారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో తమ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించిందని, కానీ హర్యానా, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ఎన్నికలు సజావుగా జరగలేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓటరు లిస్టుల్లో డూప్లికేట్ ఎంట్రీలు ఉన్నట్లు పేర్కొన్నారు. హర్యానా ఓటరు జాబితాలో ఓ విదేశీ వ్యక్తి పేరు అనేక సార్లు రిపీట్ అయినట్లు చెప్పారు. భారతీయ వ్యవస్థీకృత ఫ్రేమ్‌వర్క్‌ను క్రమంగా నిర్వీర్యం చేస్తున్నట్లు రాహుల్ ఆరోపించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ లాంటి సంస్థలతో ప్రతిపక్ష నేతలను టార్గెట్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతిపక్షాలకు సపోర్టు ఇస్తున్న వ్యాపారవేత్తలను వత్తిడికి గురి చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్న బీజేపీకి అండగా ఉన్నవారికి రక్షణ కల్పిస్తున్నారన్నారు. దీంతో దేశంలో అసమతుల్య రాజకీయ పరిస్థితులు నెలకొన్నట్లు చెప్పారు. అయిదు రోజుల పర్యటన కోసం రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు. తన పర్యటనలో రాహుల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు.

## మంగోలియా తీరంలో చైనా భారీగా క్షిపణుల మోహరింపు



ఉలాన్ బాటర్(మంగోలియా), డిసెంబరు 23: అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన కలిగించే స్థాయిలో చైనా తన అణ్వాయుధ సామర్థ్యాన్ని శరవేగంగా విస్తరిస్తోంది. మంగోలియా సరిహద్దుకు సమీపంలో కొత్తగా నిర్మించిన మూడు క్షిపణి క్షేత్రాలలో (సైలో ఫీల్డ్స్) 100కి పైగా ఘన ఇంధన ఆధారిత డీఎఫ్31 (దీనీ31) ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను చైనా మోహరించినట్లు అమెరికా రక్షణశాఖ కార్యాలయం పెంటగాన్ రూపొందించిన ఒక ముసాయిదా నివేదిక వెల్లడించింది. గతంలో ఈ సైలో క్షేత్రాలనిర్మాణం గురించి పెంటగాన్ ప్రస్తావించినప్పటికీ, వాటిలో క్షిపణులను లోడ్ చేశారన్న విష యాన్ని బయటపెట్టడం ఇదే తొలిసారి. పెంటగాన్ నివేదిక ప్రకారం, చైనా తన అణు ఆయుధాగారాన్ని ఇతర అణ్వస్త్ర దేశాల కంటే వేగంగా విస్తరిస్తోంది, ఆధునికీకరిస్తోంది. 2024 నాటికి చైనా వద్ద సుమారు 600 అణు వార్‌హెడ్‌లు ఉండగా, 2030 నాటికి ఆ సంఖ్య 1,000 దాటుతుందని అంచనా వేస్తున్నారు.

## ముంబయి-యుఎఇ మధ్య సముద్ర గర్భంలో హైస్పీడు రైలు



ముంబయి, డిసెంబరు 23: భారత్ యూఏఈ మధ్య ప్రయాణాన్ని సమూలంగా మార్చేసే ఒక భారీ ప్రాజెక్టుకు అడుగులు పడుతున్నాయి. ముంబై నుంచి దుబాయ్‌కి అరేబియా మహా సముద్రం అడుగున హైస్పీడ్ రైలును నడపాలనే ప్రతిపాదన ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కలగనుక నిజమైతే గంటకు 600 నుంచి 1,000కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ డీప్ బ్లూఎక్స్‌ప్రెస్ విమానం కంటే వేగంగా గమ్యస్థానానికి చేరుస్తుంది. ఈ ప్రాజెక్టులో అత్యంత ఆకర్షణీయమైన అంశం ఏమిటంటే సముద్ర మట్టానికి 200 మీటర్ల లోతులో ఉండే ఈ టన్నెల్‌కు పనోరమిక్ కిటికీలను ఏర్పాటు చేయనున్నారు.

# వినియోగంలోకి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విద్యుత్ సాంకేతికత!

## నిల్వ చేసే విద్యుత్ ద్వారా రూ.910 కోట్లు ఆదా!

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విద్యుత్ సాంకేతికత వినియోగంలోకి రానున్నట్లు ఇంధనశాఖ వెల్లడించింది 2,000 మెగావాట్ అవర్ (1000 మెగావాట్ల సామర్థం ఉన్న యూనిట్ల ద్వారా ఉదయం, సాయంత్రం రెండు గంటల చొప్పున విద్యుత్ నిల్వ) బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఇంధన శాఖ టెండర్లు ఖరారు చేసింది. మెగావాట్‌కు నెలకు సగటున రూ.1,58,575 చొప్పున అతి తక్కువ రేటును గుత్తేదారులు కోట్ చేశారు. రాష్ట్రంలో ఏడు ప్రాంతాల్లో వీటి ఏర్పాటుకు ఆ శాఖ ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా నిల్వ చేసిన విద్యుత్ 12 ఏళ్ల పాటు అందుబాటులో ఉంటుంది. దీనివల్ల పీక్ డిమాండ్ సమయంలో యూనిట్ విద్యుత్ రూ.4.38కే లభిస్తుంది. సుమారుగా ఏడాది కాలంలో ఇవి అందుబాటులోకి రావచ్చని అంచనా.! రాష్ట్రంలో ఏర్పాటు చేసే ప్రాజెక్టుల ద్వారా 12 ఏళ్ల పాటు సేవలు అందుతాయని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. వీటి ద్వారా 95 శాతం విద్యుత్ నిల్వ సామర్థం అందుబాటులో ఉంటుందని అంచనా వేస్తున్నారు. యూనిట్ విద్యుత్ నిల్వకు సగటున రూ. 1.68 చొప్పున ఖర్చు అవుతుందని అధికారులు లెక్కలు తేల్చారు. నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ నిర్వహించే బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా యూనిట్ విద్యుత్ నిల్వకు రూ. 2.15 చొప్పున ఖర్చు అవుతోందని నిపుణులు వివరిస్తున్నారు. ఈ లెక్కన రాష్ట్రంలో ఏర్పాటు చేసే 1,000 మెగావాట్ల ప్రాజెక్టులో నిల్వ చేసే విద్యుత్ ద్వారా రూ.910 కోట్లు ఆదా అవుతుందని అధికారులు లెక్కలు వేశారు. పీక్ డిమాండ్ సమయంలో ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో రూ.10 చొప్పున డిస్కంలు కొంటున్నాయి. దీనివల్ల కొనుగోలు వ్యయం పెరిగి వినియోగదారులపై ట్రూఅప్ భారం పడుతోంది. బ్యాటరీ ప్రాజెక్టుల ఏర్పాటుతో విద్యుత్ కొనుగోలు వ్యయం భారీగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ఉదయం పీక్ డిమాండ్ సమయంలో రెండు గంటలు, సాయంత్రం పీక్ డిమాండ్ వేళల్లో రెండు గంటల చొప్పున బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్ వినియోగించుకోవాలని అధికారులు భావిస్తున్నారు. పీక్ డిమాండ్ సమయంలో యూనిట్ విద్యుత్ రూ.4.38 ధరకు అందుబాటులోకి వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులకు యూనిట్‌కు చెల్లించే స్థిర ఛార్జీలు రూ.1.68, యూనిట్ విద్యుత్ కొనుగోలుకు రూ.2.70 చొప్పున (మైలవరం సౌర ప్రాజెక్టు ద్వారా యూనిట్ రూ.2.70 చొప్పున అందుతుంది) డిస్కంలు చెల్లిస్తాయి. రాష్ట్ర విద్యుత్ రంగంలో కొత్త సాంకేతికత అందుబాటులోకి రానుంది. ఇప్పటివరకు సౌర, పవన, పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టులు మాత్రమే ఉండగా ఇకపై బ్యాటరీ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టులూ ఏర్పాటు కానున్నాయి. ఏపీలో వెయ్యి మెగావాట్ల నిల్వ సామర్థంతో వాటిని నెలకొల్పేందుకు కేంద్రం అనుమతించింది. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నాలుగుచోట్ల ఆయా ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు.



ఐఅండ్‌పీఆర్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో ప్రసంగిస్తున్న సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత

# సమాచార శాఖ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ రెండవ అంతస్థులో గల సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని సెమీ క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయం తెలిపారు. ఉద్యోగులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం వంటి విలువలను క్రిస్మస్ సందేశం ప్రతి ఒక్కరికీ గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగుల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం మరింత బలపడేలా ఇటువంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు. జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్రిస్మస్ అంటేనే శాంతి, సమాధానాలకు నిదర్శనం అని అన్నారు. ప్రపంచ ఐకమత్యానికి క్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. క్రిస్మస్ పండుగ అంటేనే ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో శాఖ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని క్రిస్మస్ సందేశాలు, శుభాకాంక్షలు పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజు గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి. రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, తిరుపాలయ్య, ఎస్ వీ మోహనరావు, ఏవో పి. సుదర్శనరావు, జేఈవో నాగరాజు, పీఆర్వోలు, సూపరిండెంట్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజంపేట జిల్లా కేంద్రం కోసం జాతీయ రహదారి దిగ్బంధం

### ఉద్రిక్తంగా రాజంపేట, రైల్వే కోడూరులో జెసి సిద్ధం




రాజంపేట బంద్‌లో కడప రేణిగుంట జాతీయ రహదారిపై బైఠాయించిన జెఎసి నేతలు

**రాజంపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త** రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి కడప రాజంపేట, రైల్వే కోడూరు, నందలూరు లో జరిగిన బంద్ ఉధృతంగా మారింది. రాజంపేటలో జాతీయ రహదారిని జేఏసీ నేతలు దిగ్బంధం చేశారు. జాతీయ రహదారిపై బైఠాయించి రాకపోకలు అడ్డుకున్నారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఉద్యమకారులకు నచ్చ చెప్పారు. రెండు గంటల తర్వాత రహదారిపై రాకపోకలు సాధ్యమయ్యాయి. రైల్వే కోడూరులో కడప రేణిగుంట జాతీయ రహదారి పై ఉద్యమకారులు టైర్లు కాల్చివేసి ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం రాజంపేట, రైల్వే కోడూరు, నందలూరులో ప్రజలు బంద్ పాటించారు. ప్రజలు స్వచ్ఛతంగా సహకరించారు. వ్యాపారులు దుకాణాలు మూసివేసి ఉద్యమంలో పాల్గొన్నారు. తెల్లవారుజామున జేఏఎస్ నేతలు ఆర్టీసీ బస్టాండ్ వద్దకు వెళ్లి గేట్ ముందు బైఠాయించారు. బస్సులు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. మరోవైపు రాజంపేట నియోజక వర్గ జనసేన నేత ఎల్లటూరి శ్రీనివాసరాజు, టిడిపి, బిజెపి, సిపిఐ ,సిపిఎం నేతలు బందులో పాల్గొన్నారు. ఆర్యవైశ్యులు బంద్ సందర్భంగా ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని వినతిపత్రం అందజేశారు. మహిళలు ఉద్యమంలో మేము సైతం అంటూ రాజంపేట పాత బస్టాండ్ లో గొబ్బియలు పాడుతూ రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షలో మహిళలు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా జేఏసీనేతలు మాట్లాడుతూ ఇకనైనా కూటమి ప్రభుత్వం స్పందించి రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల మనోభావాలు గుర్తించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరారు. రాజంపేట బంద్ లో జెఎసి నేతలు టి లక్ష్మీ మ్నారాయణ ,పూల భాస్కర్, ఎల్లటూరి శ్రీనివాసరాజు, పట్టుపోగుల ఆదినారాయణ, గీతాంజలి వెంకటరమణ, మహిళా నేతలు శ్రీలత ,వాణి వర్మ, రైల్వేకోడూరులో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి తాతంశెట్టి శెట్టి నాగేంద్ర , హేమరాజు, రమేష్,పటాన్ మోలా ,డాక్టర్ సయ్యద్, ప్రజా

# చర్మవ్యాధులతో ఇబ్బంది పడుతున్న వైసిపి నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కాం కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చర్మ సంబందిత వ్యాధితో ఇబ్బంది పడుతున్నారు .ప్రస్తుతం ఆయన విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. జైల్లో ఉన్న ఆయన చర్మవ్యాధిలతో పాటు పలు ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు.ఇదే విషయాన్ని జైలు అధికారులకు ఆయన తెలియజేశారు. దీంతో, ఈ విషయాన్ని జైలు అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాల మేరకు చెవిరెడ్డిని జైలు సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆయనకు వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం మళ్లీ జైలుకు తరలించారు. ప్రస్తుతం చెవిరెడ్డి ఆరోగ్యం బాగుందని అధికారులు వెల్లడించారు. మరోవైపు, గత నెల కూడా వైద్య పరీక్షల నిమిత్తం చెవిరెడ్డిని ఆసుపత్రికి తీసకెళ్లారు. వెరికోస్ వెయిన్స్ తో బాధపడుతున్న ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు.

# భక్తులే భగవంతులు : వారి సేవతోనే మంచి పేరు

### ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్

### ఆకస్మిక పరిశీలనలు: అధికారులతో సమావేశం




ఆలయంలో ఏర్పాటు చేస్తున్న కొత్త కౌంటర్లను తనిఖీ చేస్తున్న ప్రిన్సిపల్ కార్యదర్శి, వివరాలను అందిస్తున్న ఇఒ శ్రీనివాసులురెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 23 ప్రభాతవార్త** ఆలయాలకు వచ్చే భక్తులు భగవత్ స్వరూపులు. వారి సేవతోనే పని చేసే సిబ్బందికి పాలకులకు, ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని దేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శించారు. ఇక్కడ అమలు జరుగుతున్న ఆన్‌లైన్ సేవలకు సంబంధించి వాకబు చేసారు. ఆలయంలో మొదటి విడత రూ.1.4కోట్లతో ఏర్పాటు చేస్తున్న కౌంటర్లను అలాగే ప్రస్తుతం నిర్వహిస్తున్న కౌంటర్లను పరిశీలించారు. ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఇక్కడ దర్శనాలకు సంబంధించి భక్తులతో మమేకమయ్యారు. అంతేకాక ప్రస్తుతం అన్ని సేవలు,పూజలు, అభిషేకాలకు సంబంధించి ఆన్‌లైన్ లో పొందు పరుస్తున్నాము కాబట్టి ఆ సమాచారాన్ని భక్తులకు అందు బాటులో ఉండేటట్లు చూడాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే ఒకటవ, ండవ గోపురాల మధ్య ఏర్పాటు చేస్తున్న 8కౌంటర్లను అలాగే ఇక్కడే నిర్వహిస్తున్న సాంస్కృతిక వేదికను ఆకస్మికంగా తనిఖీ చేసి ఇన్‌చార్జి ఇఒ శ్రీనివాసులురెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధికారు లతో సమీక్షా సమావేశం రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ వచ్చిన ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్ ఆలయంలో పలు పరిశీలనలు జరిపిన ఆయన ఆలయంలోని అర్చకులు,అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసారు. పది అంశాలకు సంబంధించి ఒక్కొక్కటిగా ఆయన సమీక్షించారు. ముఖ్యంగా భక్తుల సదుపాయాలపై ఆయన దృష్టి కేంద్రీకరించారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య గతంలో ఎలా ఉంది? ప్రస్తుతం ఎలా? ఉంది. దీనికి తగ్గట్లు ఇక్కడ ఏర్పాట్లు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. రోజు రోజుకు ఆలయాలకు భక్తుల సంఖ్యవిపరీతంగా పెరుగుతుంది కాబట్టి అందుకు తగ్గట్లు ఏర్పాట్లు ఉండాలన్నారు. వచ్చిన భక్తులు మరీ మరీ రావాలని కోరుకోవాలి తప్ప ఎందుకొచ్చామా?అని బాధ పడకూడదన్నారు. ఇందుకు సిబ్బంది భక్తులను భగవంతులుగా భావించాలి సేవలందించాలి. వచ్చిన భక్తులు సత్వరంగా సుదర్శనం చేసుకోవాలి. సాధారణంగా ఆలయాల్లో దళారుల బాధ ఎక్కువ ఉన్నట్లు విమర్శలున్నాయి? ఈ విమర్శలనురాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులను గౌరవంగా స్వాగతించాలి వారితో అలాగే మెలగాలని ప్రిన్సిపల్ కార్యదర్శి సూచించారు. ఇక భక్తులకు అందించే నిత్యాన్న ప్రసాదం, అలాగే విక్రయించే ప్రసాదాలకు సంబంధించి తయారు చేసే భోజనాలు, ప్రసాదాలకు ఉపయోగించే సరకులు నాణ్యమైనవిగా ఉండాలని సూచించారు.

నాణ్యతలో రాజీ పడవద్దని ఆయన సూచించారు. ఇక భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండకుండా సత్వర దర్శనానికి అవకాశం కల్పించాలని సూచించారు. భక్తులకు ఇబ్బంది కల్గినపుడు అధికారులు వవెంటనే స్పందించాలని మరో సారి అలాంటి విమర్శలు,ఆరోపణలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు బస సదుపాయాలకు సంబంధించి సమీక్షించారు.

# లోకేష్ గుప్పిట్లో బందీగా హోంశాఖ

### రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియాపై సిబిఐతో విచారణ జరిపించాలి : రామచంద్ర యాదవ్ డిమాండ్

**పుంగనూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త** రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీ ణించాయని, మహిళలు, చిన్నపిల్లలపై దాడులు, అరాచకాలు నిత్యకృత్యమయ్యాయని భారత చైతన్య యువజన పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం ఆయన చిత్తూరు జిల్లా పుంగనూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యం వల్లే ప్రజలు మార్పు కోరుకున్నారని, అయితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. గత 20 నెలలుగా రాష్ట్రంలో ప్రతిరోజూ మహిళలు, చిన్నారులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, తీసుకున్న చర్యలు శూన్యమని అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన పుంగనూరులో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంతగా దిగజారాయో చెప్పడానికి తన కుటుంబానికి ఎదురైన ఘటనే ప్రత్యక్ష సాక్ష్యమని బోడె రామచంద్ర యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తున్న తన కుమార్తె, ఆమె స్నేహితురాళ్లు ప్రయాణిస్తున్న కారును ఒక ఆకతాయి సుమారు పది కిలోమీటర్లు వెంబడించి, పుంగనూరు సమీపంలో అడ్డగించి, అయ్యప్ప మాలలో ఉన్న డ్రైవర్‌ను దుర్భాషలాడుతూ ఆడపిల్లలను భయభ్రాంతులకు గురిచేశాడని తెలిపారు. దీనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే, నిందితుడిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు, అలా చేయకపోగా బాధితులైన తన సిబ్బందిని, డ్రైవర్‌ను రాత్రంతా పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా నిర్బంధించి, మరుసటి రోజు కూడా డీఎస్పీ ఆఫీసులో గంటల తరబడి వేధించారని మండిపడ్డారు.

ఒక చిన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ పరిష్కరించగల సమస్యను జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షి ంచడం వెనుక ఉన్న రాజకీయ కుట్ర ఏమిటని ప్రశ్నించారు.

# కొబ్బరి రైతుల ఆదాయాన్ని పెంచుతాం

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,డిసెంబరు 23,ప్రభాతవార్త :** కొబ్బరి ద్వారా విలువ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మూడు ఎకరాల్లో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్,ఐదు ఎకరాల్లో ఇంక్యూబేషన్ సెంటర్‌తోపాటు రైతు ఉత్పత్తి సంస్థలను ప్రోత్సహించడం ద్వారా కొబ్బరి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన,ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలోని మంత్రి కార్యాలయం నుంచి కొబ్బరి పరిశ్రమ అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన రాజోలు నియోజకవర్గంలోని తూర్పుపాలెం,అమలాపురం నియోజకవర్గం మామిడికుదురు మండలం పెదపట్నం లంక ఉప్పలగుప్తంలో ఈ పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రాజోలు నియోజకవర్గంలో కొబ్బరి సాగు విస్తీర్ణం 25వేల ఎకరాల్లో ఉందని,వార్షిక ఉత్పత్తి 30నుంచి 40కోట్ల కొబ్బరికాయలు ఉంటుందన్నారు. ప్రస్తుతం రైతులు కొబ్బరి కాయల తొక్కలు తీసి,ఎండుకొబ్బరి కాయలను తమిళనాడు,కేరళ,కర్ణాటక రాష్ట్రాల మార్కెట్లకు పంపుతున్నారని,అక్కడే ప్రాసెసింగ్ చేసే విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేస్తున్నారన్నారు.

# పరశురామేశ్వరాలయంలో ఆరుద్ర వస్త్ర సేవ

### చైర్మన్ బత్తల గిరినాయుడు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గుడిమల్లంలో వెలసిన అనందవల్ల పరశురామేశ్వరాలయంలో కొత్త సేవకు శ్రీకారం చుట్టినట్లు ఆలయ చైర్మెన్ బత్తల గిరినాయుడు మంగళవారం తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ తమ కమిటి జనవరి 3న జరిగే 'ఆరుద్ర'సందర్భంగా 'వస్త్ర సేవను ప్రవేశ పెట్టినట్లు వివరించారు. ఈ సేవలో పాల్గొనే భక్తులు కుటుంబంతో పాల్గొనవచ్చునన్నారు. ఈ సేవలో పాల్గొనే భక్తులు స్వామి వారికి 9కి 5 పట్టు పంచెలు ఆరుఅడుగుల పూల మాల పూజా సామగ్రితోపాటు ఆలయానికి రూ.5వేలు రుసుము చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

# భక్తులందరికీ సంతృప్తికర దర్శనం

### - ఆన్‌లైన్ సేవలు విస్తృత పరచాలి - వైదిక కార్యక్రమాలు శాస్త్రసోక్తంగా నిర్వహించాలి - దేవాదాయ, ధర్మాదాయశాఖ ముఖ్య కార్యదర్శి హరి జవహర్‌లాల్



సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్య కార్యదర్శి హరిజవహర్‌లాల్

**కాణిపాకం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులందరికి సంతృప్తికర దర్శనం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ ముఖ్య కార్యదర్శి హరి జవహర్‌లాల్ ఆలయ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన కాణిపాకం దేవస్థానంలో పర్యటించారు. ఈసందర్భంగా స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె. పెంచల కిషోర్,ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈమేరకు ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులందరికి సంతృప్తికర దర్శనం కల్పించాలని సూచించారు. అలాగే భక్తుల పట్ల ఆలయ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు.అలాగే భక్తుల సౌకర్యార్థం అమలు చేస్తున్న ఆన్‌లైన్ సేవలను దేవస్థానంలో విస్తృత పరచాలని, పేపర్ లెస్ ఈఆఫీస్‌ను నిర్వహించాలని సూచించారు. అలాగే దేవస్థానంలో అర్హులైన అర్చకులకు ప్రమోషన్‌లు కల్పించాలని ఆలయ అధికారులను హరిజవహర్‌లాల్ ఆదేశించారు. ముఖ్యంగా ఆలయంలో ప్రతి రోజూ స్వామివారికి జరిగే నిత్య కైంకర్యాలు, వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించాలని ఆలయ అర్చకులు, వేదపండితులకు సూచించారు. అలాగే దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధ కార్యక్రమాలపై ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈసమావేశంలో ఆలయ ఈఈ వెంకట నారాయణ, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, జిల్లా అసిస్టెంట్ కమీషనర్ చిట్టెమ్మ, ఏఈఓలు రవీంద్రబాబు, ప్రసాద్ ధనపాల్, ధనుంజయ, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానాచార్యులు పణిస్వామి, అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.




# మమ్మల్ని నెల్లూరు జిల్లాలోనే ఉంచండి

### కలువాయి సేవ్ ఉద్యమకారులు

**కలువాయి (నెల్లూరు), డిసెంబర్ 23, ప్రభాతవార్త :** కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించే దిశగా ప్రభుత్వ పెద్దలు ,అధికారులు, కలువాయి మండల వాసుల మొర ఆలకించాలని కలువాయి సేవ్ ఉద్యమకారులు వెల్లడించారు. ఆత్మకూరు డివిజన్‌లో ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లా గూడూరు డివిజన్ పరిధిలోకి మార్చేందుకు ప్రభుత్వం నుండి విడుదలైన గెజిట్‌ను మండల ప్రజలు వ్యతిరేఖిస్తు 25 రోజుల నుండి నిరసనలు,నినాదాలతో హోరెత్తించారు. అదే విధంగా మంగళవారం 15 వ రోజుకు రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తు ప్రజలు పాల్గొన్నారు. ప్రజా ప్రతినిదులను కలిసిన జెఏసి నేతలు జిల్లాలోని ప్రజా ప్రతినిదులను కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగే విధంగా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతు మంగళవారం జెఏసి ఆద్వర్యంలో కూటమి నాయకులతో కలిసి వారికి వినతి పత్రాలు అందజేశారు.

# పోలీసులకు రోడ్ సేఫ్టీ మొబైల్ వాహనాలు, బ్రీత్ అనలైజర్ల పంపిణీ




**రేణిగుంట డిసెంబర్ 23 ప్రభాతవార్త.** రేణిగుంట విమానాశ్రయ ప్రాంగణంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని ప్రసాద్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తిరుపతి జిల్లా పోలీసులకు మంగళవారం 25 రోడ్ సేఫ్టీ మొబైల్ వాహనాలు,36 అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల బ్రీత్ ఎనరైజర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదన్నారు. అందుకోసం వివిధ రకాల ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. గత ఏడాది జిల్లాలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయని తెలిపారు. 1300 మంది క్షతగాత్రులు అయ్యారని 500 మంది పైగా ప్రాణాలు కోల్పోయినట్టు వెల్లడించారు. ప్రమాదాలపై అధ్యయనం జరిగిందన్నారు. రాంగ్ రూట్లో ప్రయాణించడం, హెల్మెట్లు లేకుండా ద్విచక్ర వాహనాలు ,మద్యం సేవించి ,అత్యధికమైన వేగంతో వాహనాలు నడపడం, రాత్రి సమయంలో నిద్ర లేకుండా డ్రైవింగ్ చేయడం కారణాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం పోలీసు, ట్రాన్స్పోర్ట్ శాఖ ద్వారా అనేక భద్రత ప్రమాణాలను అమలు పరుస్తున్నదన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పకుండా స్వీయ భద్రతను పాటించాలన్నారు.

# సంస్కృత వర్సిటీలో భారతీయ విజ్ఞాన సమ్మేళనం




**తిరుపతి విద్య,డిసెంబర్ 23 ప్రభాత వార్త :** సమగ్రవికాసానికి భారతీయ చింతన అనే భావనతో డిసెంబర్ 26 నుండి 29 వరకు నాలుగు రోజుల పాటు దేశంలోని 32 రాష్ట్రాలనుండి, కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చే 1250 మంది ప్రతినిధులతో భారతీయ విజ్ఞాన సమ్మేళనం వైభవంగా జరుగనుంది. డిసెంబర్ 26 వ తేదీన జరగనున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి, ప్రధానవక్తగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, సర్ సంఘచాలక్ పరమ పూజనీయ మోహన్ భగవత్ జీ రానున్నారు. అలాగే ఈ కార్యక్రమానికి విశిష్ట, గౌరవ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి డా. జితేంద్ర సింగ్, ఎన్ఎస్ఎ బోర్డు సభ్యులు , డిఆర్‌డిఓ పూర్వ ఛైర్మన్ డా. సతీశ్ రెడ్డి, సిఎస్ఐఆర్ పూర్వ డైరెక్టర్ జనరల్ డా. శేఖర్ మాండే , జాతీయ సంస్కృత వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి రానున్నారు. ఈ సమ్మేళనంలో 900 మంది ప్రతినిధులు శాస్త్రసాంకేతిక రంగాలలోని నూతన ఆవిష్కరణలు, భారతీయవిజ్ఞాన వైభవం గురించి తమ పరిశోధనాత్మకమైన , ఆలోచనాత్మకమైన పరిశోధనాపత్రాలను, పోస్టర్స్‌ను సమర్పించనున్నారు. ఈ సమ్మే ళనంలో వివిధ పరిశోధన సంస్థల డైరక్టర్లు, విశ్వవిద్యాలయాల ఉపకుల పతులు పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగించనున్నారు. ఈ భారతీయ విజ్ఞాన సమ్మేళనం ఆధునిక సాంప్రదాయిక ల మధ్య ఒక వారధిగా నిలిచి అధ్యయన విషయాలని భారతీయ భాషల మాధ్యమంగా అందించనుంది. సాంకేతిక అధ్యయనానికి ఇంగ్లీషు మాత్రమే మాధ్యమం అనే భావనను తొలగించనుంది. విజ్ఞానం కేవలం ఆధునిక కాలంలో పాశ్చాత్యుల నుండే వచ్చింది అనే అభిప్రాయం సమాజంలో చాలామందిలో ఉంది, కానీ ఈ నాలుగు రోజుల సమ్మేళనం ద్వారా ప్రాచీనకాలంలోనే భారతదేశంలో ఖగోళ గణితవిజ్ఞానం, సిద్ధాంతవేదాంత జ్యోతిషం, పరిపూర్ణ ఆరోగ్యవిజ్ఞానం, వాస్తువిజ్ఞానం, భాషావిజ్ఞానం, వ్యవసాయం, పశుపాలన విజ్ఞానం, నిర్వహణవిజ్ఞానం, ధాతువిజ్ఞానం, శక్తి, వనరుల సంరక్షణ విజ్ఞానం, జీవవైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ విజ్ఞానం, వాతావరణ సముద్ర విజ్ఞానం, భారతీయ కళావిజ్ఞానం, సాంప్రదాయిక , పారంపరిక విజ్ఞానం వంటి అనేక జ్ఞాన విజ్ఞాన సంప్రదాయాలు ఏ విధంగా ఉన్నాయో సమాజానికి తెలియచెప్పాలన్నారు.

# ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉంది: మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

**సచివాలయం,డిసెంబరు 23,ప్రభాతవార్త :** దివ్యాంగుల సంక్షేమం,గౌరవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి డిఎస్ బివి స్వామిని దివ్యాంగులు కలసి...ఇటీవల దివ్యాంగులు 7వరాలు (ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,అమరావతిలో దివ్యాంగ్ భవన్,స్థానిక సంస్థల్లో ప్రాతినిద్యం,క్రీడలకు ప్రోత్సాహం ప్రత్యేక ఆర్థిక సబ్సిడీలు,బహుళ అంతస్తుల ప్రభుత్వ గృహ నిర్మాణ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్‌ఫ్లోర్ కేటాయింపు,వైద్య సామాజిక భద్రత) ప్రకటించినందుకకు గాను సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్,మంత్రి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం,గౌరవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని,దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో దివ్యాంగులకు రూ.6ఫించన్లు ఇస్తున్నాం,దివ్యాంగులు ఉచితంగా త్వరలో త్రీ వీలర్స్ (రెట్రోఫిటెడ్ మోటారు వాహనాలు) అందిస్తాం. రూ.17.50కోట్ల వ్యయంతో నియోజకవర్గానికి 10మంది చొప్పున 1750మంది దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు అందిస్తాం,దివ్యాంగుల కోసం విశాఖలో రూ.200కోట్లతో పారా స్పోర్ట్స్ స్టేడియం నిర్మిస్తున్నాం,దివ్యాంగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాల అండగా ఉన్నారని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# ఆయుర్వేద వైద్యులకు శస్త్ర చికిత్సలు చేసే అవకాశం

- 58 రకాల శస్త్ర చికిత్సలు చేయడానికి వీలు
- హర్షం వ్యక్తంచేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,డిసెంబరు 23,ప్రభాతవార్త :** పురాతన భారతీయ వైద్య విధానాన్ని ఆధునిక చికిత్సా విధానంతో అనుసంధానం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తగు శిక్షణతో శస్త్ర చికిత్స ప్రక్రియకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ పూర్తి చేసుకున్న ఆయుర్వేద వైద్యులు స్వతంత్రంగా ఆపరేషన్లు చేయడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. ఇండియన్ మెడిసిన్ సెంట్రల్ కౌన్సిల్ నియమావళి-2020 మరియు నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్స్ ఆఫ్ మెడిసిన్ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఆయుర్వేద వైద్యులు శస్త్ర చికిత్సలు చేసేలా తగు గుర్తింపుతో పాటు అనుమతినివ్వడానికి మంత్రి అంగీకరించారు. ఈ నిర్ణయంతో ఇప్పటికే శస్త్ర చికిత్సా విధానంలో పీజీ పట్టా పొందిన వైద్యులు శస్త్ర చికిత్సలు చేయడానికి అవకాశం లభిస్తుంది. ఈ తాజా ప్రభుత్వ నిర్ణయం మేరకు 39శల్యతంత్ర(జనరల్ సర్జరీ) చికిత్సలు, 19శలక్యతంత్ర(ఇఎన్‌టి మరియు ఆప్తామాలజీ) చికిత్సలను ఆయుర్వేద వైద్యులు చేయవచ్చు, వీటిలో కొన్ని అంటువ్యాధులకు సంబంధించిన శస్త్ర చికిత్సలు, ప్రమాదాల కారణంగా దెబ్బతిన్న జీవ కణాల తొలగింపు, గాయాలకు చికిత్స, కుట్లు వేయడం, మొలలు, మలద్వారంలో చీలికలకు చికిత్స, కణతులు, శుక్లాలు, గవదల తొలగింపు, కండరాల చికిత్స, చర్మ మార్పిడి చికిత్స(స్కిన్ గ్రాఫ్టింగ్). ఈ అంశంపై తదురపరి చేపట్టాల్సిన చర్యల్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయుష్ విభాగ డైరెక్టర్ కె. దినేష్‌కుమార్, ఇతర అధికారులతో విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో విజయవాడలోని డాక్టర్ ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలతో పాటు మరో రెండు ప్రైవేట్ కళాశాలలున్నాయని, ఆయా కళాశాలల్లో పిజీ స్థాయిలో అందించబడుతున్న కోర్సుల గురించి అధికారులు మంత్రికి వివరించారు. విజయవాడ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో తక్షణమే శల్యతంత్ర, శకల్యతంత్ర పిజీ కోర్సులను ప్రవేశపెట్టాలని, నాణ్యమైన విద్యను అందించడానికి తగు చర్యల్ని చేపట్టాలని మంత్రి ఆదేశించారు. 2500సంవత్సరాల చరిత్ర కలిగిన శల్య మరియు శకల్య ఆయుర్వేద చికిత్స పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు ఆ విద్యనభ్యసించిన వారు శస్త్ర చికిత్సలు చేపట్టే అవకాశం కల్పించినందుకు చాలా సంతోషంగా ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. భారతీయ వైద్య విధాన ప్రక్రియలను ఆధునిక ప్రక్రియలతో అనుసంధానం చేయడానికి ఈ నిర్ణయం చాలా ఉపయోగపడుతుందని మంత్రి అన్నారు.

ఇందుకు సంబంధిత విధివిధానాలను కేంద్రం 2000సంవత్సరంలోనే విడుదల చేసినా గత ప్రభుత్వం అనంతర చర్యలు చేపట్టలేదని, ఆయుష్ సేవల పట్ల వారి నిర్లక్ష్యానికి ఇది మరో తార్కాణమని మంత్రి అన్నారు.



ధాన్యం కొనుగోళ్లపై సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు : సిఎం చంద్రబాబు

**అమరావతి, డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు ప్రయోజనం కలిగించేలా రబీ - ఖరీఫ్ రబీ పంటలకు సంబంధించిన క్యాలెండర్ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ, ఉద్యానశాఖలను ఆదేశించారు. దీనికి అనుగుణంగానే పంటల హార్వెస్టింగ్, మార్కెటింగ్ జరిగేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ధాన్యం సేకరణ, వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్ పై సమీక్ష నిర్వహించారు. వర్చువలుగా మంత్రులు కె.అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ ఈ సమీక్షకు హాజరయ్యారు. రబీ ఖరీఫ్ రబీ సీజన్లలో ఎలాంటి పంటలు వేయాలి.. రైతులకు ఏది ప్రయోజనం అన్న అంశాలను రైతుల్లో అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. పంట ఉత్పత్తుల నాణ్యత పెంచటంతో పాటు కోత సమయంలోనూ తగిన సూచనలు ఇవ్వాలని అన్నారు. కోల్డ్ చైన్ సహా దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను తరలించటంతో పాటు ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ మార్కెట్లకు పంట ఉత్పత్తులను తరలించేలా రైల్ కార్గో లాంటి లాజిస్టిక్స్ సౌకర్యాలను కల్పించాలని అన్నారు. వివిధ జిల్లాల్లో నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎదురవుతున్న బ్యాంకు గ్యారెంటీ సమస్యల్ని పరిష్కరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు సమీక్ష నుంచే రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కన్వీనర్ తో ముఖ్యమంత్రి మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో బ్యాంక్ గ్యారెంటీలు ఇవ్వాలని సీఎం బ్యాంకర్లను ఆదేశించారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు విధానం మేరకు తక్షణమే చర్యలు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతుల నుంచి చేసే కొనుగోళ్లలో మిల్లర్లు ఎక్కడా అక్రమాలకు పాల్పడకుండా చూడాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఆర్థిక కష్టాలు ఉన్నా మామిడి రైతులను ఆదుకునేందుకు రాష్ట్రప్రభుత్వం రూ.184 కోట్లను రాయితీగా చెల్లింపులు చేసిందని.. ఏ రాష్ట్రంలోనూ లేనట్టుగా కేజీకి రూ.4 చొప్పున అదనపు ధర చెల్లిస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల పట్ల ఉదారంగా ఉండాలని సీఎం కోరారు. రైతులను కాపాడుకోవాలనే మామిడికి అదనంగా రూ.4 ధర చెల్లిస్తుంటే కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్టుగా తన దృష్టికి వచ్చిందని... ఇలాంటి చర్యల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

# పిపిపి మోడల్ సరైనదే

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లపై 18 నెలల్లో రూ.50వేల కోట్ల ఖర్చు : మంత్రి పార్థసారథి



మంత్రి కొలుసు పార్థసారథికి మీట్ ప్రెస్ కార్యక్రమంలో జ్ఞాపికను అందజేస్తున్న మీడియా అకాడమీ చైర్మన్ కొలుసు పార్థసారథి

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ వన్ స్టేట్‌గా నిలబెట్టాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా పనిచేస్తోందని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంగళవారం సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, గత ప్రభుత్వ వైఫల్యాల గురించి మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పీపీపీ అనేది కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టింది కాదని, ఇది ప్రపంచవ్యాప్తంగానే కాకుండా దేశంలోని అనేక రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న విధానంగా మంత్రి అన్నారు. మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ మోడల్‌ను విమర్శించడం సరికాదు. గత ప్రభుత్వం 17 కాలేజీలు తెచ్చామని గొప్పలు చెప్పుకుందని కానీ, కేవలం దాదాపు రూ. 600 కోట్లు ఖర్చు చేసి 8,500 కోట్ల ప్రాజెక్టును గాలికి వదిలేసిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిన పీపీపీ విధానం వల్ల 50 సీట్లు మెరిట్ ప్రాతిపదికన కేవలం రూ. 15,500 ఫీజుతో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకే దక్కుతాయన్నారు. గత ప్రభుత్వ విధానం వల్ల కేవలం 35 సీట్లు మాత్రమే మన విద్యార్థులకు అందేవని, ఈ మార్పు వల్ల కలిగే ప్రయోజనాన్ని విపక్షం జీర్ణించుకోలేకపోతుందన్నారు. పీపీపీ టెండర్లలో పాల్గొంటే జైలుకు పంపిస్తామనే విపక్షం బెదిరింపులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మంత్రి వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రజలు వాస్తవాలను గమనించాలని కోరుతున్నారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిందన్నారు. మన రాష్ట్రం ఇతర రాష్ట్రాల కంటే 32 అదనంగా అప్పులు చేసిందని స్వయంగా కాగ్ నివేదికలో స్పష్టంగా పేర్కొందన్నారు. గత ప్రభుత్వం బడ్జెట్‌కు వెలుపల, కార్పొరేషన్ల పేరుతో విచక్షణారహితంగా అప్పులు చేసిందని అన్నారు.. అప్పు తెచ్చిన నిధులను మూలధన వ్యయం కోసం కాకుండా కేవలం ఇతర ఖర్చులకే వినియోగించారని తెలిపారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ఏ నాగరికత అభివృద్ధి అయినా రోడ్లపై కనిపిస్తుందని అంటారని, కానీ గత ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులను, కొత్త రోడ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. డ్రైనేజీ కాలువలు, కాలువల నిర్వహణ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, దీనివల్ల వ్యవసాయ రంగం కుదేలైందని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకం అమలు తీరు, ఎదురవుతున్న సవాళ్లు మరియు భవిష్యత్ ప్రణాళికలపై మంత్రి వివరిస్తూ... ప్రభుత్వం ఇళ్ల స్థలాలను శ్మశానాలు, కొండ వాలు ప్రాంతాలు, నదులు, కాలువల సమీపంలో కేటాయించడం వల్ల ప్రజలు అక్కడ నివసించడానికి ఇష్టపడటం లేదన్నారు. అనేక కాలనీలలో కనీస సౌకర్యాలు కల్పించకుండానే ఇళ్లను ప్రారంభించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారన్నారు. 20142019 మధ్య కాలంలో దాదాపు 5 నుండి 6 లక్షల కుటుంబాలకు మంజూరైన గృహాలను గత ప్రభుత్వం రాజకీయ కారణాలతో రద్దు చేసి పేదలను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఇప్పటివరకు 18.5 లక్షల ఇళ్లు మంజూరు కాగా, గత ప్రభుత్వం కేవలం 6.5 లక్షల ఇళ్లను మాత్రమే పూర్తి చేసిందన్నారు.

# సంగీతం, సాహిత్యం, సంస్కృతి భారతీయ సంపదకు మూలాలు : సిఎం చంద్రబాబునాయుడు

-అన్నమయ్య సంకీర్తనలను ప్రజలకు చేరువ చేసే శోభారాజు కార్యక్రమాలకు పూర్తి సహకారం




శోభారాజును భాష,సంస్కృతి,సృజనాత్మక శాఖ సంచాలకు రేగుళ్ళ మల్లిఖార్జునరావు చిత్రీకరించిన ఆమె చిత్రపటాన్ని సీఎం చంద్రబాబు అందజేస్తున్న దృశ్యం

**డిసెంబర్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** సంగీతం, సాహిత్యం, సంస్కృతి భారతీయ సంపదకు మూలాలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కళాకారుల ద్వారా అన్నమయ్య కీర్తలను ప్రజలకు చేరువు చేస్తున్న డాక్టర్ శోభారాజు కార్యక్రమాలకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. అన్నమయ్య అంతర్జాతీయ సంకీర్తన పోటీలు తందనానా - 2025లో విజేతలైన ముగ్గురు గాయనీ గాయకులకు ముఖ్యమంత్రి బంగారు పతకాలను బహుకరించారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయంలోని 5వ బ్లాకులో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సబ్ జూనియర్ విభాగంలో భట్టిప్రోలు మేఘన, జూనియర్ విభాగంలో చిర్పల్లి శ్రీమహాలక్ష్మి, సీనియర్ విభాగంలో సముద్రాల లక్ష్మీ హరిచందన సీఎం చేతుల మీదుగా బంగారు పతకాలను అందుకున్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ....."సంగీతం, సాహిత్యం, సంస్కృతులే విలువలు నేర్పే సాధనాలు...భారతీయ మూలాలు. భారతీయ సంగీతంతో భక్తి ఉద్యమానికి ప్రాణం పోసిన మహానుభావుడు తాళ్లపాక అన్నమాచార్యులు. 32 వేల సంకీర్తనలు రచించారు. సామాన్యులకు అర్థమయ్యే భాషలో అన్నమయ్య కీర్తనలు ఉంటాయి. అన్నమాచార్య కీర్తనలకు ప్రాచుర్యం కల్పించే ఉద్దేశ్యంతో ఉమ్మడి రాష్ట్రంలో హైటెక్స్ ప్రాంతంలో అన్నమయ్యపురం ఏర్పాటు చేశాం. అన్నమయ్య సంకీర్తనలను విశ్వవ్యాప్తం చేసేందుకు గత 42 ఏళ్లుగా కృషి చేస్తున్న అన్నమాచార్య భావనా వాహిని సంస్థను అభినందిస్తున్నా. తందనాన పేరుతో అన్నమాచార్య అంతర్జాతీయ సంకీర్తనా పోటీలను శోభారాజు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. భావితరాలకు అన్నమయ్య సంకీర్తనల మాధుర్యాన్ని అందించి... యువ కళాకారులను అత్యున్నత స్థాయిలో ప్రోత్సహిస్తున్నారు. 12 దేశాల్లో 700పైగా కచేరీలు నిర్వహించారు. అన్నమయ్య కీర్తనలను సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే భాషలో చెప్పారు. శోభారాజు అన్నమయ్య కీర్తనలకు ఒక బ్రాండ్‌గా నిలుస్తున్నారు. త్వరలోనే హైదరాబాద్‌లోని అన్నమయ్యపురంను సందర్శిస్తాను"అని ముఖ్యమంత్రి చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో పెద్దపులి మృతి



**మాచర్ల (పల్నాడుజిల్లా), డిసెంబరు 23, ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు గ్రామ శివారులోని జాతీయ రహదారి ఎన్‌హెచ్-565పై తెల్లవారుజామున విషాదకర సంఘటన చోటు చేసుకుంది. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఒక పెద్దపులి మృతి చెందింది. సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా విజయపురిసౌత్ ఫారెస్టు రేంజి ఆఫీసర్ సుజాత మాట్లాడుతూ విజయపురిసౌత్ రేంజ్ పరిధిలో మొత్తం నాలుగు పెద్దపులులు ఉన్నాయని, అందులో ఒక పులి తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృత్యువాత పడిందని తెలిపారు. పులి మృతితో అటవీశాఖలో కలకలం రేగింది. ఘటనపై కేసు నమోదు చేసి, పులిని ఢీకొన్న వాహనాన్ని గుర్తించే పనిలో అటవీశాఖ, పోలీసు అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. అటవీ జంతువుల సంరక్షణ కోసం జాతీయ రహదారులపై వేగనియంత్రణ,

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# యువతలో నైపుణ్యం పెంచేలా క్వాంటం టెక్నాలజీ కోర్సులు : ముఖ్యమంత్రి చంద్రబాబు



**విజయవాడ డిసెంబర్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని యువతకు నూతన నైపుణ్యాల కోసం త్వరలో క్వాంటం టెక్నాలజీ కోర్సులను కూడా అందించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు టెక్ విద్యార్థులు క్వాంటం, ఏఐ రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకునేలా వారికి శిక్షణ ఇప్పించడంతోపాటు... పాఠశాల స్థాయి నుంచే క్వాంటం టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. తెలుగు, ఇంగ్లిష్, హిందీ భాషల్లో డిజిటల్ పద్దతుల ద్వారా విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన కల్పించేలా రూపొందించిన ప్రతిపాదనలను ఐఐటీ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల పాటు నాలుగు విడతల్లో విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించేలా తయారు చేసిన యాక్షన్ ప్లాన్ ను ఐఐటీ మద్రాస్ ప్రతినిధులు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలను సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఏపీలోని ప్రతి విద్యార్థికి క్వాంటం టెక్నాలజీపై అవగాహన ఉండాలి. రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్ గా తీర్చిదిద్దుతున్న క్రమంలో ఇక్కడి అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి. ప్రైవేట్ విద్యార్థులతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకూ క్వాంటం టెక్నాలజీ పట్ల అవగాహన ఉండాలి. 7,8,9 తరగతుల చదివే విద్యార్థులకు క్వాంటంపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలి. ఇందుకోసం పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయండి. దీని కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి. 2026 జనవరి నెలాఖరులో స్టూడెంట్స్ పార్టనర్ షిప్ సమ్మిట్ నిర్వహిస్తాం. ఆ సమ్మిట్ లో విద్యార్థులు తమ ఇన్నోవేషన్స్ ప్రదర్శించేలా ఏర్పాట్లు చేద్దాం. పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనే ఆలోచన కలిగించేందుకు ఇలాంటి సదస్సులు విద్యార్థులకు ఉపకరిస్తాయి. అలాగే క్వాంటంలో స్కిల్స్ అప్ గ్రేడ్ చేసుకోవడం కోసం కేంద్రం చేపడుతున్న నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్ హ్యాన్స్ డ్ లెర్నింగ్ వేదికను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది. 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులకు క్వాంటం నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.

# రాష్ట్రవ్యాప్తంగా ఈ నెలాఖరు నుంచి సమగ్ర కుటుంబ సర్వే!

**విజయవాడ, డిసెంబరు 23,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెలాఖరు నుంచి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని నిర్ణయించింది. సంక్షేమ పథకాలు, ప్రభుత్వం అందించే ప్రయోజనాల అమలు కోసం ఈ సర్వేను నిర్వహించనుంది. సర్వే నిర్వహణ, వివరాల నమోదుకు ప్రభుత్వం యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యుఎఫ్ఎస్) పేరిట ప్రత్యేక యాప్ రూపొందించింది. వ్యక్తిగత, కుటుంబ సమాచారం ఇందులో నమోదు చేస్తారు. విద్యార్హత, ఉపాధి, ఆదాయం, ఆధార్, ఫోన్ నంబర్లు, ఆస్తులు, ఇళ్లు తదితర వివరాలు నిక్షిప్తం చేయనుండగా సర్వేలో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు కీలక భూమిక పోషించనున్నారు. గతంలో కులం, సంక్షేమం ఇలా ఎన్నో రకాల సర్వేలు జరగ్గా భవిష్యత్తులో ఇక సర్వేల అవసరం లేకుండా ప్రజల సమగ్ర సమాచార సేకరణకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. తాజాగా చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వే ద్వారా ప్రతి ఒక్కరి సమాచారం సేకరించనుంది. కుటుంబాల వారీగా, అందులోని ప్రతి సభ్యుడి సమాచారాన్ని పక్కాగా సేకరించనుంది. తద్వారా సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత సమర్థంగా, వేగంగా, పారదర్శకంగా అమలు చేసే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు కొనసాగించాలి

## జిల్లా కాంగ్రెస్ నేతలు డిమాండ్ - బండ్లపల్లి లో వినూత్న నిరసన

**నార్పల, డిసెంబర్ 23, (ప్రభాతవార్త)** జాతీయ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరును కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే శ్రీ కె.సుధాకర్ ,ఏఐసీసీ సభ్యులు శ్రీ కేటీ శ్రీధర్ , వినయ్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , కాంగ్రెస్ మైనార్టీ సెల్ నేత శాలి దాదా గాంధీ , రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్ట్ కొరివి వినయ్ కుమార్ ఎస్సీ సెల్ ఏఐసీసీ సెక్రటరీ నాయకులు పేర్కొన్నారు. మంగళవార అనంతపురం జిల్లాలోని నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో అనంతపురం డిసిసి అధ్యక్షులు శ్రీ మధుసూదన్ రెడ్డి తో కలిసి గాంధీ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. అంతకు ముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధి చట్టాన్ని రద్దు చేస్తే గ్రామాల్లో కూలీలకు పని ఉండదు. ఆ కూలీలు తక్కువ కూలికే కార్పొరేట్లకు లభిస్తారని కేంద్ర ప్రభుత్వం చేసే కుట్రలను అందరూ తిప్పి కొట్టాలని కోరారు. కేంద్రం భిక్షగా కాకుండా ఉపాధి హక్కుగా లభించే విధంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని మన ఆత్మగౌరవహక్కుగా పోరాటం చేసి నిలుపుకోవాలని పిలుపునిచ్చారు. మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో స్థానికంగా పని కల్పించి వలసలు తగ్గించేందుకు, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం జాతీయ ఉపాధి హామీ చట్టం తెచ్చారని ఆ పథకాని ఉన్న గాంధీ పేరు తీసేసి గాంధీని మరోసారి బిజెపి హత్య చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని తీసేసి మళ్ళీ వెట్టి చాకిరి విధానాన్ని తేవాలని బిజెపి ఆలో చిస్తోందని దుయ్యబట్టారు. ఉపాధి హామీ పథకంలో కేంద్రం ప్రతి సంవత్సరం పని దినాలను తగ్గిస్తూ వస్తోందని విమర్శించారు. సొంత ఊర్లో పని హక్కు లేకుండా బిజెపి చేస్తోందని ఆరోపించారు .అదానీ అంబానీ వంటి కార్పోరేట్ల మైనింగ్ తవ్వకాలకు కూలీలను సరఫరా చేసేందుకు ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారని గుర్తు చేశారు.

# కూటమి పాలనలో జూదాన్ని లీగల్ చేశారు : మాజీ మంత్రి తానేటి వనిత

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి పాలనలో జూదాన్ని లీగల్ చేశారని, పేకాట క్లబ్బులకు ప్రభుత్వం అండదండలు అందిస్తోందని మాజీ మంత్రి తానేటి వనిత ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఆగిరిపల్లిలో రిక్రియేషన్ క్లబ్ పేరిట పేకాట డెన్ నడుస్తోందని, మంత్రి పార్థసారథి నియోజకవర్గంలోనే ఇది సాగుతోందని ఆరోపించారు. అక్కడ జూదరుల కోసం అంబులెన్స్ కూడా ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యంతో రాష్ట్రంలో క్రైమ్‌రేటు పెరిగిందని, మహిళా హోంమంత్రి ఉన్నా మహిళలకు రక్షణ కరువైందని2 అన్నారు. చంద్రబాబు టూల్ పవన్‌కల్యాణ్‌పోతిన మహేష్‌చంద్రబాబు పొలిటికల్ టూల్‌గా పవన్‌కల్యాణ్ పనిచేస్తున్నారని వైసిపి నాయకులు పోతిన మహేష్ విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని పేర్కొన్నారు. దాన్ని డైవర్ట్ చేయడానికి బూతులు మాట్లాడిస్తున్నారని అన్నారు. బెదిరిస్తే.. బెదిరిపోం అంబకేసుల పేరుతో వైసిపి నాయకులను బెదిరించాలని చూస్తే బెదిరిపోబోమని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. తోచిన వారిపై తోచినట్లు కేసులు పెట్టుకుంటూ పోతున్నారని, ఇవేమీ నిలబడేవి కావని తెలిపారు. రెడ్‌బుక్‌లో మూడు పేజీలు అయ్యాయని బెదిరించడం వల్ల ప్రజలకు ఏమి చెప్పాలనుకుంటున్నారో చెప్పాలన్నారు. బెదిరింపు రాజకీయాలను ప్రజలు సహించరని అన్నారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మాజీ మంత్రులు తానేటి వనిత, అంబటి రాంబాబు, మాజీ ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలను ఆదుకోవాలన్న జీసస్ సూక్తిని జగన్ నిజం చేసి చూపించారని అన్నారు.

# ఆర్బీఐ విడుదల చేసిన గణాంకాలు చంద్రబాబు ప్రభుత్వ డొల్లతనం బయట పెట్టాయి: జగన్

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్బీఐ విడుదల చేసిన గణాంకాలు చంద్రబాబు ప్రభుత్వ డొల్లతనం బయట పెట్టాయని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తమ ఐదేళ్ల పాలనలో (201924) పారిశ్రామిక రంగంలో రాష్ట్ర పనితీరుపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన గణాంకాలతో, కూటమి నేతల అబద్ధాలు బట్టబయలయ్యాయని తెలిపారు. ఎక్స్‌వేదికగా జగన్,స్పందించారు. వైసీపీ ప్రభుత్వం ఖ్రబ్రాండ్ ఏపీఖని నాశనం చేసిందని, పెట్టుబడిదారులను తరిమేసిందని టీడీపీ -జనసేన నిరంతరం ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ ఆరోపణల్లో కొంచెమైనా నిజం ఉండి ఉంటే పారిశ్రామిక రంగంలో ఏపీ పనితీరు దారుణంగా ఉండేదని, కానీ వాస్తవాలు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. ఆర్బీఐ లెక్కల ప్రకారం 201924 మధ్య తయారీ రంగంలో స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలో ప్రథమ స్థానంలో, దేశంలో ఐదో స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. అలాగే, పారిశ్రామిక వృద్ధిలో కూడా దక్షిణాన మొదటి స్థానంలో, దేశవ్యాప్తంగా 8వ స్థానంలో ఉందని పేర్కొన్నారు. "ఇది బ్రాండ్ ఏపీని నాశనం చేయడమా? లేక పరివర్తనాత్మక నాయకత్వంతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమా?" అని జగన్ ప్రశ్నించారు.

# డిసిఎం ఢీకొని హోంగార్డు మృతి

**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 23, ప్రభాతవార్త :** డిసిఎం ఢీకొని ఓ హోంగార్డు మృతి చెందిన ఘటన అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం...హసన్‌నగర్‌కు చెందిన అబ్దుల్ సత్తార్ (48) టౌలిచౌకి పోలీసు స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం విధులు ముగించుకొని వెళ్తుండగా ఉప్పర్‌పల్లి పిల్లర్ నెంబర్ 191 స్కోడా షోరూం వద్దకు రాగానే వేగంగా వచ్చిన డిసిఎం అబ్దుల్ సత్తార్ మీదగా దూసుకెళ్లింది. తీవ్రగాయాలైన అతడు అక్కడికక్కడే మృతి చెందాగా మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని మృతి చెందిన హోంగార్డును ఉస్మానియాకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# మంచు లక్ష్మి, మరో ఇద్దరు సిఐడి విచారణకు హాజరు

## బెట్టింగ్ యాప్‌ల గోల్‌మాల్ కేసు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** అమాయకులను నిండా ముంచి కొందరి మరణానికి కారణమైన బెట్టింగ్ యాప్‌లపై సిఐడి విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే సినీ నటులు ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, రానా, నిధి అగర్వాల్, యాంకర్లు క్షముఖి, అమృత చౌదరి సహా పలువురిని విచారించిన సిఐడి అధికారులు మంగళవారం నాడు మంచు లక్ష్మీతో పాటు ఇన్‌ఫ్ల్యూన్సెర్లుగా వున్న రీతు చౌదరి, భయ్యా సన్నీ యాదవ్‌లను మూడు గంటలకు పైగా విచారించారు. లక్‌డికాపూల్‌లోని సిఐడి కార్యాలయంలో జరిగిన ఈ విచారణలో ముగ్గురుని సిఐడి అధికారులు బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన అనేక అంశాలపై వివరాలు తీసుకున్నారు. యాప్‌లకు సంబంధించి జరిగిన ప్రమోషన్ల కోసం తీసుకున్న నగదు, ఆ యా కంపెనీలతో జరిగిన ఒప్పందాల గురించి సిఐడి అధికారులు వివరాలు సేకరించారు. ఈ యాప్‌ల వల్ల అమాయకులు నష్టపోతున్న విషయం మీకు తెలుసా...? ఎంతో మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం మీకు తెలుసా...? ఒకవేళ తెలిస్తే మీరు కావాలని వీటికి ప్రచారం చేశా రా అని అన్నారు.

# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్ రేస్ నుంచి భారత్ ఔట్

## 6వ స్థానానికి దిగజారిన టీమిండియా



**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు నుండి టీమిండియా దాదాపు ఔటయినట్లే. తాజాగా పాయింట్ల పట్టికలో టీమిండియా 6వ స్థానానికి పడిపోయింది. టెస్ట్ ఛాంపియన్‌షిప్ సిరీస్‌ను న్యూజిలాండ్ శుభారంభం చేసింది. వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను కివీస్ 2-0 తేడాతో గెలుచుకుంది. ఈ విజయం తర్వాత కొత్త ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలోకూడా మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ఆసీస్ ఇప్పటివరకు 6 మ్యాచ్‌లు ఆడి అన్నింటిలోనూ విజయం సాధించింది. దీంతో 100 శాతం విజయ శాతంతో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఇక వెస్టిండీస్‌పై సిరీస్ విజయంతో న్యూజిలాండ్ రెండవ స్థానానికి చేరుకుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సిరీస్‌లో కివీస్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, ఒక డ్రాతో ఉంది. 77.780 విజయ శాతంతో జూగిది స్టాండింగ్స్‌లో రెండవ స్థానంలో నిలిచింది. ఇక టీం ఇండియాను 2-0 తేడాతో ఓడించిన దక్షిణాఫ్రికా మూడో స్థానంలో ఉంది. ఆఫ్రికన్ జట్టు ఇప్పటివరకు 4 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి ఈ నాలుగు మ్యాచ్‌ల్లో 3 గెలిచింది. దీంతో దక్షిణాఫ్రికా 75 విజయ శాతంతో మూడో స్థానాన్ని దక్కించుకుంది. అదేవిధంగా, నాల్గవ స్థానంలో ఉన్న శ్రీలంక జట్టు కూడా ఇప్పటివరకు 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. ఈ మ్యాచ్‌లలో ఒక విజయం, ఒక డ్రాతో 66.67 శాతం పాయింట్లు సంపాదించింది. ఈసారి పాకిస్తాన్ ఐదవ స్థానంలో ఉంది. ఆడిన రెండు మ్యాచ్‌లలో పాకిస్తాన్ జట్టు ఒక మ్యాచ్ గెలిచి, ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది.

50 శాతం విజయశాతంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ సిరీస్ పాయింట్ల పట్టికలో ఐదవ స్థానానికి చేరుకుంది. అయితే ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచ్‌ల్లో 4 గెలిచి, 1 డ్రాగా ముగించిన టీం ఇండియా మిగిలిన 4మ్యాచ్‌ల్లో కూడా దారుణమైన ఓటమిని చవిచూసింది. చి.369ఈ విజయాలు, ఓటములతో 48.150 శాతం సాధించిన భారత జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సిరీస్ పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. కాగా యాషెస్ సిరీస్ కోల్పోయిన ఇంగ్లాండ్ 27.080 శాతంతో 7వ స్థానంలో, బంగ్లాదేశ్ 16.67 శాతంతో 8వ స్థానంలో ఉంది. ఏడు మ్యాచ్‌ల్లో ఏడు మ్యాచ్‌ల్లో ఓడిన వెస్టిండీస్ 4.170 శాతంతో 9వ స్థానంలో ఉంది.




## సబ్ జూనియర్ హాకీ ..
## పంజాబ్, సెల్యూట్ క్రీడా సంస్థలు గెలుపు

**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా సబ్‌జూనియర్ మెన్ అకాడమీ ఛాంపియన్‌షిప్ 2025లో తొలి రోజు వివిధ జట్లు గెలుపొందాయి. జోన్ ఎ, బి మొదటి రోజున రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీ క్లబ్, సెల్యూట్ హాకీ అకాడమీ, సెయిల్ హాకీ అకాడమీ, ఆర్మీ బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీ, ఎస్‌జిపిసి హాకీ అకాడమీ విజయం సాధించాయి. పూల్ సి లో రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీ క్లబ్ అకాడమీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గుజరాత్ హాకీ అకాడమీపై 11-1 తేడాతో విజయం సాధించింది. వరీందర్ సింగ్ (9వ నిముషం, 53, 54) మరియు కరణ్ కుమార్ (22, 29, 38) ఇద్దరూ హ్యాట్రిక్‌లు సాధించగా, అర్జున్‌దీప్ సింగ్ (7, 60), అర్ష్‌దీప్ సింగ్ (19, 34) తలా ఒక బ్రేస్ సాధించారు. విజేతల తరపున అంకిత్ (14) కూడా గోల్ చేయగా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గుజరాత్ హాకీ అకాడమీ తరపున అల్పేష్ రాజక్‌భాయ్ ముసాగర (50) ఏకైక గోల్ చేశాడు. అదే పూల్‌లో, సెల్యూట్ హాకీ అకాడమీ చీమా హాకీ అకాడమీపై 7-1 తేడాతో విజయం సాధించింది. సౌరభ్ కుమార్ (21, 39, 40) తన జట్టు తరపున హ్యాట్రిక్ సాధించాడు, సైబాజ్ సింగ్ (7) చీమా హాకీ అకాడమీ తరపున స్కోరింగ్ ప్రారంభించిన తర్వాత యోగేందర్ సైని (12), అరుణ్ (14), సన్నీ (49), పంకజ్ (56) కూడా స్కోర్‌షీట్‌లో ఉన్నారు. ఇక పూల్ బి లో, సెయిల్ హాకీ అకాడమీ హెచ్‌ఎఆర్ హాకీ అకాడమీపై 3-1 తేడాతో విజయం సాధించింది. విజేతల తరపున బికాష్ కేత (36), అరుణ్ లక్రా (40), కెప్టెన్ దినేష్ బార్లా (60) గోల్స్ సాధించారు. హెచ్‌ఎఆర్ హాకీ అకాడమీ తరపున జతిన్ (50) ఏకైక గోల్ చేశాడు.

# నేటి నుండి విజయ్ హాజారే ట్రోఫీ
## రోహిత్, విరాట్ సహా 8 మంది స్టార్లు



సూపర్ కప్ ఛాంపియన్‌గా నాపోలి

**న్యూఢిల్లీ:** సౌదీ అరేబియాలో ఇటాలియన్ సూపర్ కప్-2025 ఛాంపియన్‌గా నాపోలి నిలిచింది. బోలోగ్నాను 2-0 తేడాతో ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. జెడ్డాలో జరిగిన ఫైనల్‌లో బోలోగ్నాపై ప్రస్తుత సీరీ ఎ ఛాంపియన్‌గా డేవిడ్ నీరెస్ రెండుసార్లు గోల్ చేయడంతో నాపోలి ఇటాలియన్ సూపర్ కప్‌ను దక్కించుకుంది. గత సీజన్‌లో ఇటాలియన్ కప్ విజేతగా నిలిచిన నెపోలితో జరిగిన మ్యాచ్‌లో బ్రెజిలియన్ వింగర్ నీర్స్ అద్భుతమైన షాట్ కొట్టి నాపోలికి ఆధిక్యాన్ని అందించాడు. రెండవ అర్ధభాగంలో బోలోగ్నా గోల్ కీపర్ ఫెడెరికో రావగ్లియా ఇచ్చిన పాస్‌ను అడ్డుకున్న తర్వాత అతను మళ్ళీ గోల్ చేశాడు. గత వారం తిది మిలన్‌పై 2-0 సెమీఫైనల్ విజయంలో గోల్ చేసిన తర్వాత నీర్స్ సూపర్ కప్‌లో మూడు గోల్స్ చేశాడు. 1990, 2014 తర్వాత నాపోలి ఈ పోటీని గెలవడం ఇది మూడోసారి.




**న్యూఢిల్లీ:** భారత దేశవాళీ క్రికెట్ వన్డే టోర్నమెంట్ అయిన విజయ్ హాజారే ట్రోఫీ-2025-26లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో సహా టీమ్ ఇండియాలోని 8 మంది స్టార్ ప్లేయర్లు ఆడుతున్నారు. ఈ నెల 24 నుండి ప్రారంభం కాబోతోన్న ఈ టోర్నమెంట్ ఫైనల్ జనవరి 18న జరుగుతుంది. అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడనప్పుడు టీమ్ ఇండియా క్రికెటర్లు దేశీయంగా ఆడటం తప్పనిసరి చేసిన నేపథ్యంలో పలువురు స్టార్ క్రికెటర్లు విజయ్ హాజారేలో ఆడుతున్నారు. ముంబై జట్టులో భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ చోటు దక్కించుకున్నాడు. ఇక్కడ శార్దూల్ ఠాకూర్ కెప్టెన్‌గా ఉన్నాడు. రోహిత్ దాదాపు 7 ఏళ్ల తర్వాత ఈ ట్రోఫీలో ఆడుతున్నాడు. ఢిల్లీ జట్టులో విరాట్ కోహ్లీ చోటు దక్కించుకున్నాడు. బెంగళూరులో జరిగే 1, 2 మ్యాచ్‌లలో కోహ్లీ ఆడనున్నాడు. దాదాపు 15 సంవత్సరాల తర్వాత విజయ్ హాజారేలో ఆడుతున్నాడు. టీం ఇండియా వెటరన్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ ఢిల్లీ కెప్టెన్‌గా ఉన్నాడు. అన్ని మ్యాచ్‌లలో అతను పాల్గొనడం ఖాయం. పేలవమైన ఫామ్ కారణంగా భారత్ టీ20 జట్టు నుంచి ఔట్ అయిన టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ టోర్నీలో పంజాబ్ జట్టులో భాగమైయ్యాడు. తన ఫామ్‌ను తిరిగి పొందడానికి ఇది ఒక సువర్ణావకాశం. పంజాబ్ జట్టులో అభిషేక్ చోటు దక్కించుకున్నాడు. ఈ వన్డే టోర్నీలో బలమైన ప్రదర్శన ద్వారా అభిషేక్ టీమ్ ఇండియాకు టికెట్ బుక్ చేసుకునే అవకాశం ఉంది. శుభ్‌మన్ గిల్ స్థానంలో దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో భారత్ కెప్టెన్‌గా ఉన్న కెఎల్ రాహుల్ ఈ టోర్నీలో కర్ణాటక జట్టు తరపున ఆడుతున్నాడు. హార్దిక్ పాండ్యా వడోదర జట్టులో చోటు సంపాదించాడు. డాషింగ్ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ కూడా ఉన్నాడు.

## బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో తొలిసారి అగ్రస్థానానికి దీప్తి




**న్యూఢిల్లీ:** భారత ఆల్ రౌండర్ దీప్తి శర్మ తన కెరీర్‌లో తొలిసారిగా ఐసిసి మహిళల టి20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకుంది. దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. గత నెలలో జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన దీప్తి, శ్రీలంకతో జరిగిన తొలి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఒక వికెట్ తీసింది. 737 పాయింట్లతో ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ అన్నాబెల్ సదర్లాండ్‌ను అధిగమించడానికి ఆమెకు ఆ ఒక్క వికెట్ తోడ్పడింది. మరోవైపు, వోల్వార్ట్ ఐర్లాండ్‌తో జరిగిన దక్షిణాఫ్రికా స్వదేశీ సిరీస్‌లోని రెండు, మూడవ మ్యాచ్‌లలో వరుసగా 124, 100 నాటౌట్‌గా సెంచరీలు చేసి, భారత ఓపెనర్ స్మృతి మంధానపై తొమ్మిది పాయింట్ల ఆధిక్యాన్ని సాధించి కెరీర్‌లో అత్యుత్తమ 820 రేటింగ్ పాయింట్లను చేరుకుంది. విశాఖపట్నంలో భారత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జెమిమా రోడ్రిగ్స్ 44 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచిన తర్వాత ఐదు స్థానాలు ఎగబాకి బ్యాటర్లలో తొమ్మిదో స్థానానికి చేరుకోగా, శ్రీలంక ఓపెనర్ విష్మి గుణరత్నే 39 పరుగులు చేసి ఆరు స్థానాలు ఎగబాకి 64వ స్థానానికి చేరుకుంది.

## దేశంలో అతిపెద్ద సిమెంట్ కంపెనీగా
# 'అంబుజా సిమెంట్స్'
### అదానీ గ్రూప్‌లో కొత్త సిమెంట్ కంపెనీల విలీన ప్రక్రియ జోరు




**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** దేశంలోని దిగ్గజపారిశ్రామికగ్రూపుల్లో ఒకటిగా ఉన్న గౌతమ్ ఆదాని ఆధ్వర్యంలోని ఆదానిగ్రూప్‌లో కీలకపరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవలి కాలంలో సిమెంట్ కంపెనీల్ని కొనుగోలు చేసి ఈ ఇండస్ట్రీలో ప్రకంపనలు సృష్టించిన ఆదాని ఇప్పుడు వాటిని విలీనం చేయబోతున్నారు. ఇకపై అదానీ గ్రూప్‌లోని దిగ్గజ సిమెంట్ మేకర్ అంబుజా సిమెంట్స్ పెద్ద సంస్థగా అవతరించనుంది. అంబుజా సిమెంట్స్ అనుబంధ సంస్థలుగా ఉన్నటువంటి ఎసిసి, ఓరియెంటి సిమెంట్ ఇప్పుడు అంబుజాలో విలీనం కానున్నాయి. తాజాగా అంబుజా సిమెంట్స్ బోర్డు ఈ విలీన ప్రతిపాదనకు ఓకే చెప్పింది. ఇప్పుడు ఈ రెండు కంపెనీల విలీనంతో దేశంలోనే అతిపెద్ద సిమెంట్ తయారీ కంపెనీల్లో అంబుజా సిమెంట్స్‌ను ముందు స్థానంలో నిలపాలన్నదే లక్ష్యంగా ఉంది. విలీనం తర్వాత కూడా ఈ కంపెనీలు తమ కార్యకలాపాల ఉనికి ఉన్నటువంటి ప్రాంతాల్లో వాటి బ్రాండ్లపైనే విక్రయాలు నిర్వహిస్తాయని ఆదాని గ్రూపు వెల్లడించింది. ఎసిసి వంద ఈక్విటీషేర్లపై రూ.2 ముఖవిలువలున్న 328 అంబుజాషేర్లు కేటాయిస్తారు. ఓరియంట్ సిమెంట్ పరంగా వాటాదారులవద్ద ఉన్న ఒకరూపాయి ముఖవిలువతో ఉన్న 100 ఓరియంట్ షేర్లపై రూ.2 ముఖవిలువ కలిగిన 33 అంబూజి సిమెంట్స్ ఈక్విటీషేర్లు కేటాయిస్తారు. ఈ విభజనకు ఒక ఏడాది పట్టవచ్చని అంబూజా సిమెంట్స్ చెపుతోంది. అయితే గడువుతేదీలేవీ కంపెనీ ప్రకటించలేదు. విలీనం ప్రతిపాదనతో అంబూజా సిమెంట్స్ షేర్లు మంగళవారం ఇంట్రాడేలో ఐదు శాతానికి పెరిగాయి. చివరకు 1.26శాతం లాభంతో రూ.546.75 వద్ద స్థిరపడింది. ఓరియంట్ సిమెంట్‌ధర 4.51శాతం పెరిగి రూ.170.90వద్ద ముగిసింది. ఎసిసి షేర్లుమాత్రం 1.74శాతం నష్టంలో రూ.1751.50వద్ద ట్రేడింగ్ ముగించాయి.

# రెండురోజుల లాభాలకు సెన్సెక్స్ బ్రేక్
## నిఫ్టీ స్వల్పలాభాలకే పరిమితం




**ముంబయి, డిసెంబరు 23:** ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను కిందకు లాగడంతో సెన్సెక్స్,నిఫ్టీలు మంగళవారం మిశ్రమంగా ముగిసాయి. ఆర్థిక, ఎఫ్ఎంసిజి, మెటల్ రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు నష్టాలను పరిమితం చేసింది. ఫలితంగా, రెండు రోజుల లాభాలకు బ్రేక్ వేస్తూ సెన్సెక్స్ స్వల్పంగా నష్టపోగా, నిఫ్టీ వరుసగా మూడో రోజూ లాభాలను నమోదు చేసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బిఎస్ఇ సెన్సెక్స్ 0.05 శాతం స్వల్పంగా తగ్గి 85,524.84 వద్ద స్థిరపడింది. మరోవైపు, ఎన్ఎస్ఇ నిఫ్టీ 4.75 పాయింట్లు లాభపడి 26,177.15 వద్ద ముగిసింది. నిఫ్టీ వీక్లీ డెరివేటివ్స్ ఎక్స్‌పైరీ కారణంగా కూడా ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. సెన్సెక్స్ సూచీలో ఐటిసి అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్ షేర్లు ప్రధాన లాభాల్లో నిలిచాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో కోల్ ఇండియా, శ్రీరామ్ ఫైనాన్స్, ఐటీసీ టాప్ గెయినర్లుగా ఉండగా, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్ నష్టాలను చవిచూశాయి. విస్తృత మార్కెట్లలో మిశ్రమ ధోరణి కనిపించింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.37 శాతం పెరగ్గా, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 దాదాపు యథాతథంగా ముగిసింది. రంగాలవారీగా చూస్తే, ఐటీ ఇండెక్స్ 0.80 శాతంతో అత్యధికంగా నష్టపోగా, మీడియా ఇండెక్స్ 0.84 శాతంతో టాప్ గెయినర్‌గా నిలిచింది. టెక్నికల్‌గా నిఫ్టీకి 26,000-26,100 స్థాయి కీలక మద్దతు జోన్‌గా ఉందని, ఈ స్థాయి పైన నిలదొక్కుకుంటే మార్కెట్ సానుకూలంగా ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. మరోవైపు, ఏడాది ముగుస్తున్న సందర్భంలో సమన్వయం కారణంగా డాలర్‌తో రూపాయి మారకం విలువ వరుసగా రెండో రోజూ ఫ్లాట్‌గా ముగిసింది. మంగళవారం 89.65వద్ద ట్రేడింగ్ ముగిసింది. బిఎస్ఇలో 2292 కంపెనీల షేర్లు లాభాల్లో ముగిస్తే 1892 కంపెనీలు క్షీణించాయి. 198 కంపెనీల్లో ఎలాంటి మార్పులు కనిపించలేదు. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.07శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.38శాతం పెరిగాయి. సానుకూలంగానే ఉన్నప్పటికీ ట్రేడింగ్ చివరిలో మిశ్రమంగా కనిపించింది. ఇక కమోడిటీ మార్కెట్‌లోబ్రెంట్‌ముడిచమురు ఫిబ్రవరినెల సెటిల్‌మెంట్లకుగాను మూడు సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 62.10 డాలర్లుగా నడిచింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఫిబ్రవరి ఐదోతేదీనాటికి సెటిల్‌మెంట్ 1.06శాతంపెరిగి రూ.1,38,188లుగా కొనసాగింది.

## విద్యుత్ వాహనరంగంలో టాటా ఇవి రికార్డ్




**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** విద్యుత్ వాహనాల రంగంలో టాటా మోటార్స్‌మరో రికార్డు నమోదు చేసింది. భారత రోడ్లపై 2.5 లక్షలకు పైగా టాటా ఎలక్ట్రిక్ కార్లు పరు గులు తీస్తున్నాయని టాటామోటార్స్ ప్రకటించింది. ఇది భారత ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన మార్కెట్లో టాటా మోటార్స్ ఆధిపత్యాన్ని తెలియజే స్తోంది. ఒకప్పుడు ఎలక్ట్రిక్‌వాహనాలు కేవలం ప్రయోగాత్మకంగా భావించ బడితే, ఇప్పుడు అవి సాధారణ వినియోగదారుల మొదటి ఎంపికగా మారుతున్నాయి. ఈ మార్పులో టాటా మోటార్స్ కీలకంగా నిలిచింది. 2020లో దేశంలోనే తొలి మాస్‌మార్కెట్ ఎలక్ట్రిక్‌కారుగా నెక్సాన్‌ను ప్రవేశపెట్టిన టాటా, ఆ తర్వాత ఎలక్ట్రిక్ విభాగంలో వేగంగా విస్తరించింది. నెక్సాన్ దేశంలో లక్షకుపైగా అమ్మకాలు సాధించిన తొలి ఎల క్ట్రిక్ కారుగా చరిత్ర సృష్టించింది. భారత్‌లో అమ్ముడయ్యే ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహనాల్లో సుమారు 66 శాతం వాటా టాటా మోటార్స్‌దే. అంటే రోడ్లపై కనిపించే ప్రతి మూడు ఇవిల్లో రెండు టాటా వాహనాలే. టియాగో ఇవి పంచ్, నెక్సాన్, కర్వ్, హారియర్, వంటి విభిన్న మోడళ్లతో అన్ని ధరల శ్రేణుల్లో వినియోగదారులకు టాటా అందిస్తోంది. ట్రావెల్ ఏజెన్సీల కోసం కూడా అందుబాటులోకి తెచ్చింది. పభుత్వ విధానాలు, చార్జింగ్ మౌలిక వసతులు, వినియోగదారుల నమ్మకం కలిసి ఈ విజయంలో భాగమని తెలిపారు. చార్జింగ్ సౌకర్యాల పరంగా కూడా టాటా ముందంజలో ఉంది. దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా చార్జింగ్ పాయింట్లకు టాటా యాక్సెస్ కల్పిస్తోంది. ఇప్పటికే ప్రధాన రహదారులు, నగరాల్లో 100 మెగా ఫాస్ట్ ఛార్జింగ్ హబ్‌లు పనిచేస్తున్నాయి.



## ఒక్కరోజులోనే 1% పెరిగిన పసిడి వెండి మార్కెట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారం, వెండి ధరలను కొత్త రికార్డు స్థాయిలకు తీసుకెళ్లాయి. ముఖ్యంగా అమెరికా-వెనిజులా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు సేఫ్ హేవన్ డిమాండ్‌ను పెంచడంతో మంగళవారం బంగారం, వెండి ధరలు ఒక్కరోజులోనే 1 శాతం కంటే ఎక్కువ పెరగడం గమనార్హం. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్) లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 1.2 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,38,381 వద్ద ఆల్‌టైమ్ హైను తాకాయి. ఇవాళ ఉదయం 10.48 గంటల సమయానికి ఇవి 1.01 శాతం లాభంతో ట్రేడ్ అవుతున్నాయి. మరోవైపు వెండి ధరలు మరింత వేగంగా దూసుకెళ్లాయి. ఎంసీఎక్స్‌లో సిల్వర్ 1.7శాతం పెరిగి కిలోకు రూ.2,16,596 వద్ద కొత్త రికార్డు నెలకొల్పింది. ఇదే సమయానికి వెండి ధరలు 1.30 శాతం లాభంతోకొనసాగాయి. డాలర్ ఇండెక్స్ 0.20శాతం తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ఇతర కరెన్సీల్లో చౌకగా మారింది. దీనికి తోడు అమెరికా కోస్ట్ గార్డ్ వెనిజులా చమురు తరలిస్తున్న సూపర్ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకోవడం, ఇతరనౌకలను అడ్డుకునే ప్రయత్నాలుచేయడం వంటి ఘటనలు మార్కెట్లలో ఆందోళనను పెంచాయి. అలాగే, ఒక బాంబు దాడిలో రష్యా ఆర్మీ జనరల్ హత్యకూడా భద్రతా భయాలను పెంచింది. నిపుణుల ప్రకారం అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందనే అంచనాలు, కేంద్రబ్యాంకుల భారీగాబంగారం కొనుగోళ్లు, ఇటిఎఫ్‌లలో బలమైన పెట్టుబడులుకూడా ధరల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి.

## కొత్త యేడాదిలో బ్యాంకు సెలవులు ఇవే: ఆర్బీఐ

**ముంబయి, డిసెంబరు 23:** కొత్త సంవత్సరం జనవరి 2026 నెలలో బ్యాంకులకు మొత్తం 15 రోజులు సెలవులు ఉన్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఇందులో జాతీయ, రాష్ట్ర పండుగలు, అలాగే వారాంతాలైన ఆదివారాలు, రెండు,నాల్గవ శనివారాలు ఉన్నాయి. ఈ సెలవులు అన్ని రాష్ట్రాల్లో ఒకే విధంగా వర్తించవని, రాష్ట్రాల వారీగా స్థానిక పండుగల ఆధారంగా మారుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. బ్యాంక్ బ్రాంచ్‌లు మూసివున్నా, ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు, యూపీఐ, నెఫ్ట్, ఐఎంపిఎస్, మొబైల్ బ్యాంకింగ్ ఎప్పటిలాగే అందుబాటులో ఉంటాయి. జనవరి 1వ తేదీ న్యూ ఇయర్ డే / గాన్‌న్లై (కొన్ని రాష్ట్రాలు)రెండోతేదీ న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ / మన్నం జయంతి12వ తేదీ స్వామి వివేకానంద జయంతి, 14వ తేదీ మకర సంక్రాంతి / మాఘ్ బిహు15వ తేదీ ఉత్తరాయణ పుణ్యకాలం/పొంగల్/ మాఘే సంక్రాంతి16వ తేదీ తిరువళ్లువర్ డే ప్రధానంగా తమిళనాడులో జరుపుకుంటారు. అలాగే 17వ తేదీ ఉజవర్ తిరునాళ్ 23వ తేదీ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి / సరస్వతీ పూజ / బసంత పంచమి 26వ తేదీ యధావిధిగా గణతంత్ర దినోత్సవం సెలవులుంటాయి. వీకెండ్స్ బ్యాంక్ సెలవుల్లో వచ్చేనెల నాల్గవతేదీ ఆదివారం 10వ తేదీ రెండో శనివారం, 11వ తేదీ ఆదివారం18వ తేదీ ఆదివారం, 24వతేదీ నాలుగో శనివారం25వ తేదీ ఆదివారం యధావిధిగా బ్యాంకులు మూతపడతాయి. కచ్చితమైన బ్యాంక్ సెలవుల జాబితా కోసం సంబంధిత బ్యాంక్ బ్రాంచ్ లేదా ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు. బ్యాంక్ సెలవులను దృష్టిలో పెట్టుకుని చెక్ క్లియరెన్స్, లోన్ పేమెంట్స్ వంటి ఆర్థిక లావాదేవీలను ముందుగానే ప్లాన్

## ఈ యేడాదిలో ఐపిఒలదే హవా!
### 103 కంపెనీలు రూ.1.76 లక్షల కోట్ల సమీకరణ




**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** యేడాదిపూర్తి కావస్తున్న సందర్భంలో ఈ ఏడాది స్టార్ మార్కెట్లలో ఐపిఒల హవా కొనసాగిందనేచెప్పాలి. మొత్తం 103 కంపెనీలు ఐపిఒలకు రావడంద్వారా రూ.1.76 లక్షలకోట్లు నిధులు రాబట్టుకోగలిగాయి. మార్కెట్‌కు నగదు లభ్యత, ఇన్వెస్టర్లలో విశ్వాసం, దేశీయ స్థూల ఆర్థికపరిస్థితులపై ఇన్వెస్టర్లకు నమ్మకం పెరగడం, కంపెనీల ఆర్థికపరిపుష్టిని అనుసరించి పెట్టుబడులకు ముందుకువచ్చారు. తొలి నాళ్లలో అంత ఊపులేక పోయినా ఆగస్టునుంచి ఐపిఒలు దూకుడు పెరిగింది. గత ఏడాది 90 కంపెనీలు మొత్తంగా రూ.1.60 లక్షలకోట్లు నిధులు రాబడితే ఈ యేడాది 103 కంపెనీలు మొత్తం రూ.1.76 లక్షలకోట్లు సమీకరించాయి. 2023లో 57 కంపెనీలు రూ.49,436 కోట్లు మాత్రమే సేకరించుకోగలిగాయి. 18 స్టార్టప్ కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వచ్చాయి. వీటిలో లెన్స్‌కార్ట్, గ్రో, మీషో, ఫిజిక్స్‌వాలా వంటిసంస్థలు మొత్తంగా రూ.41 వేలకోట్లు మార్కెట్లనుంచి నిధులు సమీకరించాయి. 2024లో కంపెనీలు సేకరించిననిధులు మొత్తంగాచూస్తే రూ.29వేల కోట్లుమాత్రమే.

ఐపిఒకు వచ్చిన పెద్దకంపెనీల్లో ఆఫర్‌ఫర్‌సేల్‌దే ప్రధానవాటా. పబ్లిక్ ఇష్యూల సందర్భంగా ఒఎఫ్ఎస్‌లనుంచి సొమ్ముచేసుకున్నారు. మొత్తం నిధుల్లో 60శాతం ఒఎఫ్ఎస్‌రూపంలోనే వచ్చాయి. కేవలం 23 కంపెనీలుమాత్రమే పూర్తిస్థాయి షేర్లజారీద్వారా నిధులు వచ్చాయి. 15 కంపెనీలు ఆఫర్‌పర్‌సేల్‌రూపంలోనే జరిగాయి. ఇక ఎస్ఎంఇలోకూడా 252 కంపెనీలు ఐపిఒకు వచ్చాయి. రూ.11,400 కోట్లు సమీకరించాయి. 2023లో 222 కంపెనీలు ఐపిఒకు వస్తే ఆనాడు 9580 కోట్లు సమీకరించాయి. ఈ ఏడాది 103 కంపెనీల్లో 70 కంపెనీలు లిస్టింగ్ లాభాలు సాధించాయి. 32 కంపెనీలు డిస్కౌంట్‌ప్రైస్‌కే లిస్ట్ అయ్యాయి. ఇప్పటివరకూ ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 పదిశాతంమేర పెరిగితే బిఎస్ఇసెన్సెక్స్ 9శాతం రిటర్నులు ఇన్వెస్టర్లకు చేరవేసాయి. రానునన ఏడాదిలోకూడా 75 కంపెనీలు సెబీనుంచి ఆమోదం పొందాయి. 100 కంపెనీలు సెబీవద్ద ఐపిఒకోసం డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసాయి. టెక్నాలజీ, ఫైనాన్షియల్ ఇన్‌ఫ్రా, ఎనర్జీ, కన్స్యూమర్ సెక్టార్‌కు సంబంధించినవి ఉన్నాయి. జియో, ఎస్‌బిఐ మ్యూచువల్‌ఫండ్; ఓయో, ఫోన్‌పే వంటిసంస్థలు వచ్చే ఏడాదే ఐపిఒకు వస్తున్నాయి.

# డాక్టరు కాక ముందే 'ఊరి చికిత్స'కు ఉత్సాహం



ఓ యువతి అనుకోకుండానే తన ఊరికి సేవ చేయాలన్న సంకల్పాన్ని నెరవేర్చుకుంది. ఊహించని స్థాయిలో వచ్చిన ఆదరణను అది పుచ్చుకుని. 2700 మంది ఓటర్లున్న వైశాఖ పురం సర్పంచ్‌గా ప్రజాసేవకు అంకురార్పణ చేసింది కావలి నిఖిత.

ఆ గ్రామంలో 548ఓట్ల మెజారిటీతో విజేతగా నిలిచింది. ఆమె మూడో సంవత్సరం మెడిసిన్ చదువుతున్న నిఖిత రాష్ట్రంలో ఎన్నికైన సర్పంచులలో అతి పిన్న వయస్కురాలు కావడం విశేషం కూడా. పేరుకు తగ్గట్టుగానే పుట్టిన నేల సొంతూరు సేవకు దిగింది.

తల్లి టీచరు, తండ్రి డిప్యూటీ కలెక్టరు. పైగా ఆ గ్రామం బిసి (ఎ)కులానికి రిజర్వ్ కావడంతో ఆమెలో ఉత్సాహం ఉరకలు వేసింది. ఆమె అంతరాంతరాలలో ఉన్న సేవాభావం తట్టిలేపింది. నిఖితకు మహిళా ఓటర్ల నుంచే గట్టి మద్దతు లభించిందని నమ్ముతోంది.

తనది మారుమూల పల్లెటూరు, తన గ్రామానికి బస్సే రాదు. ఎందరు మహిళలున్నా బస్సు లేకుంటే మహాలక్ష్మలెలా? అనుకుంటూనే ముందుకు సాగుతోంది.

ఊరికి బస్సు రప్పించడమే ధ్యేయంగా పెట్టుకుంది. తెలంగాణలోని వనపర్తి జిల్లాలోని పెబ్బేరుమండలం వైశాఖపురం గ్రామ సర్పంచ్‌గా గెలిచిన ఆమెకు గ్రామానికి ఏమి చేయాలో స్పష్టమైన అవగాహన కూడా ఉంది. తల్లితండ్రులిద్దరూ ప్రభుత్వ కొలువులో ఉన్నందున సేవా దృక్పథం దానంతటదే పాదుకొల్పింది. ప్రాథమిక, పౌర, మౌలిక సదుపాయాలను మెరుగు పరచకలిగితేనే తనకు సార్థకత ఉంటుందని అలా జరిగి నప్పుడే తనను అందలం ఎక్కించిన అతివల హితైభిలాషిగా మారుస్తుందని భావిస్తోంది. ఆ ఊరికి మరో సమస్య తాగు నీటి సమస్య. పైప్‌లైన్‌ల వంటి మౌలిక వనరులు కూడా మృగ్యమే. దానికి భగీరథ ప్రయత్నం చేయాల్సిందే. ఒక వైద్య విద్యార్థిగా తన గ్రామీణ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం తనకు తృప్తి కలిగించే అంశంగా నిఖిత 'చెలి' ప్రతినిధికి వివరించింది.

- నెలవెట్లు సతీష్ కుమార్ రెడ్డి

# అందానికి మెరుగులు

అందానికి మెరుగులు అందాన్ని అందరూ కోరుకుం టారు. అందుకోసం భారీగా ఖర్చు చేసేస్తుంటారు కూడా! అయితే, చిన్నచిన్న పొరపాట్ల వల్ల ఆ ఖర్చంతా బూడిదలో పోసిన పన్నీరుగా మారుతుంది. అందాన్ని అందరూ కోరుకుంటారు. అందుకోసం భారీగా ఖర్చు చేసేస్తుంటారు కూడా! అయితే, చిన్నచిన్న పొరపాట్ల వల్ల ఆ ఖర్చంతా బూడిదలో పోసిన పన్నీరుగా మారు తుంది. అలా కాకుండా ఉండాలంటే.. ఇలా చేయండి. సన్‌స్క్రీన్ లోషన్స్ బయటికి వెళ్లినప్పుడే రాసుకోవాలని చాలామంది అనుకుంటారు.



కానీ, ఇంటిలోపల కూడా యూవీ కిరణాల ప్రభావం ఉంటుంది. అందువల్ల ఇంట్లో ఉన్నప్పుడు కూడా సన్‌స్క్రీన్ లోషన్స్ వాడటం మంచిది. అలాగే.. మేకప్ బ్రష్‌లను రెగ్యులర్‌గా శుభ్రం చేస్తుండాలి. లేకుంటే, అందులో బ్యాక్టీరియా చేరి, చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇక మరికొందరైతే రాత్రి పూట మేకప్ తీయ కుండానే పడుకుంటారు. ఇలా చేయడం వల్ల చర్మరంధ్రాలు మూసుకు పోయి.. మొటిమలు, డల్ స్కిన్‌కు దారితీస్తుంది. అందుకని పడుకునే ముందు మేకప్ తీయడం ఉత్తమం.

# తిరుప్పావై

## 9వ పాశురము

తూమణిమాడత్తుశుత్తుమ్
విళక్కెరియ
తూపమ్ కమళ త్తుయిలణై మేల్
కణ్ వళరుమ్ మామాన్‌మగళే!
మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్,
మామీర్! అవళై యెళుప్పీరో,
ఉన్నగళ్ దాన్,
ఊమైయో? అన్ఱి చ్చెవిడో,
ఆనన్దలో?
ఏమ ప్పెరున్దుయిల్
మన్దిరప్పట్టాళో?
మామాయన్ మాదవన్ వైగున్దన్
ఎన్ఱెన్ఱు
నామమ్ పులవుమ్ నవిన్ఱేలో
ఎమ్బావాయ్.



భవనము మంచి మణులతో నిర్మింపబడినది. ప్రకాశవంతమైన దీపములు, అగరుధూపముల పరిమళము, అన్ని సమయములలో నిదురించుటకు అనువైన పడక. దానిపై నిదురించుచున్నది. కృష్ణుని మేనమామకూతురైన ఓ గోపిక, ఆ గదితలుపులు మణులతో నిర్మించ బడినవి. వెలుపలి గోపికలు లోపలి గోపికను గొళ్ళెము తీయమని కోరుతున్నారు. ఆమెతల్లిని "నీకూతురు మూగదా? చెవిటిదా? రోగిష్టిదా? గాఢనిదుర వచ్చునట్లు మంత్రం వేశారా? అడుగుతున్నారు. మహామాయావి అయిన కృష్ణుణ్ణి ఓ వైకుంఠ వాసా, 'మాధవా' అని కీర్తించి, ఆ గోపికను లేపమని కోరుతున్నారు.

ఫలం: 'భక్తి కలుగుతుంది.'

# కెరియర్‌లో ఎదగాలా?

కష్టపడి పనిచేస్తారు... మంచి ఫలితాలు రాబడ తారు... అయినా కెరియర్‌లో ఎదిగే విషయానికి వచ్చేసరికి ఆడవాళ్ళు వెనకబడతారు. దీనికి వాళ్లను వాళ్లు మార్కెటింగ్ చేసుకోలేకపోవ డమే కారణం అంటారు. బెర్నాడెట్ జాయ్. క్రాష్ యువర్ మనీ గోల్స్ సంస్థ సీఈఓ ఈమె ఎదగడానికి ఏం వేయాలో కూడా చెబు తున్నారు....సెల్ఫ్ మేడ్ మిలియనీర్... బెర్నడెటికి ఉన్న పేరు/ కానీ ఈ ఏషియన్ అమెరికన్ ఒకప్పుడు ఓ సాధారణ ఉద్యోగం. హెచ్‌ఆర్ రిక్రూటర్గా పదేళ్లు పనిచేశారు. చాలామంది మహిళలు ఎంత బాగా పనిచేసినా... తమ నైపుణ్యాలను, సాధించిన విజయాలను చెప్పు కోవడంలో తడబడటం గమనించారు. బెర్నాడెట్. అదే వారిని వెనకపడేలా చేస్తున్నామని గ్రహించారు. తన విషయంలోనూ ఆత్మపరిశీలన చేసుకున్నాకే ఉద్యోగాన్ని వదిలి వ్యాపారబాట పట్టారు. ఆంత్ర్యప్రెన్యూర్గా రాణిస్తున్నారు. తనకు సాయపడిన 3 సూత్రాలను ప్రపంచంతో పంచుకున్నారిలా...



**లింక్‌లో పంచుకోండి:** కెరియర్లో స్థిరపడాలి. ముందుకు సాగాలనుకునే వారికి సాయపడే వేదిక లింక్డిన్. అయితే దాన్ని రెజ్యూమెకి ప్రతిరూపంలా మార్చొద్దు. సంబంధిత మీ హెడ్లైన్, సమ్మరీ సెక్షన్లలో తాజా విజయాలకు చోటిస్తూ వెళ్లండి. మీ నైపుణ్యాలను పరిచయం చేసే విషయాలకే ఖాతాలో చోటివ్వండి.. మీ ప్రతిభను, ప్రారంభాన్ని చూపే మార్గమిది.


**ఫీడ్బ్యాక్ కోరండి:** ఏదైనా వస్తువును కొనేప్పుడు ఖిఫీడ్‌బ్యాక్ తెలుసుకుంటాం... అవునా? మీ పని, ఉత్పత్తి వంటి విషయాలలోనూ ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం మర్చిపోవద్దు. దాని ప్రకారం మీ పనితీరులో మార్పులూ చేసుకోవాలి. లింక్‌లో అది రెకమెండేషన్‌గా కనిపిస్తుంది. మీరు పనిచేసిన వారి నుంచి రెకమెండేషన్ కోరొచ్చు. నా ఖాతాలో అవి చాలానే కనిపిస్తాయి. నా వ్యాపారాభివృద్ధికి అది చాలా ఉపయోగపడింది. నా బలాలివి అని చెప్పుకొంటే సరిపోదు. ఎదుటివారూ గుర్తించినప్పుడే మరింత ప్రయోజనం.

# 'దమ్ కీ రోటి'



విభిన్న రుచులకు హైదరాబాద్ నెలవు. ఆ వెరైటీలను ఆస్వాదించడంలో హైదరా బాదీలు ముందుంటారు. బేకరీ ఫుడ్‌లో ద బెస్ట్‌గా నిలుస్తుంది'దమ్ కీ రోట్'. ముఖ్యంగా ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి నెల ముహర్రమ్ మాసం పది రోజులు దమ్ కీ రోట్లకు బాగా గిరాకీ ఉంటుంది. నిజాం కాలంలో ముహర్రమ్ సందర్భంగా బీదసాదలకు వీటిని పంచే సంప్రదాయం ఉండేది. టీ సాసర్ పరిమాణంలో ఉబ్బెత్తుగా ఉండే ఈ కుకీస్ రుచి పసందుగా ఉంటుంది. పోషకాల ఖజానాగానూ పేరుంది. గోధుమపిండి, సాబుదానా, తేనె, వెన్న, పాల ఉత్పత్తులు రంగరించి వెజిటబుల్ ఆయిల్‌లో వేయించి చేస్తారు. ఎగ్ ఫ్రీ కావడంతో శాకాహారులూ లాగించేయొచ్చు. సాధారణంగా ముహర్రమ్ మొదటి పదిరోజులూ వీటి విక్రయాలు సాగుతాయి. ఈ దఫా నెలంతా విక్రయించ డానికి బేకరీదారులు సిద్ధమ య్యారు. వీటి ధర రూ.400 నుంచి రూ. 750 వరకు పలుకు తున్నది. ఇంకెందుకు ఆలస్యం దమ్ కీ రోట్లను మీరూ ఆస్వాదించేయండి.

# స్పెర్మ్‌తో ఫేషియల్..



ఛీ.. ఏంటిదీ... వినడానికే చాలా ఇబ్బందిగా ఉంది కదూ! ఈమధ్య ఓ టీవీ షోలో హాలీవుడ్ అందాల నటికిమ్కర్దాషియాన్...నా చర్మ సౌందర్య రహస్యం స్పెర్మ్ ఫేషియల్ అని చెప్పినప్పుడు అందరూ అలానే నోరెళ్లబెట్టారు. ఇంతకీ ఆ స్పెర్మ్ ఎక్కడినుంచి సేకరిస్తారో తెలుసా... ప్రత్యేకంగా పెంచిన సాల్మన్ చేపల నుంచి, వాటి వీర్యంతోనూ, అందులోంచి సేకరించిన ఎన్ఎతోనూ రకరకాల సౌందర్యోత్పత్తుల్నీ తయారు చేస్తున్నారు. చర్మాన్ని బిగుతుగానూ, యవ్వనంగానూ మార్చడానికి పలు రసాయనాలతో చేసే బొటాక్స్ ఇంజక్షన్లను వాడుతుంటారు చాలామంది. అయితే ఈ స్పెర్మ్ ఫేషియల్స్, ఫిల్లర్స్ ఇప్పుడు ఆ బొటాక్స్‌కు "ప్రత్యామ్నాయంగా మారాయట. మనదేశంలో కూడా అందుబాటులో ఉన్న ఈ ఫేషియల్ ధర యాభై వేలకు పైమాటే మరి.

## రంగవల్లి



19 చుక్కలు,
5 వరుసలు, ఇటు
అటు వదిలి
5 వరకు



- పద్మ పుల్లమరాజు
సీతారాంబాగ్

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు

---

# తెర

# 'దండోరా' .. ప్రీ రిలీజ్ ఈవెంట్



వైవిధ్యమైన చిత్రం కలర్ ఫోటో, బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందించిన తాజా చిత్రం 'దండోరా' ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మోనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ ఈవెంట్‌లో..అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. .. 'దండోరా' నిర్మాత బెన్నీ గారి చిత్రాలంటే నాకు చాలా ఇష్టం. ఆయనకు సినిమా మీద ఉండే అభిరుచి నాకు చాలా ఇష్టం. ఆయనెప్పుడూ టేస్ట్ ఉన్న చిత్రాల్నే నిర్మిస్తుంటారు. మళ్లీ డిసెంబర్ 25న ఈ'దండోర్రా'తో ఆయనకు విజయం దక్కాలి.' అని అన్నారు...శివాజీ మాట్లాడుతూ.. ..'నా సోదరుడు అనిల్ రావడంతో మా సినిమా మరింత మందికి రీచ్ అవుతుంది. డప్పు సౌండ్ వింటే నాకు పూనకం వస్తుంది. నిర్మాత బెనర్జీ ఎంతో అభిరుచి ఉన్న వ్యక్తి. మంచి కథల్ని సెలెక్ట్ చేసుకోవడం అంత సులభమైన పని కాదు. బెనర్జీ గారికి కథల మీద మంచి పట్టు ఉంది.'దండోర్రా తరువాత ఆయన్ను చూసే తీరు మారుతుంది.' అని అన్నారు...నవదీప్ మాట్లాడుతూ.. ..'దండోర్రాలో ఏదో ఒక కొత్త విషయం, మ్యాటర్ ఉందని మాత్రం జనాల వరకు రీచ్ అయింది. డిసెంబర్ 23 నుంచే మేం ప్రీమియర్లను వేస్తున్నాం. ర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పానేని మాట్లాడుతూ.. ..మురళీ నాకు మూడేళ్ల క్రితం స్టోరీ చెప్పాడు. అప్పటి నుంచి మా ప్రయాణం కొనసాగుతూనే ఉంది.'దండోర్రా లాంటి చిత్రాన్ని సపోర్ట్ చేయాలంటే ఆర్టిస్టులు, టెక్నీషియన్ల సపోర్ట్ ఎంతో అవసరం.

# 'రౌడీ జనార్ధన' తో విజయ్ దేవరకొండ అందరినీ అలరిస్తాడు: దిల్‌రాజు



స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నటిస్తున్న క్రేజీ మూవీ 'రౌడీ జనార్ధన' స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తు న్నారు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా 'రౌడీ జనార్ధన' సినిమా రూపొందుతోంది. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ను ఈ రోజు హైదరాబాద్‌లో విజయ్ దేవరకొండ అభిమానుల కేరింతల మధ్య గ్రాండ్ గా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలోప్రొడక్షన్ డిజైనర్ డినో శంకర్ మాట్లాడుతూ డైరెక్టర్ రవికిరణ్ ఈ సినిమా కోసం నన్ను అప్రోచ్ అయ్యాడు. ఆయనను మొదటిసారి కలిసినప్పుడే ఎంత పెద్ద విజన్ తో ఉన్నాడు డీవోపీ ఆనంద్ సి చంద్రన్ మాట్లాడుతూ రౌడీ ఫ్యామిలీ అందరికీ హాయ్. మీకు రౌడీ జనార్ధన టైటిల్ గ్లింప్స్ నచ్చిందని నమ్ముతున్నాను. డైరెక్టర్ రవికిరణ్ కోలా మాట్లా డుతూ మీ అందరి లాగే నేను కూడా విజయ్ దేవరకొండ అభిమానిని. నేను అభిమానించే కీర్తి సురేష్, రాజు గారు వంటి వారితో కలిసి ఈ సినిమా చేస్తున్నాను. రౌడీ జనార్ధన టైటిల్ మీకు నచ్చిందని అనుకుంటున్నా.. అన్నారు.ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ రౌడీ జనార్ధన టైటిల్ గ్లింప్స్ మీకు చూపించేందుకు రవి కిరణ్ కొద్ది రోజులుగా తన టీమ్‌తో వర్క్ చేస్తూ వచ్చాడు. మూడు రోజుల క్రితం ఈ సినిమాను ఎలా చూపించబోతున్నాం అనేది చిన్న స్టోరీ రివీల్ చేశాడు. విజయ్ దేవరకొండ డిఫరెంట్ డిఫరెంట్ మూవీస్ చేస్తూ వచ్చాడు కానీ తొలిసారిగా ఈ మూవీలో ఆంధ్రలోని ఈస్ట్ గోదావరి యాసలో మాట్లాడిస్తున్నాం. విజయ్ ఈస్ట్ గోదావరి యాసలో మాట్లాడటం ఈ స్టోరీ విన్నప్పుడు నాకు యూనిక్‌గా అనిపించింది.

# 'వృషభ' ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తుంది



ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ బన్నీవాస్ మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'వృషభ'. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని ఈ నెల 25న గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తోంది.

'వృషభ' ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తుంది 'వృషభ' చిత్రాన్ని కన్నెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై శోభాకపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహిపరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. విమల్ లహోటి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న 'వృషభ' సినిమాను దర్శకుడు నందకిషోర్ మలయాళం, తెలుగులో రూపొందించారు. ఈ రోజు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్య క్రమంలోనటుడు బలగం సంజయ్ మాట్లాడుతూ ఏడాది కిందట 'వృషభ' సినిమా షూటింగ్ చేశాం. షూటింగ్ మొత్తం ముంబైలో జరిగింది. మోహన్ లాల్ గారితో కలిసి నటించడం మర్చిపోలేను. నటుడు అలీ మాట్లాడుతూ ఈ చిత్ర దర్శకుడు నందకిషోర్ కన్నడలో చేసిన ప్రతి సినిమా హిట్టే. పొగరు, కరెంట్ తీగ వంటి చిత్రాలు ఆయనవే. ఈ సినిమాను ఎంతో కష్టపడి నందకిషోర్ రూపొందించారు. హీరో సమర్జిత్ లంకేష్ మాట్లాడుతూ 'వృషభ' బిగ్గెస్ట్ యాక్షన్ ఫిలిం. అలాగే లవ్, ఫాదర్ సన్ మధ్య ఎమోషన్ కూడా చాలా ఉంటుంది. మోహన్ లాల్ గారితో నటించేప్పుడు మొదట భయం వేసింది. ఆయనే నన్ను ఎంకరేజ్ చేసి నటించేలా చేశారు.

# 'ఆర్‌కె దీక్ష' చిత్ర నూతన పోస్టర్ లాంచ్



ఆర్ కె ఫిలిమ్స్, సిద్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాణ దర్శకత్వంలో బిఎస్ రెడ్డి సమర్పణలో ఢీ జోడి ఫేమ్ అక్స ఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్స్‌గా, కిరణ్ హీరోగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ఆర్ దీక్ష. తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి రాజ్ కిరణ్ సంగీతం అందించగా మేఘన శ్రీను ఎడిటర్ గా పనిచేశారు. విడుదల దగ్గర పడుతున్న సందర్భంగా చిత్ర ప్రముఖుల చేతుల మీదగా ఈ చిత్ర నూతన పోస్టర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు చిత్ర నిర్మాత మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దర్శక నిర్మాత పితాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికి ధన్యవాదాలు సమర్పకులు డి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. దీక్ష అనే చిత్రంలో నటీనటులు ఎంతో ఉత్సాహంగా నటించి సినిమాలో చేశారు.నటుడు కిరణ్ మాట్లాడుతూ... వేదికను అలంకరించిన అందరికీ నా నమస్కారం. దీక్ష చిత్రంలో హీరోగా నటించినందుకు గర్వంగా ఉంది. ఎన్నో విషయాలలో బిజీగా ఉండే రామకృష్ణ గారు అన్ని బాధ్యతలు నిర్వహిస్తూ ఈ సినిమా చేయడం గొప్ప విషయం. నటి అక్సా ఖాన్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఈరోజు మా దీక్ష చిత్ర పోస్టర్ లాంచ్ విడుదలకు వచ్చిన అందరికీ ధన్యవాదాలు.

# ఎక్స్‌పీరియన్ ఇచ్చే సినిమా 'ఈషా'



ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుక రాబోతున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల25న చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో అఖిల్‌రాజ్ విలేకరులతో మాట్లాడారు.ఆ విశేషాలివి.

**రాజు వెడ్స్ రాంబాయి సక్సెస్ తరువాత కొంత గ్యాప్ లోనే ఈషా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు?**

అనుకోకుండా ఈసినిమా విడుదల డేట్ కుదిరింది. రాజు వెడ్స్ రాంబాయి కంటే ముందు ఒప్పుకున్న సినిమా ఇది. అడిషన్ ఇచ్చి సెలెక్ట్ అయిన సినిమా ఇది. దర్శకుడు శ్రీనివాస్ మన్నె దర్శకుడు ఈషా' శ్రీనివాస్ రాగా గారు నన్నుఎంపిక చేసుకున్నారు. ప్రేక్షకులు ఈ సినిమా ను కూడా ఆదరిస్తారని నమ్మకం ఉంది.

**ఈషా కథ వినగానే మీకు ఎలా అనిపించింది?**

ఈ కథ చెప్పగానే ఎంతో షాకింగ్‌గా అనిపించింది. నేను ఎంతో ఎంగేజ్ అయ్యాను.

**కథ వినగానే మీరు ఉలిక్కిపడ్డారా?**

కథ చెప్పినప్పుడు నేను కూడా ఉలిక్కి పడ్డాను.

**ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

వినయ్ అనే పాత్రను చేస్తున్నాను. నలుగురు చిన్నప్పటి స్నేహితుల్లో నేను ఒకర్ని. త్రిగుణ్, సిరి, హెబ్బా పటేల్, మైమ్ మధు వంటి మంచి నటులతో తో కలిసి నటించడం సంతోషంగా ఉంది.

**దర్శకుడు శ్రీనివాస్ మన్నె గురించి?**

సినిమా పట్ల కన్విక్షన్, క్లారిటి ఉన్న దర్శకుడు. థ్రిలింగ్ ఎలిమెంట్స్ విషయంలో ఆయన చాలా స్ట్రాంగ్. ఇది తప్పకుండా విజయవంతం అవుతుందని అనుకుంటున్నాను.

# డైమండ్ డెకాయిట్ మూవీ టీజర్ రిలీజ్



హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో సినీ ప్రముఖుల సమక్షంలో విన్నూత్నం గా హీరో పార్ధ గోపాల్ మరియు హీరోయిన్ మేఘన టీజర్ ని ప్రేక్షకులు మరియు పాత్రికేయ మిత్రుల కరత్వాలా ధ్వనుల మధ్య మూవీ టీజర్ ని రిలీజ్ చేసారు ముందుగా హీరో పార్ద గోపాల్ మాట్లాడుతూ నేను మా డైరెక్టర్ సూర్యజి యాదవ్ గారు గత మూడు సంవత్సరాలనుండి జర్నీ చేస్తూ చాలా ఒడి దుడుకులు ఎదుర్కొని ఇ చిత్రాన్ని తెర కేక్కించ్చినాము ఈరోజు మీ అందరి సమక్షంలో టీజర్ రిలీజ్ చేయటం చాలా ఆనందంగా వుంది, డైమండ్ డెకాయిట్ ఒక ఫ్యామిలీ ఎమోషనల్ రివంజ్ డ్రామా 2026 ఫిబ్రవరి లో ప్రేక్షకులు ముందుకు తీసుకువస్తున్నాం హీరోయిన్ మేఘన మాట్లాడుతూ ఇ సినిమాని చాలా కష్ట పడి పనిచేసాము ముఖ్యంగా మా డైరెక్టర్ గారు మరియు హీరో ప్రొడ్యూసర్ గా చేసిన పార్ధ గోపాల్ గారు అందరం కష్ట పడి పనిచేసాము మీ అందరి సపోర్ట్ కావాలి థాంక్ యు. మ్యూజిక్ డైరెక్టర్ పెద్దపల్లి రోహిత్ మాట్లాడుతూ ఇ మధ్య చిన్న సినిమాలు బాగా ఆడుతున్నాయి ఇ సినిమా కూడా అదే కోవలోకి వస్తుంది అని ఆశిస్తున్నాను డైరెక్టర్ సూర్య జి యాదవ్ గారు మాట్లాడుతూ ఇ సినిమా అంత కడప జిల్లాలో అరవై లొకేషన్స్ లో చాలా వ్యయ ప్రయాసలు పడి మా హీరో మరియు ప్రొడ్యూసర్ పార్ధ గోపాల్ గారు ఎక్కడ రాజి పడకుండా నిర్మించి నటించారు

भारतीय गुणवत्ता परिषद्
QUALITY COUNCIL® OF INDIA
QCI Creating an Ecosystem for Quality

Honouring the legacy of our beloved former Prime Minister, Bharat Ratna Late Shri Atal Bihari Vajpayee, aligned with the **Hon'ble Prime Minister Shri Narendra Modi**'s vision of Viksit Bharat 2047, and under the guidance of Shri Piyush Goyal, Hon'ble Minister of Commerce and Industry, on the eve of **Sushasan Divas**,

# Quality Council of India is Raising the Benchmark for Growth

# Introducing Next-Gen Reforms




QCI's Commitment

**In the last few years, QCI has been trying to transform India's quality ecosystem, making accreditation faster, smarter, and more accessible, with reforms that have delivered:**

**Clean Air Priority**
New accreditation scheme for calibration of air quality monitoring equipment

**Digital Ease**
NABL Portal revamp with **23,000+** test options and **2,500+** equipment types for smooth, hassle-free processing

**Rewarding Excellence with Ease**
Labs with **10+ years** of strong performance get simple desktop surveillance

**ZED Made Faster, Digital**
ZED Bronze Certification in **24 hours** and end-to-end online process for ZED Certification

**Fast Recognition**
**48-hour** recognition for Soil Health Card Labs and MELT Scheme Labs

**Longer Accreditation for Labs**
Labs now get **4-year** accreditation instead of **2 years**

*Our Humble Attempts: Listening to Stakeholders, Driving Change*

## QCI's Bold Reforms for Viksit Bharat

Building on the progress of our quality journey, we now accelerate the trajectory, driving the next wave of transformation.

*The Big Leap Forward*

### Powering the Quality Engine

**Unveiling the Q Mark - *Desh ka Haq***
Know your lab, hospital, and MSME through the QR-coded Mark of Quality. Full Disclosure, No Fake Certificates

**From Inspection to Trust**
Less paper. Less time. Fewer inspections. Higher trust. A low-friction ecosystem

**Expanding Assessor Pool across Boards and Divisions**
Lowering entry barriers to bring young experts to reach the last mile

**Quality Setu**
A secure ticket-based system for time-bound grievance and feedback resolution

**One-Stop Accreditation Platform**
Launching a single, paperless modular platform to replace multiple accreditation portals

### Industry & MSMEs

NDIE – National Division for Industry Excellence

***Empowering India's Economic Backbone-Our 6 Crore+ MSMEs***

**QCI-Industry Partnership**
QCI to mentor & support Tier-2 & Tier-3 suppliers to achieve ZED and Lean certification

**Making Indian products ready for global standards**
**1,00,000 MSMEs** and **SHGs (ODOP)** to be trained in quality, packaging and branding in 2026

**Shop floor Best Practices Playbook for MSMEs**
Empowering every small business to get accustomed to global quality practices, strengthening everyday shop floor performance

**Reducing Fees for ZED and Lean Certification**
Ensuring access affordability, quality and recognition to India's last mile entrepreneur

### Industry & Labs

NABL – National Accreditation Board for Testing and Calibration Laboratories

***Endeavouring to make India the Testing Capital of the World***

**Introducing Model Scope for Medical Testing Laboratories**
Ensuring uniformity in accredited scope of medical laboratories

**Technical Skilling for Laboratory Personnel**
**5,000** lab personnel to be trained in technical skills in 2026 to build a stronger, safer national testing ecosystem

**Self-declaration for Authorized Signatories**
Approval of proposed signatory for NABL assessor within **48 hours**

**Allowing 48-hour Scope Extension**
Removing long waits for laboratories to expand services-approval for similar product/method/test/analyte under existing scope

**Zero Additional Fee**
Eliminating additional fee for product-based accreditation when test parameters are already covered

### Healthcare

NABH – National Accreditation Board for Hospitals and Healthcare Providers

***Driving Patient Safety First, in Every Hospital, Every Pincode***

**Direct, trusted guidance through NABH's MITRA programme-no middlemen**
Trained, verified mentors officially empanelled to guide hospitals, especially in smaller towns

**Relaxed Occupancy Norm**
Opening accreditation to hospitals at **20% occupancy**

**Graded Penalties**
Shifting from blanket bans to graded penalties with guidance and course correction

**Gunvatta Pathshala**
Role-based skilling for doctors, nurses, and technicians in patient safety and accreditation

**Desktop Surveillance for Consistent Performers**
AI-assisted form filling and desk-based monitoring to reduce on-site inspections for consistently performing hospitals

NABCB – National Accreditation Board for Certification Bodies

***Ensuring Local Products Reach Global Markets***

**Introducing Accredited Certification for Indigenously Manufactured Products**
Ensuring seamless acceptance of Indian Products across Global Supply Chain

**Quality Passport for Indian Products & Services**
Globally aligned NABCB accredited Certifications for Faster Market Access

**Quality in New-Age Tech Areas**
Fast track accreditation of Certification Bodies for Drones and Cybersecurity Sectors

*As we soar towards our national vision, we remain firmly grounded in our purpose.*

*Scan to Know more*

QCI BOARDS: NABCB, NABH, NABL, NABET, NBQP

QCI DIVISIONS: PADD Project Analysis and Documentation Division, PPID Project Planning & Implementation Division, NDIE, Strategy & Policy Division

QCI INITIATIVES: गुणवत्ता गुरुकुल, गुणवत्ता संकल्प, Sarpanch Samvaad, Quality City Nashik, Quality Bharat, ONDC Founded & Supported by QCI

**This pictorial representation of map of India does not purport to be the political map of India and is not in conformity with the map of India as published by Survey of India*


Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.